ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం 3
జిల్లా వార్తలు
ఆదివారం 28, జనవరి 2024



వైసీపీలో అయోమయం

నియోజకవర్గ ఇన్‌చార్జిల పేరుతో ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను ఖరారుచేస్తున్న అధికార వైసీపీ నాయకత్వం నిలకడలేని నిర్ణయాలతో శ్రేణులను అయోమయానికి గురిచేస్తోంది. తాజాగా ఒంగోలు ఎంపీ స్థానం నుంచి పోటీకి మంత్రి ఆర్కే రోజా పేరును పరిశీలనలోకి తీసుకుంది. మరోవైపు గిద్దలూరు, మార్కాపురం విషయంలో ఆపార్టీ తాజా ప్రతిపాదనను అక్కడి నేతలు తీవ్రంగా వ్యతిరేకించడం ప్రారంభమైంది. కందుకూరు అభ్యర్థి విషయంలోనూ పునఃపరిశీలన చేస్తున్నారు. పర్చూరు టికెట్ ఆశించే వారిలో చిలకలూరిపేటకు చెందిన వ్యాపారి రంగప్రవేశం చేశారు. దీంతో సగానికిపైగా నియోజకవర్గాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఒంగోలు ఎంపీ టికెట్‌ను స్థానికేతరులకు ఇవ్వాలన్న అధిష్ఠానం ఆలోచనపై జిల్లాలోని ఆ పార్టీ ముఖ్య నేతల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.



- ఒంగోలు ఎంపీ స్థానానికి రోజుకో పేరు
- తాజాగా పరిశీలనలోకి రోజా
- మాగుంటతో ఇక్కడి నేతల రాయబారానికి చెక్‌పెట్టే లక్ష్యం
- గిద్దలూరులో స్థానిక నేతల తిరుగుబాటు
- కందుకూరులో మళ్లీ బీసీ పేరు పరిశీలన
- పర్చూరుపై కొనసాగుతున్న ప్రతిష్టంభన

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డితో జిల్లాలోని ఆపార్టీ ముఖ్యనాయకులు రాయబారాలు ప్రారంభించటంతో ముఖ్యమంత్రి జగన్ అప్రమత్తమయ్యారు. ఆ ప్రయత్నాలకు బ్రేక్ వేసే లక్ష్యంతో ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మంత్రి రోజా పేరును పరిశీలిస్తున్నట్లు సంకేతాన్ని పంపారు. జిల్లాలో ముఖ్యనాయకులైన బాలినేని, మంత్రి సురేష్ తదితరులకు శనివారం విజయసాయిరెడ్డి ఫోన్ చేసి ఆ విషయాన్ని తెలిపారు. ఎంపీ మాగుంటకు తిరిగి టికెట్ ఇవ్వడం లేదని గతంలోనే జగన్ తేల్చిచెప్పారు. అయితే శుక్రవారం ఒంగోలులో మాగుంటను బాలినేనితోపాటు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కలిశారు. మాగుంటనే ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపాలనేది వారి ఆలోచన. ఆ విషయాన్ని గతంలో తాను సీఎంకు చెప్పానని, ఇప్పుడు మిగిలిన అభ్యర్థులు సీఎం వద్దకు వెళ్లి ప్రయత్నిస్తే మంచిదని బాలినేని సూచించారు. ఆతర్వాత ఇప్పటికే ఖరారైన ఒంగోలు లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ ఇన్‌చార్జిల మధ్య దీనిపై చర్చ సాగింది. ధైర్యంగా సీఎం వద్దకు వెళ్లేందుకు వారు జంకుతున్నప్పటికీ మాగుంటతో మంతనాలు చేయటాన్ని జగన్ సీరియస్‌గానే తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆగమేఘాలపై ఒంగోలు లోక్‌సభ నుంచి మంత్రి రోజా పోటీ చేయబోతున్నారన్న సమాచారాన్ని జిల్లా నాయకులకు పంపారు. నిజానికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి పేరును తొలుత పరిశీలనలోకి తీసుకున్నారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని జిల్లావాసులకే ఇవ్వాలని సూచించారు. తండ్రీ కొడుకులకు టికెట్ ఇచ్చే ఆలోచన ఉంటే తన కుమారుడు ప్రణీత్‌రెడ్డి పోటీ చేస్తాడని కూడా ఆయన చెప్పినట్లు సమాచారం. ఈనేపథ్యంలో వెనక్కు తగ్గిన అధిష్ఠానం.. మాగుంటతో మళ్లీ స్థానిక నాయకులు చర్చలు జరుపుతున్న తరుణంలో రోజా పేరును తెరపైకి తెచ్చింది. నగరి నుంచి ఆమెను తప్పించే ఆలోచనలో ఉన్న అధిష్ఠానం గౌరవప్రదమైన అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు తెలిసింది. అయితే తాజా ప్రతిపాదనపై వైసీపీ ముఖ్యనాయకులు అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. జిల్లాయేతర నాయకులను దిగుమతి చేయటం మంచిది కాదని వాపోతున్నారు. సోమ, మంగళవారాల్లో ఈ విషయంపై జగన్ తుదినిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

గిద్దలూరులో తిరుగుబాటు

గిద్దలూరులో స్థానిక నేతలు అధిష్ఠానం కొత్త ప్రతిపాదనకు ససేమిరా అంటున్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే రాంబాబు లేక ఆయన కుమారుడిని మార్కాపురం నుంచి పోటీ చేయించి అక్కడి ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని గిద్దలూరు పంపాలని చర్చలు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇద్దరు ఎమ్మెల్యేలతో ముఖ్యనాయకులు శుక్రవారం చర్చలు కూడా జరిపారు. కాగా ఈ విషయం ఆంధ్రజ్యోతి ద్వారా వెల్లడికావడంతో గిద్దలూరులోని స్థానిక నాయకులు అప్రమత్తమయ్యారు. స్థానికులకే అవకాశం ఇస్తామని చెప్పి అందరితో మాట్లాడి మరోసారి స్థానికేతరులను పంపాలని చూడటంలోని ఉద్దేశం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఆ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన నాయకులు, పార్టీలో ఉన్న ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు శనివారం అంతర్గతంగా ఈవిషయంపై చర్చించుకున్నారు. స్థానికుడికే అవకాశం ఇవ్వాలి తప్ప స్థానికేతరుడిని పంపిస్తే సహకరించమని అధిష్ఠానంకు తెలియజేయాలని నిర్ణయించుకున్నారు. ఆమేరకు ఆ నియోజకవర్గంలోని కంభంలో మీడియా సమావేశాన్ని కూడా ఏర్పాటుచేశారు.

పర్చూరుపై మల్లగుల్లాలు

పర్చూరు అభ్యర్థి ఎంపిక కోసం మల్లగుల్లాలు పడుతున్న అధిష్ఠానం కొత్త పేర్లను కూడా పరిశీలనలోకి తీసుకున్నట్లు తెలిసింది. కొత్తగా చిలకలూరిపేటకు చెందిన వ్యాపారవేత్త సురేష్ పేరు కూడా వచ్చినట్లు తెలిసింది. తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయిన గాంధీకి సమీప బంధువైన సురేష్ ఇటీవల విజయసాయిరెడ్డిని కలిసి పర్చూరు నుంచి అవకాశం ఇస్తే పోటీ చేస్తానని చెప్పినట్లు సమాచారం. కమ్మ సామాజికవర్గేతర నాయకుడికే అవకాశం ఇవ్వాలని భావించిన జగన్ పర్చూరు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

కందుకూరులో మళ్లీ బీసీ అభ్యర్థిత్వంపై పరిశీలన

ఎంపీ అభ్యర్థి ఒత్తిడి ఇతరత్రా అంశాలతో ఇటీవల కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి తిరిగి టికెట్ ఇవ్వాలని భావించిన అధిష్ఠానం మళ్లీ వెనకడుగు వేసింది. నెల్లూరు లోక్‌సభ పరిధిలో సిటీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్‌ను నరసరావుపేట లోక్‌సభ నుంచి పోటీ చేయించాలని జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఒకచోటైనా ఎమ్మెల్యే అభ్యర్థిగా యాదవ సామాజికవర్గం వారిని రంగంలోకి దింపాలన్న పునరాలోచనకు వచ్చారు. మహీధర్‌రెడ్డి స్థానే గతంలో జగన్ మాట్లాడిన బొట్ల రామారావుతో పాటు కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పేర్లను పరిశీలనలోకి తీసుకున్నారు. తొలుత కనిగిరే కావాలన్న బుర్రా ప్రస్తు తం కందుకూరు నుంచి పోటీకి సై అన్నట్లు తెలిసింది. కాగా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి పట్టుబడితే మహీధర్‌రెడ్డిని కావలి నుంచి పోటీ చేయించి కావలి ఎమ్మెల్యేను ఉదయగిరికి మార్చే అవకాశం లేకపోలేదని అంటున్నారు. అందుకు మహీధర్‌రెడ్డి సిద్ధపడతారా? లేక 2014లో వలే పోటీకి దూరంగా ఉంటారా? అన్నది అనుమానమే.

మార్ఫింగ్‌తో మాయ

సర్టిఫికెట్లలో పేర్లు మార్చి ఉద్యోగాలు

- కరోనా సమయంలో ఇష్టారాజ్యంగా భర్తీ
- 2020, 2021 నియామకాల్లో భారీ అక్రమాలు
- వైద్యశాఖలో ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న వైనం
- 25శాతం పోస్టులు అనర్హులకు ఇచ్చినట్లు సమాచారం
- బాధ్యులపై చర్యలు తీసుకునేది ఎవరు?



ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 27: వైద్యారోగ్యశాఖలో మార్ఫింగ్ సర్టిఫికెట్లతో ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు వెలుగులోకి వచ్చింది. కరోనా విపత్కర పరిస్థితుల్లో భర్తీచేసిన పోస్టుల్లో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయి. 2020లో జరిగిన ఉద్యోగ నియామకాల్లో ఇప్పటికే ల్యాబ్ టెక్నీషియన్, ఇతర పోస్టులపై విచారణ జరగ్గా స్టాఫ్ నర్సుల నియామకాలను పట్టించుకున్న పరిస్థితి లేదు. 2020 కరోనా విపత్కర సమయంలో వైద్యశాఖలో 362 స్టాఫ్‌నర్సు పోస్టులు, 2021 నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ఎంహెచ్) ద్వారా మరో 212 పోస్టులను భర్తీ చేశారు. ఆ సమయంలో వైద్యారోగ్యశాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది ఆ ఉద్యోగాలను ఆదాయవనరుగా మార్చుకున్నారు. అందినకాడికి దండుకొని ఇష్టారీతిన నియామకాలు చేపట్టారు. అడిగినంత ఇచ్చిన వారికి అర్హత లేకపోయినా సర్టిఫికెట్లను మార్ఫింగ్ చేసి అత్యధిక మార్కులు వచ్చినట్లు చూపి ఉద్యోగాలు ఇచ్చినట్లు సమాచారం. అయితే రాష్ట్రప్రభుత్వ పరిధిలోని నోటిఫికేషన్, నేషనల్ హెల్త్ మిషన్(ఎన్ఎంహెచ్) నోటిఫికేషన్లకు అదే అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే మెరిట్ జాబితాలను తయారుచేసే క్రమంలో ఒక నోటిఫికేషన్‌లో తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థికి మరో నోటిఫికేషన్‌లో మొదటి స్థానాల్లో ఉన్నట్లు మార్కులు వేశారు. ఇలా రెండు విభాగాలకు కలిపి 574 స్టాఫ్‌నర్సు పోస్టులను భర్తీచేశారు. అయితే వాటిలో ఇప్పటికే 15 పోస్టులను అనర్హులకు ఇచ్చినట్లు గుర్తించారు. మొత్తమ్మీద 25శాతం మేర అనర్హులకు ఉద్యోగాలు లభించాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెండు నోటిఫికేషన్లు, మెరిట్ జాబితాలను పరిశీలించగా ఈ విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. సాధారణంగా ఉద్యోగ నియామకాలు జరిగే సమయంలో అభ్యర్థుల ఒరిజనల్ సర్టిఫికెట్లను పరిశీలించిన తర్వాత రోస్టర్ ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా ఒకరి సర్టిఫికెట్‌ను మరొకరి పేరుతో మార్ఫింగ్ చేసి ఉద్యోగాలు కట్టబెట్టినట్లు సమాచారం. ఇప్పటికే 2020 నోటిఫికేషన్‌కు సంబంధించి జడ్పీ సీఈవో జాలిరెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులపై విచారణ చేయగా అందులో అనేక అక్రమాలు బయటపడ్డాయి. ఇప్పుడు స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీలో జరిగిన అక్రమాలు కూడా ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో అప్పట్లో పనిచేసిన ఉద్యోగుల్లో అలజడి నెలకొంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్యశాఖలో జరిగిన ఉద్యోగ నియామకాలు అర్హులకు కాకుండా అనర్హులకు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.



ఆ పనులకు బిల్లులు చెల్లించొద్దు

- ఎంపీడీవోకు వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదేశం
- ఎంపీపీ ప్రశ్నించడంతో విషయం బహిర్గతం
- పార్టీ పెద్దలకు జడ్పీటీసీతో కలిసి ఫిర్యాదు

తాళ్లూరు, జనవరి 27 : తాళ్లూరు మండలంలోని అధికార వైసీపీలో అంతర్యుద్ధం కొనసాగుతోంది. ప్రతిపక్ష నేతలకు బిల్లుల చెల్లింపుల్లో ఇబ్బందులు పెట్టిన వైసీపీ నేతలు తాజాగా తమకు అనుకూలంగా లేని స్వపక్ష ఎంపీపీ చేపట్టిన పనులకూ బిల్లులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారు. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు సొంతూరు మాధవరం గ్రామంలో మండల పరిషత్ ఆమోదంతో రూ.6లక్షలు వెచ్చించి చేపట్టిన అభివృద్ధి పనులకు చెల్లించాల్సిన బిల్లులు ఇవ్వొద్దని దర్శి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్థానిక ఎంపీడీవో యుగకీర్తికి మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. దీంతో బిల్లుల చెల్లింపుల్లో తీవ్రజాప్యం జరుగుతున్నట్లు తెలిసింది. పూర్తిచేసిన పనులకు వర్క్ కమిటీ లెటర్, పని ముగిసిన తరువాత ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేసిన ఎం-బుక్‌ను ఎంపీడీవోకు ఎంపీపీ శ్రీనివాసరావు అందజేశారు. అయినా బిల్లులు చెల్లించలేదు. దీనిపై ఎంపీడీవోను నిలదీయగా ఇన్‌చార్జి చెల్లించవద్దని చెప్పారని, తనకు ఏమి చేయాలో అర్థం కావడం లేదని ఎంపీడీవో సమాధానమిచ్చినట్లు సమాచారం. మండల పరిషత్ గ్రాంట్ నుంచి పనులు చేస్తే ఎవరో బిల్లులు ఆపమనడం సరికాదని శ్రీనివాసరావు అన్నారు. అనంతరం ఈ విషయమై జడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డితో ఎంపీపీ చర్చించారు. బిల్లులు చెల్లించకుండా ఇన్‌చార్జి అడ్డుకుంటున్నారని వారు వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి బాలినేని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

కాంగ్రెస్‌లో ఉత్సాహం

షర్మిల పర్యటనకు కేడర్ నుంచి భారీ స్పందన

- జగన్ బండారం బయటపెట్టిన పీసీసీ అధ్యక్షురాలు
- ఆయన వ్యక్తిత్వం, పాలనపై ఫైర్
- వైవీ సుబ్బారెడ్డిపై విమర్శలు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

సీఎం జగన్ వ్యక్తిత్వం, పాలనా తీరుపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విరుచుకుపడిన తీరు కాంగ్రెస్ శ్రేణులను ఆకట్టుకుంది. ఆమె ప్రసంగంతోపాటు ఉన్న కొద్దిసమయంలో ఆమె నాయకులు, కార్యకర్తలతో కలిసిపోయిన తీరు, గుండ్లకమ్మ ప్రాజెక్టు సందర్శన తదితర అంశాలు అందరినీ ఆకర్షించాయి. ఆమె ప్రసంగం ఎలా ఉంటుంది, అందులో స్థానికంగా వైసీపీ నాయకులపై ఏమైనా దాడి ఉంటుందా అన్న అనుమానాలతో వేచిచూసిన వైసీపీ నాయకులు ఊరట చెందారు. జిల్లాకు సంబంధించి టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మీద విమర్శలకు పరిమితమైన ఆమె మిగిలిన నాయకులను పల్లెత్తు మాట అనలేదు. అయితే ప్రధానంగా ప్రాజెక్టుల నిర్వహణ, నిర్మాణం విషయంలో జగన్ ప్రభుత్వ వైఫల్యాలను సూటిగా ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత షర్మిల తొలిసారిగా శనివారం జిల్లాలో పర్యటించారు. ముందురోజు రాత్రి సీతారాంపురం కొష్టాల వద్ద ప్రైవేటు అతిథి గృహంలో బస చేసిన ఆమె శనివారం ఉదయం ముందుగా ప్రకటించకుండా గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించారు. ఒక్క మాటలోనే ప్రభుత్వ వైఫల్యాన్ని సూటిగా చెప్పేశారు. రాజశేఖర్‌రెడ్డి ప్రాజెక్టు నిర్మిస్తే గేట్లు కూడా పెట్టలేని జగన్ ఆయన వారసుడని చెప్పుకోవటాన్ని ఎద్దేవా చేశారు. ఆ తర్వాత ఒంగోలులో జరిగిన కార్యకర్తల సమావేశంలోనూ వైఎస్సార్‌కి జగన్ వారసుడు కాదు తానే వారసురాలినని చెప్పుకునేందుకు ప్రాధాన్యమిచ్చారు. ఇక ప్రసంగంలో జగన్ కోసం తానుపడిన కష్టాన్ని వివరిస్తూ ఆతర్వాత ఆయన చేసిన మోసాన్ని తెలియజేస్తూ జగన్ వ్యక్తిత్వాన్ని సూటిగా చెప్పడంతో సమావేశంలో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. అదే సమయంలో జగన్ పాలనా వైఫల్యాలను కూడా ఎత్తిచూపగలిగారు. ముఖ్యంగా గుండ్లకమ్మ, వెలిగొండ ప్రాజెక్టు, నిమ్జ్ ఏర్పాటులో జగన్ మాటతప్పిన వైనాన్ని సూటిగా వివరించారు. మూడునాలుగు ముఖ్యమైన అంశాలతోనే జగన్ అభివృద్ధి నిరోధకుడనే విషయం అర్థమయ్యేలా చెప్పారు. ఇంకోవైపు సమావేశానికి ఆ పార్టీలోని యువనాయకత్వం, సాధారణ అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఫంక్షన్‌హాలు కిటకిటలాడింది. సమావేశంలో పార్టీలో కొత్తగా చెప్పుకోదగిన నేతలు చేరకపోయినా భవిష్యత్తులో కాంగ్రెస్‌వైపు కొందరు చూసే అవకాశం ఉందనే విషయం ఇప్పటికే తేటతెల్లమైంది.



పార్టీ నాయకులు ఇచ్చిన నాగలిని భుజానికి ఎత్తుకొన్న పీసీసీ చీఫ్ షర్మిల

చేతకాని దద్దమ్మలు

- గుండ్లకమ్మ ప్రాజెక్టును వైఎస్సార్ నిర్మిస్తే.. జగన్ గేటు కూడా పెట్టలేకపోయారు
- వారికి పాలించే అర్హత లేదు
- పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం

మద్దిపాడు, జనవరి 27 : గుండ్లకమ్మ రిజర్వాయర్‌కు గేటు కూడా పెట్టలేని పాలకులు చేతకాని దద్దమ్మలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. వారికి పాలించే అర్హత లేదన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి డ్యాన్స్‌లు వేయడానికి తప్ప పాలనకు పనికిరారని మండిపడ్డారు. మద్దిపాడు మండలం మల్లవరం వద్ద ఉన్న గుండ్లకమ్మ ప్రాజెక్టును ఆమె శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రూ.750కోట్లు వెచ్చించి ప్రజలకు తాగు, సాగునీరు అందించాలన్న లక్ష్యంతో గుండ్లకమ్మ రిజర్వాయర్‌ను నిర్మిస్తే ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నిర్వహణ సక్రమంగా లేక రెండు గేట్లు కొట్టుకుపోయాయన్నారు. 18నెలలు గడిచినా కనీసం గేటు కూడా ఏర్పాటు చేయలేకపోయారని, అలాంటి వ్యక్తులు వైఎస్సార్ వారసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు గుండ్లకమ్మ ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో అలవిమాలిన నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారి 2019లో కొత్త గేట్లు నిర్మించాలని ప్రతిపాదనలు పంపినా పట్టించుకోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు గుండ్లకమ్మ ప్రాజెక్టు మరమ్మతుల విషయం పట్టించుకోకుండా ఇసుక, గ్రావెల్‌ను తవ్వుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి ఒంగోలు పట్టణానికి తాగునీరు అందించలేని దుస్థితిలో వైసీపీ పాలకులు ఉన్నారని మండిపడ్డారు. మంత్రి అంబటి రాంబాబు పరిపాలన కంటే డ్యాన్సులు చేయడంలో పట్టు సాధించారన్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి ఏమి జరిగిందో ప్రజలకు వివరించాలని నిలదీశారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తామని చెప్పిన వారసులు ప్రజలను మోసం చేశారన్నారు. వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్‌లను విభజించి పైసా నిధులు ఇవ్వలేదన్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా పాలకులకు వినపడటం లేదన్నారు. మిర్చి, పొగాకు పంటలకు సాగునీరు అవసరమని దొడ్డవరం సర్పంచ్ పూనూరు సుబ్బారావు, మాజీ సర్పంచ్ కొత్త భరత్‌రావు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె స్పందిస్తూ గుండ్లకమ్మ నుంచి సాగునీరు అందించే విధంగా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిడుగు రుద్రరాజు, జేడీ శీలం, రఘువీరారెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, కొప్పుల రాజు, ఈదా సుధాకర్‌రెడ్డి, నట్టే సుబ్బారావు, నట్టే వసంతరాయుడు, పులిపాటి రాఘవులు, నున్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలిస్తున్న పీసీసీ అధ్యక్షురాలు షర్మిల

భారీగా తహసీల్దార్ల బదిలీకి రంగం సిద్ధం

- నేడో, రేపో ఉత్తర్వులు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 27 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో భారీగా తహసీల్దార్ల బదిలీకి రంగం సిద్ధమైంది. ఇప్పటికే నలుగురు గుంటూరు, నెల్లూరు జిల్లాలకు వెళ్లగా మరో 40మంది ఇతర జిల్లాలకు బదిలీకానున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో పనిచేస్తున్న వారిలో 46 మంది తహసీల్దార్లు బదిలీ కావాల్సి ఉంది. వారిలో ఆరుగురు రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్నారు. ఉద్యోగ విరమణకు ఆరు నెలలు సమయం ఉండే అధికారులను బదిలీ చేయరాదని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు జారీ చేయడంతో ఆ ఆరుగురు జిల్లాలో ఉండనున్నారు. మిగిలిన 40 మంది తహసీల్దార్లలో 24మంది గుంటూరు జిల్లాకు, 16 మంది నెల్లూరు జిల్లాకు బదిలీ కానున్నట్లు సమాచారం. అధికారికంగా నేడోరేపో ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉంది.

విద్యుదాఘాతంతో రైతు మృతి



చిన్నమల్లారెడ్డి (ఫైల్)

త్రిపురాంతకం, జనవరి 27 : పొలంలో టమాటాలు కోస్తూ విద్యుదాఘాతానికి గురై రైతు మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని మిట్టపాలెంలో శనివారం చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన రైతు నక్కా చిన్నమల్లారెడ్డి (65)కు నాలుగెకరాల పొలం ఉంది. అందులో రెండెకరాల్లో కంది, ఒక ఎకరం మిర్చి, మరో ఎకరంలో టమాటా సాగు చేశాడు. టమాటా పొలంలో ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. వాటి పక్కనే చిన్నమల్లారెడ్డి టమాటాలను కోస్తూ స్తంభానికి ఉన్న సపోర్ట్ తీగలకు తగిలాడు. వాటికి అప్పటికే కరెంటు సరఫరా అయి ఉండటంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పక్క పొలం రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బంధువుల సహాయంతో మృతదేహాన్ని ఇంటికి తరలించారు. మృతుడు చిన్నమల్లారెడ్డికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

15న 3వేల మంది

విద్యార్థులతో సూర్యయజ్ఞం

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 27 : ఒంగోలు నగరంలో మూడువేల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో వచ్చేనెల 15వతేదీన సూర్యయజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శనివారం పలు శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్య నమస్కారం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్, భారత్ వరల్డ్ రికార్డు నమోదులో భాగంగా విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 15న జిల్లాలోని ఒంగోలు, కొత్తపట్నం, మద్దిపాడు, సంతనూతలపాడు మండలాలకు చెందిన 35 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు మూడువేల మంది విద్యార్థులతో ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్య నమస్కార కార్యక్రమంలో పాల్గొనే నాలుగు మండలాలకు చెందిన విద్యార్థుల నమోదు ప్రక్రియను వచ్చేనెల 5వతేదీలోపు పూర్తి చేయాలన్నారు. సూర్య నమస్కారాల ప్రక్రియ ఆవశ్యతను, ఉపయోగాలను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు వీఎస్.సుబ్బారావు, సుశీల, ట్రాఫిక్ డీఎస్పీ విక్రమ్ శ్రీనివాస్, స్కూలు గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వనజ, పతంజలి శ్రీనివాస్, పీఈటీలు పాల్గొన్నారు.

మాన్యువల్ స్కావెంజర్స్ నిషేధం : జేసీ



సమీక్షిస్తున్న జేసీ శ్రీనివాసులు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 27: మాన్యువల్ స్కావెంజర్స్ ఉపాధిని నిషేధించి నందున ప్రత్యామ్నాయంగా ఉపాధిని కల్పించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో శనివారం జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ముందుగా సోషల్ వర్కర్ మిట్నసల బెంజిమెన్, డాక్టర్ కిషోర్‌కుమార్ పలు అంశాలను జేసీ దృష్టికి తెచ్చారు. ఆయా అంశాలపై ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకు మాన్యువల్ స్కావెంజర్స్ సఫాయి కర్మచారు పిల్లలకు మూడు శాతం రిజర్వేషన్ ఉందనే విషయంపై అవగాహన కల్పించాలన్నారు. వారి పిల్లల చేత దరఖాస్తులు చేయించేలావిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌లో శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి సంబంధించిన వివరాలతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ, కమీషన్ల ఏజెన్సీలకు ఎంత ఇస్తున్నారో పూర్తి స్థాయి నివేదికను అందజేయాలని జేసీ ఆదేశించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మానాయక్, మునిసిపల్ కమిషనర్లు ఎం.వెంకటేశ్వరరావు, గిరికుమార్, కొండయ్య, ఎస్ఈ కొండయ్య, హౌసింగ్ అధికారి పేరయ్య, డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో రైజ్ విద్యార్థి ప్రతిభ



ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న అధ్యాపకులు

ఒంగోలు(విద్య), జనవరి 27 : ఒంగోలులోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో చదువుతున్న విద్యార్థి యూనివర్శిటీ క్రీడల్లో ప్రతిభ చూపారని కళాశాల కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు తెలిపారు. జేఎన్‌టీయూకే ఇంటర్ కాలేజియేట్ పురుషులు, మహిళల విభాగాల్లో అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ను సూరంపాలెంలోని ఆదిత్యా ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించారన్నారు. యూనివర్శిటీ పరిధిలో 174 కాలేజీలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. తమ మెకానికల్ నాల్గవ సంవత్సరం చదువుతున్న ఎ.సుబ్రహ్మణ్యం రెండు విభాగాల్లో తృతీయ బహుమతి సాధించినట్లు డైరెక్టర్ ఏవీ.భాస్కరరావు తెలిపారు. విద్యార్థులు కేవలం అకడమిక్‌లో మాత్రమే కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభను చూపేఆవసతులను కల్పించి శిక్షణ ఇస్తున్నట్లు గౌరవ చైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక కళాశాలలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ జె.కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్స్ ఎస్.హిమచంద్రబాబు, ఎన్.సుబ్బారావు అభినందించారు. 27 ఓఎన్‌జి 05 సమావేశంలో మాట్లాడుతున్న నారాయణరెడ్డి

గ్రామ పంచాయతీల్లో

నగదు రహిత చెల్లింపులు : డీపీవో



మాట్లాడుతున్న నారాయణరెడ్డి

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 27: గ్రామ పంచాయతీల్లో నగదు రహిత చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డీపీవో జీవీ.నారాయణరెడ్డి ఆదేశించారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశపుహాలులో శనివారం పంచాయతీలకు కొత్తగా వచ్చిన పాయింట్ ఆఫ్ సేల్(పీఓసీ) మిషన్ల ఏర్పాటు, ఆన్‌లైన్ చేసే విధానంపై పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 156 గ్రామ పంచాయతీలకు 204 పీవోఎస్ యంత్రాలను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. మూడు వేల జనాభా ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులకు వాటి వినియోగంపై ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నగదు రహిత లావాదేవీలను నిర్వహిస్తామని చెప్పారు. గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం జరగకుండా ఉండేందుకు ఈ విధానం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇంటి పన్నులు, ఇతర పన్నులను నగదు రహిత లావాదేవీల రూపంలో వసూలు చేసేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 729 గ్రామ పంచాయతీల్లో క్యూఆర్ కోడ్‌ల ద్వారా నగదు రహిత లావాదేవీలు జరుగుతున్నాయని, తద్వారా అవినీతి అవకాశం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం జిల్లాకు వచ్చిన మిషన్ల పనితీరును వివరించారు. కార్యక్రమంలో ఏవో శివప్రసాద్, డీపీఆర్‌సీ జిల్లా కోఆర్డినేటర్ ఎ.రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఎస్‌బీఐ స్టేట్ టెక్నికల్ ఇన్‌చార్జి టి.దివాకర్ పీవోఎస్ మిషన్ల వినియోగంపై అవగాహన కల్పించారు.

నాస్తిక మేళాను జయప్రదం చేయండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఒంగోలు(కల్చరల్), జనవరి 27: ఫిబ్రవరి 10, 11 తేదీలలో మంగళగిరి మండలం నిడమర్రులో జరిగే 32వ జాతీయ నాస్తిక మేళాను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం వారు స్థానిక మంచి పుస్తకం కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్‌రావు మాట్లాడుతూ ప్రజల్లో మూఢవిశ్వాసాలను పాలద్రోలి సమాజాన్ని పురోగమనంలో నడపటానికి ఈ మేళా ద్వారా కృషి చేస్తామన్నారు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య మాట్లాడుతూ నాస్తికవాదం ద్వారా మూఢ విశ్వాసాలను అంతం చేసి మంచి సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎం.జార్జి, భీమవరపు సుబ్బారావు, ఏఎల్.ప్రసాద్, ఆవుల సుబ్రహ్మణ్యం, దాసరి సుందరం, వి.రామ్మోహన్, ఎస్తేరమ్మ, మిరియం అంజిబాబు, కొటారి జనార్దన్, పిన్నికి శ్రీను, సామ్యేలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ఒకరి మృతి

ఒంగోలు(రూరల్), జనవరి 27: ఒంగోలు మండలం వలేటివారిపాలెంలో ట్రాక్టర్ ఢీకొని సైక్లిస్టు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన శనివారం జరిగింది. గ్రామానికి చెందిన నల్లూరి పుల్లయ్య (61)సైకిల్‌పై చెరువుకట్ట మార్గంలో వెళుతుండగా వెనుక నుంచి ట్రాక్టర్ ఢీకొంది. దీంతో పుల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

కాంగ్రెస్ పార్టీతోనే యువతకు భవిష్యత్తు

● పీసీసీ అధ్యక్షురాలు షర్మిల
● అపూర్వ స్వాగతం పలికిన శ్రేణులు



సభలో ప్రసంగిస్తున్న షర్మిల, హాజరైన నాయకులు

ఒంగోలు (క్రైం) జనవరి 27: యువత బంగారు భవిషత్ కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల పిలుపునిచ్చారు. పీసీసీ పగ్గాలు చేపట్టిన షర్మిల శనివారం తొలిసారి జిల్లాకు విచ్చేశారు. ఒంగోలులోని విష్ణుప్రియ ఫంక్షన్‌హాలులో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఐదేళ్లుగా యువతకు ఉద్యోగావకాశాలు లేక నిరుద్యోగుల జీవితాలు అగమ్యగోచరంగా మారిందన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ బాకాలు ఊదిన సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక విస్మరించాలని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి ఇంత వరకు ఒక్క గ్రూపు-1 పరీక్షకూడ పెట్టలేదన్నారు. అంటే రాష్ట్రంలో గ్రూప్-1 ఉద్యోగానికి ఎవరు అర్హులు లేరా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం చేస్తేనే మరలా ఎన్నికలలో ఓటు అడుగుతానన్న సీఎం, వచ్చే ఎన్నికల్లో ఏ మోహంతో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో అసలు ప్రజలకోసం ఏమాత్రం పని చేయలేదన్నారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీలు భారతీయ జనతాపార్టీ బానిసలుగా మారి రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందు కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. తనకు ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లు అని, తన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. దివంగత సీఎం వైఎస్.రాజశేఖరరెడ్డి బీజేపి మతతత్వ పార్టీ కనుకే ఆనాడు వ్యతిరేకించారని, కానీ ప్రస్తుతం జగనన్న ఆ పార్టీ తొత్తుగా మారి రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేశారని విమర్శించారు. అంతేగాకుండా రాష్ట్రంలో బీజేపీ అంటే బి అంటే బాబు, జే అంటే జగన్, పి అంటే పవన్ అంటు భాష్యం చెప్పారు. ఈ మూడు పార్టీలకు ఓట్లు వేస్తే బీజేపీకి వేసినట్లేనని, ఆమాత్రం దానికి ఆ పార్టీలకు ఓట్లు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. వైఎస్సార్ పాలనకు, జగనన్న పరిపాలనకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ, టీడీపీలు బీజేపీకి అమ్ముడుపోయాయి కాబట్టి తాను రాష్ట్రంలో అడుగు పెట్టాల్సి వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల మేలుకోరి రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా కాంగ్రెస్ పార్టీలో చేరి మీ ముందు కు వచ్చానని ఆశీర్వదించాలని కోరారు.

శ్రేణుల అపూర్వ స్వాగతం

పీసీసీ బాధ్యతలు చేపట్టి ఒంగోలుకు వచ్చిన షర్మిలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రేన్‌తో పూలమాలలు వేసి స్వాగతం పలికారు. సమావేశం జరిగిన ప్రాంతమంతా ఫ్లెక్సీలు వేసి స్వాగత ఏర్పాట్లు చేశారు. షర్మిల సభా ప్రాంగణానికి చేరగానే పెద్దపెట్టున యువత షర్మిలమ్మ జిందాబాద్ అంటు నినదించారు. కార్యక్రమంలో నాయకులు కొప్పల రాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, జేడీ.శీలం, సీడబ్ల్యూసీ మెంబరు గిడుగు రుద్రరాజు, సిరివెళ్ల ప్రసాద్, వర్కింగ్ పెసిడెంటు మస్తాన్‌వలి, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి, కొరివి వినయ్‌కుమార్, జిల్లా నాయకులు శ్రీపతి ప్రకాష్, షేక్ సైదా, మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు. అద్దంకి నియోజకవర్గానికి చెందిన కళ్యాణచక్రవర్తి రూపొందించిన రాజన్నరాజ్యం అనే పాటలసీడీని షర్మిలతో ఆవిష్కరింపజేశారు. అనేక మంది నాయకులు, కార్యకర్తలు షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు.

బ్రాహ్మణులకు అండగా తెలుగుదేశం పార్టీ

● బ్రాహ్మణ రాష్ట్ర సాధికారిక కమిటీ



మాట్లాడుతున్న సాధికారిక కమిటీ నాయకులు

ఒంగోలు(కల్చరల్), జనవరి 27: తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ బ్రాహ్మణులకు అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తుందని బ్రాహ్మణ రాష్ట్ర సాధికారిక కమిటీ నాయకులు టీవీ.శ్రీరామమూర్తి పేర్కొన్నారు. శనివారం ఒంగోలులోని కమిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధికారిక కమిటీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో త్వరలో బ్రాహ్మణ సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కామరాజుగడ్డ కుసుమకుమారి మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం దానికి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలలో టీడీపీ, జనసేన ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని, అనంతరం బ్రాహ్మణ కార్పొరేషన్‌కు పునర్వైభవం వస్తుందన్నారు. ఆంధ్రకేసరి సేవా పరివార్ గౌరవ అధ్యక్షులు పొన్నలూరి శ్రీనివాసఫణి మాట్లాడుతూ లాయర్‌పేటలో ప్రకాశం పంతులు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేసింది నాటి తెలుగుదేశం ప్రభుత్వమని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కొంతమంది వైసీపీ నాయకులు ఆ విగ్రహానికి మెరుగులు దిద్ది విగ్రహ ఏర్పాటు తమ ఖ్యాతిగా చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. టీడీపీ అధికారంలోకి రాగానే నగరంలో మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు విగ్రహ ఏర్పాటుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో కె.కాశీబాబు, శ్రీనివాస్, కొణిజేటి వినయ్‌కుమార్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

చీమకుర్తి మున్సిపల్ కార్యాలయం ప్రారంభం

హాజరైన మంత్రి నాగార్జున, ఎమ్మెల్యే బాలినేని, జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నాగార్జున, ఎమ్మెల్యే బాలినేని, జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

చీమకుర్తి, జనవరి 27 : దాదాపు మూడుకోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చీమకుర్తి మున్సిపల్ కార్యాలయ భవనాన్ని శనివారం మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. తదుపరి జరిగిన సభలో మంత్రి నాగార్జున మాట్లాడుతూ మరోసారి సీఎంగా జగన్‌మోహనరెడ్డి గెలుపు కోసం ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ దర్శిలో గెలుపు శివప్రసాదరెడ్డి చూసుకున్నా, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గంలో మేరుగ నాగార్జున గెలుపు కోసం చైరపర్సన్ వెంకాయమ్మ బాధ్యత తీసుకోవాలని సూచించారు. పేదలకు ఎప్పుడూ బూచేపల్లి కుటుంబం అండగా ఉంటుందన్నారు. చీమకుర్తి అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందజేస్తున్నామని వెంకా యమ్మ, శివప్రసాదరెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ్యలక్ష్మి, కమిషనర్ ఫజూలుల్లా, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, క్రిస్టిపాటి శేఖర రెడ్డి, పమిడి వెంకటేశ్వర్లు, బాపతు వెంకటరెడ్డి, పాటిబండ్ల గంగయ్య, చెంచిరెడ్డి, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రపాడు నుంచి ప్రచారానికి శ్రీకారం

చీమకుర్తి మండలంలో తన ఎన్నికల ప్రచారాన్ని చంద్రపాడు గ్రామం నుంచి మంత్రి నాగార్జున మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి ప్రారంభించారు. శనివారం రాత్రి గ్రామంలోని వైసీపీ నాయకుల పరిచయం చేసుకొని ప్రచారాన్ని చేపట్టారు.

పేదల వ్యతిరేక ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారావు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 27: భూసేకరణలో పట్టాభూములతో సమానంగా అసైన్డ్ భూములకు నష్ట పరిహారం ఇవ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశానికి నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో వివిధ ప్రాజెక్టులు, పరిశ్రమలు, నేషనల్ హైవేలు, విమానశ్రయాల పేరుతో పేదలు, దళితులకు చెందిన అసైన్డ్ భూములను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం లాక్కుంటుందని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ పరిశ్రమ లేదా ప్రాజెక్టు నిర్మిస్తున్న చోట్ల వాటికి అత్యధిక శాతం అసైన్డ్ భూములను సేకరిస్తున్నారని విమర్శించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ అసైన్డ్ చట్టాన్ని సవరించి చట్టం చేసిందని, మరలా ఈ ప్రభుత్వమే సమానంగా పరిహారం ఇవ్వలేమని చట్టం తీసుకొని రావడం విచిత్రంగా ఉందని మండిపడ్డారు. ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ అవసరాలు, పరిశ్రమలు, ప్రాజెక్టుల పేరుతో అసైన్డ్ భూములను సేకరిస్తే మార్కెట్ రేటుకు నాలుగు రెట్లు అదనంగా లబ్ధిదారులకు పరిహారం ఇవ్వాలని 2013 భూసేకరణ చట్టంలో ఉందన్నారు. ఈ చట్టం అమలులో ఉండగా దానిని పక్కన పెట్టి పట్టా భూములతో సమానంగా నష్టపరిహారం ఇవ్వలేమని ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడం దుర్మార్గంగా ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో జాలా అంజయ్య, ఊసా వెంకటేశ్వర్లు, కేజీ.మస్తాన్, వెల్లంపల్లి ఆంజనేయులు, కంకణాల వెంకటేశ్వర్లు, బడుగు వెంకటేశ్వర్లు, గుమ్మా బాలనాగయ్య, ఉబ్బా వెంకటేశ్వర్లు, అంగలకుర్తి బ్రహ్మయ్య, ఈదర సుబ్బారావు, ఎం.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమిలోకి టీడీపీ రావాలి

సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు ఈశ్వరయ్య పిలుపు ● రాష్ట్రానికి బీజేపీ తీరని ద్రోహం చేసిందని ధ్వజం



మాట్లాడుతున్న ఈశ్వరయ్య

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 27: రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ ఇండియా (ఐఎన్‌డీఐఏ) కూటమిలో చేరాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడుగుజ్జుల ఈశ్వరయ్య కోరారు. ఒంగోలులోని మల్లయ్యలింగంభవన్‌లో శనివారం జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశానికి వడ్డే హనుమారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ బీజేపీ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోరుకునే బాధ్యత గల రాజకీయ పార్టీలు ఏవైనా ఇండియా కూటమిలోనే కొనసాగుతాయని చెప్పారు. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లు బీజేపీ కబంధహస్తాల నుంచి బయటకు రావాలన్నారు. దేశంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే దానికి కారణం లౌకికపార్టీల అనైక్యతే అన్నారు. ఈనెల 22వరకు రామాయలంపేరుతో జరిగిన ప్రచారం, 23వతేదీ నుంచి రాముడే మోదీ అవతారం అంటూ బీజేపీ కొత్త ప్రచారానికి నాంది పలికిందని ఆరోపించారు. రాష్ట్రానికి ఏమి ప్రయోజనం చేకూర్చిందని బీజేపీకి రాజకీయ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, ఆర్.వెంకట్రావు, డి.శ్రీనివాస్, పీవీఆర్.చౌదరి, అందె నాసరయ్య, సయ్యద్‌యాసిన్, కృష్ణగౌడ్, మౌలాలి, ప్రభాకర్, రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

రేపటి నుంచి విద్యుత్ ధరల నియంత్రణపై ప్రజాభిప్రాయ సేకరణ : ఎస్ఈ

ఒంగోలు(క్రైం), జనవరి 27: విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ధరల నియంత్రణపై ఈనెల 29 నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు ఆశాఖ ఎస్ఈ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఒంగోలులోని విద్యుత్‌భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి జరిగే వీడియోకాన్ఫరెన్స్‌లో వినియోగదారులు తమ అభిప్రాయాలు చెప్పవచ్చున్నారు. అందుకు సంబంధించి ప్రజల అభిప్రాయాలు ఆయా ఎగ్జికూటీవ్ ఇంజనీర్ కార్యాలయంలో లేదా ఒంగోలులోని విద్యుత్‌భవన్‌లో గల ఎస్ఈ కార్యాలయంలో జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని ఆయన కోరారు.

ఉద్యోగోన్నతి పొందిన 'బండి'



బాధ్యతలను స్వీకరిస్తున్న బండి శ్రీనివాసరావు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 27: ఇరిగేషన్ డివిజనల్ క్వాలిటీ కంట్రోలు సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న బండి శ్రీనివాసరావు ఉద్యోగోన్నతి పొందారు. ఒంగోలులోని ఇరిగేషన్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్‌లో నాన్ టెక్నికల్ పర్సనల్ అసిస్టెంట్ (ఎన్‌టీపీఏ)గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును ఎన్‌జీవో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ.శివారెడ్డి, కోశాధికారి ఎ.రంగారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, ఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శరత్‌బాబు, ఆర్‌సీహెచ్.కృష్ణారెడ్డి, సతీష్, పెంచలయ్య, వెంకటస్వామి, మాధవి, తులసీరత్నం, కోటేశ్వరమ్మ, రంజిత్‌కుమార్, టి.శేషయ్య తదితరులు అభినందించారు.

క్యాట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల హవా



విజయసంకేతం చూపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 27: ఒంగోలు నగరం వీఐపీరోడ్డులోని శ్రీచైతన్య ఒలంపియాడ్ స్కూలుకు చెందిన విద్యార్థులు క్యాట్ సెకండ్ లెవల్ ఫలితాల్లో అత్యున్నత ప్రతిభను చాటారని బ్రాంచి ప్రిన్సిపాల్ అపర్ణ శిరీష తెలిపారు. 2023-24 సంవత్సరంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన క్యాట్ రెండో స్థాయి ఫలితాల్లో నగదు బహుమతికి ఆరుగురు, గోల్డ్ మెడల్‌కు 41 మంది, మెరిట్ సర్టిఫికెట్స్‌కు 57 మంది మొత్తం 98 మంది విద్యార్థులు ఎంపికైనట్లు బ్రాంచి డీన్ వై.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక స్కూలులో విద్యార్థులను అభినందించి పతకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్, కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీఐ, ఎస్సైలపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

టంగుటూరు, జనవరి 27 : టంగుటూరులోని అరుంధతీవాడలో వారం క్రితం దళిత మహిళ ఇంట్లో జరిగిన దొంగతనంపై కేసు నమోదు చేయకుండా జాప్యం చేస్తున్న సింగరాయకొండ సీఐ రంగనాథ్, టంగుటూరు ఎస్సై ఖాదర్‌బాషాలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి ఆర్.రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు టి.వెంకటస్వామి డిమాండ్ చేశారు. టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీలకు గౌరవం లేదని, ఫిర్యాదు చేసినా కేసు కట్టకుండా స్టేషన్ చుట్టూ తిప్పుకుంటున్నారని విమర్శించారు. విషయాన్ని డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం ఆదరాబదరా వచ్చిన సీఐ బాధితురాలిపై ఒత్తిడి తెచ్చి ఆమె చేత వాస్తవ విరుద్ధంగా ఫిర్యాదు రాయించి కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ వ్యవహారం సోమవారం ఎస్పీని స్పందనలో కలసి ఫిర్యాదు చేయనున్నట్లు వారు చెప్పారు.

రబీ పంటలు ఈక్రాప్ చేయించుకోవాలి

టంగుటూరు, జనవరి 27 : రబీలో సాగు చేసిన పంటలను రైతులు ఈ క్రాప్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.స్వర్ణలత కోరారు. ఈకేవైసీ కూడా వచ్చేనెల 15లోగా చేయాల్సి ఉందన్నారు. మండలంలో మొత్తం 18వేల ఎకరాల్లో రబీ పంటలు సాగు చేయగా, ఇప్పటి వరకు సుమారు 16వేల ఎకరాలకు ఈ క్రాప్ పూర్తయిందని ఆమె తెలిపారు. మిగిలిన రైతులు ఈనెలాఖరులోపు చేయించుకోవాలని స్వర్ణలత కోరారు.

ఉత్తమ వైద్యాధికారికి సన్మానం



వంశీధర్‌ను సత్కరిస్తున్న ఎంపీడీవో, వైద్యులు

సింగరాయకొండ, జనవరి 27 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యాధికారిగా ప్రశంసాపత్రం తీసుకున్న స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ వంశీధర్‌ను ఎంపీడీవో షేక్ జమీవుల్లా శనివారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసే వంశీదర్‌కు అవార్డు రావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తస్నీరు వెంకటేశ్వరరావు, వైద్యులు కె.దీరేందర్‌కుమార్, ఎం.చైతన్యకృష్ణ, ఉజ్వల, ఆరోగ్య పర్యవేక్షులు సయ్యద్ మసూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌కు వాటర్‌కూలర్, కుర్చీల అందజేత



వాటర్ కూలర్‌ను ప్రారంభిస్తున్న దాతలు

జరుగుమల్లి(కొండపి), జనవరి 27 : కామేపల్లిలోని జడ్పీ స్కూల్‌కు పూర్వ విద్యార్థిని రావూరి ప్రసూన రూ.65వేల విలువైన రెండు వాటర్ కూలర్‌లను శనివారం అందజేశారు. గ్రామ సర్పంచ్ షేక్ మనీషా రూ.30 వేల విలువైన 50కు ర్చీలు, స్కూల్ పూర్వ విద్యార్థి మల్లెల పరిమల రూ.15వేల విలువైన 26 కుర్చీలు, గ్రామానికి చెందిన దాచర్ల వెంకటేశ్వర్లు 14 గోడ గడియారాలను ఇచ్చారు. దాతలను స్కూల్ హెచ్‌ఎం ఎల్.అనూరాధ అభినందించారు. కార్యక్రమంలో దాతలతోపాటు టీడీపీ మండల నాయకుడు పోటు శ్రీనివాసమురళి, పీఎంసీ చైర్మన్ కె.పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

కొండపి, జనవరి 27 : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా చోడవరం గ్రామానికి చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈమేరకు ఒంగోలులో శనివారం జరిగిన సభలో సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు ప్రకటించారు. అనంతరం శ్రీనివాసరావును ఆయన అభినందించారు.

వైద్యారోగ్యశాఖ కార్యక్రమాలపై కసరత్తు

వచ్చేనెల 2న ఆరోగ్య సురక్ష ● 9న డీవార్మింగ్ డే

టంగుటూరు, జనవరి 27 : వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో వచ్చే నెలలో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నారు. అందుకు సంబంధించి అధికారులు కసరత్తు ప్రారంభించారు. శనివారం మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్‌బాబు, కొణిజేడు వైద్యాధికారిగా డాక్టర్ పి.విజయలక్ష్మి సమావేశమై ప్రణాళికను రూపొందించారు. వచ్చేనెల 2న టంగుటూరు గ్రామ సచివాలయం-2 పరిధిలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించనున్నారు. సచివాలయం పరిధిలోని రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయనున్నారు. వివిధ విభాగాల స్పెషలిస్ట్ వైద్యులు హాజరవుతారు. 9న డీ వార్మింగ్ డే నిర్వహించనున్నారు. ఈకార్యక్రమం ద్వారా 1-19 ఏళ్ల లోపు వయసున్న వారిచేత ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తారు. వారం తర్వాత మరో రోజు డీవార్మింగ్ డే కొనసాగనుంది. మార్చి 3న పల్స్‌పోలియో జరగనుంది. వీటన్నింటిపై వైద్యాధికారులు చర్చించుకున్నారు.

నివేశస్థలాలపై రైతులతో ఆర్డీవో సమావేశం

ఒంగోలు(రూరల్), జనవరి27: ఒంగోలు నగరం వెంగముక్కపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం రెవెన్యూ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు. నగరపరిధిలోని పేదలకు నివేశన స్థలాలు ఇచ్చేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. కార్యక్రమంలో ఆర్డీవో విశ్వేశ్వరరావు, తహసీల్దార్ పి.మురళి, వీఆర్వో శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వెంకట్ పాటకు

అందరూ ఫిదా అవ్వాల్సిందే..!

సామాజిక మాధ్యమంలో లక్షలాది మంది అభిమానులు

పాట రచన, గానం, బాణీల కూర్పులో నేర్పరి

అతని ఆల్బమ్స్‌లో సినీ తారల నటన ● జిల్లా యువకుడి ప్రతిభ



ఒంగోలు(కల్చరల్), జనవరి 27: ఒకప్పుడు ఒక పాటల రచయితగానో, సంగీత దర్శకునిగానో లేక మంచి నటునిగానో పేరు తెచ్చుకోవాలనుకునే వారి చూపు సినిమారంగం వైపు ఉండేది. దీంతో అనేకమంది సినిమా రంగంలో అవకాశాల కోసం గతంలో మద్రాసు ఆ తర్వాత హైదరాబాదు బాట పట్టేవారు. అయితే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది సోషల్ మీడియా వచ్చిన తర్వాత అవకాశాల కోసం వెతుక్కోవల్సిన పనిలేకుండా మనలో ప్రతిభ ఉంటే చాలు మనమే లోకానికి చాటిచెప్పి పేరు తెచ్చుకునే వీలు కలిగింది. అలా అనేకమంది యూట్యూబ్, ఇన్‌స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమాలలో లక్షలాది మంది అభిమానులను సంపాదిస్తున్నారు. ఆ కోవలోనే సోషల్ మీడియాలో స్టార్‌గా వెలుగొందుతూ లక్షల్లో అభిమానులను అలరిస్తున్నాడు టి.వెంకట్.

ఈతముక్కల కుర్రాడే..

కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన వెంకట్ ఇంజనీరింగ్ చదివాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే అవకాశం వచ్చినప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించాలనే పట్టుదలతో సోషల్ మీడియాపై తన దృష్టిని సారించాడు. వెంకట్‌లో ఒక మంచి కవి, గాయకుడు ఉన్నాడు. దీంతో తను మెలోడీ, జానపద పాటలను రాస్తూ, వాటికి అందమైన బాణీలు సమకూర్చి, తానే పాడటం మొదలుపెట్టాడు. అలా పాడిన పాటలను సొంతంగా ఒక యూట్యూబ్ ఛానల్ ఏర్పాటుచేసి దానిలో అప్‌లోడ్ చేయటం నిత్యకృత్యంగా మారింది. అతని పాటలకు మంచి రెస్పాన్స్ లభించి రోజురోజుకు అభిమానుల సంఖ్య పెరుగుతూ వచ్చింది.

మొదటి పాటతోనే పాపులారిటీ



వెంకట్ రూపొందించిన పాటల ఆల్బమ్ 'యామిని సునామిని' సూపర్ హిట్ అయ్యింది. ఈ పాటకు ఆయనే బాణీ సమకూర్చగా, శరణ్యారామ్ గానం చేశాడు. 2016లో విడుదలైన ఈ పాటకు లక్షల్లో వ్యూస్ వచ్చాయి. అప్పట్లో ఈ పాట కాలర్ ట్యూన్‌గా అనేకమంది తమ ఫోన్లనో ఉపయోగిస్తే, ఆటోలలో, బస్సులలో నిత్యం ఈ పాట వినబడేది. ఇక 2017లో వెంకట్ నా కథలో నువ్వు కావ్యమైపోవా అంటూ రూపొందించిన ఆల్బమ్ సైతం వీక్షకులను ఉర్రూతలూగించింది. అనేక సీరియల్స్‌లో నటించి పేరుతెచ్చుకున్న విరేన్ శ్రీనివాస్ ఈ ఆల్బమ్‌లో నటించటం విశేషం. ఇక వెంకట్ విజయాలలో మరో మైలురాయిగా చెప్పుకోదగినది దేశంలో అతిపెద్ద మ్యూజిక్ కంపెనీలలో ఒకటైన ఆదిత్య మ్యూజిక్ అతని పాటను రిలీజ్ చేయటం. సహజంగా ఈ ఛానల్ సినిమా పాటలనే రిలీజ్ చేస్తుంది. అయితే వెంకట్ రాసి, పాడి, నటించిన ప్రియమ్ అనే ఆల్బమ్ ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదలై అందుకు అతని పారితోషికం సైతం లభించింది. అదేవిధంగా అతను రూపొందించిన జానడంత నడుముదాన సైతం వెంకట్‌కు లక్షలాది అభిమానులను సంపాదించిపెట్టింది. అదేవిధంగా లక్షలాది సబ్‌స్క్రైబర్స్ ఉన్న తెలుగువన్ ద్వారా కూడా అతని పాటలు విడుదలై ఎంతో ఆదరణ పొందాయి. తాను మరిన్ని మంచి పాటలను రూపొందించి జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయికి తీసుకెళ్లాలన్నదే తన అభిలాష అని వెంకట్ తన మనసులోని మాటను వెలుబుచ్చారు.

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల సమ్మె

● పలు సంఘాల మద్దతు



ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

ఒంగోలు నగరం, జనవరి 27: డిమాండ్ల సాధన కోసం సెర్ప్ ఉద్యోగులు తలపెట్టిన సమ్మె శనివారానికి ఐదో రోజుకు చేరింది. స్థానిక కలెక్టరేట్ వద్ద సెర్ప్ ఉద్యోగులు చేపట్టిన ధర్నాకు జిల్లా సెర్ప్ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు నరేంద్ర అధ్యక్షత వహించారు. ఉద్యోగులు చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి ఎమ్మార్పీయస్ నాయకులు ఆనంద్‌మాదిగ, కేవీపీఎస్ నాయకులు అత్తింటి శ్రీనివాసులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం నిర్మూలనలో సెర్ప్ ఉద్యోగులు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. పేద మహిళల్ని పొదుపు గ్రూపులుగా చేసి వారికి పొదుపు నేర్పి బ్యాంకుల ద్వారా లక్షలాది రూపాయలను రుణాలుగా ఇప్పించి వారితో నేడు కోట్లాది రూపాయల లావాదేవీలు జరపటానికి సెర్ప్ ఉద్యోగులే కారణమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల్లో అన్ని పథకాలను సెర్ప్ ద్వారా అమలు చేస్తూ సచివాలయం ఉద్యోగులు చేస్తున్నట్లుగా ప్రచారం చేసుకోవటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్ని విజయవంతంగా అమలు చేస్తున్న సెర్ప్, వైఎస్సార్‌కేపీ ఉద్యోగుల కనీస కోర్కెలను కూడా తీర్చకుండా పాలకులు నిర్లక్ష్యం చేయటం తగదన్నారు. కాగా సెర్ప్ ఉద్యోగుల ఆందోళనకు పలు మండలాల నుంచి పొదుపు సంఘాల మహిళలు, వీవోలు శిబిరం వద్దకు వచ్చి తమ సంఘీభావాన్ని తెలుపుతున్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు నరేంద్ర, ఎజ్రా, కోటేశ్వరరావు, మోహనరావు, రామకృష్ణ, బి.గోపీనాథ్, జె.నారాయణరావు, పంది డేవిడ్, కత్తి కళ్యాణ్, బి.సుబ్బారావు, జి.వెంకటేశ్వర్లు, ఎల్.కోటేశ్వరరావు, ఝాన్సీ పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసీపీ ఖాళీ

జగన్‌ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారు.. ● ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

బల్లికురవ. జనవరి 27 : ప్రజలలో రోజు రోజుకు పెరుగుతున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ కొత్త ఎత్తుగడతో నేను సిద్ధం అని సభలు పెటడం హాస్యాస్పదంగా ఉందని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్‌ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శనివారం బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెం గ్రామంలో ఆ గ్రామ టీడీపీ నేతలతో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాలలో నేతలు వార్డుల వారీగా ఇంటింటికీ తిరిగి వైసీపీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. అలానే టీడీపీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలానే ఓటర్ల జాబితాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్నికలలో చిత్తు చిత్తుగా ఓడిపోవటం తథ్యం అన్నారు. అన్ని వర్గాల ప్రజలను అన్యాయం చేసి వైసీపీ నేతలు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను కాజేశారని ఆయన ఆరోపించారు. అబద్ధపు హామీలను ఇష్టానుసారంగా ఇచ్చి ప్రజలను మోసం చేసిందే కాకుండా ఇప్పుడు మాట తప్పటం జగన్ నైజానికి నిదర్శనం అన్నారు. ప్రజలను మరోమారు మోసగించేందుకు నేను సిద్ధం అనే కొత్త పేరుతో జగన్ వస్తున్నారని, ప్రజలు కూడా జగన్‌ను ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని అయన తెలిపారు. ప్రజలలో రోజు రోజుకు టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ నేతలు సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారని, టీడీపీ నేతలు వీటిని నమ్మ వద్దని, రానున్న ఎన్నికలలో టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నేతలు ఏల్చూరి శ్రీనివాసరావు, కొమ్మినేని అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీలకు న్యాయం

● జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ


మాట్లాడుతున్న నూకసాని బాలాజీ, పక్కన ఎరిక్షన్‌బాబు

పెద్దదోర్నాల, జనవరి 27: టీడీపీతోనే బీసీలకు న్యాయం జరిగిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ అన్నారు. దోర్నాలలో జరిగిన జయహో బీసీ గర్జన కార్యక్రమం శనివారం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి బాలాజీతో పాటు ఎర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, రాష్ట్రకార్యదర్శి కొండపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య, రాష్ట్ర వాల్మీకి సమితి సభ్యులు నల్లబోతుల రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక విద్యుత్ సబ్‌స్టేషను నుంచి టీడీపీ- జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నటరాజ్ కూడలి మీదుగా శివసదన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో నూకసాని బాలాజీ మాట్లాడారు. దివంగత ఎన్‌టీఆర్ టీడీపీని స్థాపించి బీసీలకు పెద్దపీట వేశారన్నారు. అదే ఆశయంతో చంద్రబాబునాయుడు కూడా బీసీలకు ప్రోత్సాహం అందించారన్నారు. ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్ని రద్దు చేయడంతో పాటు రిజర్వేషన్లలో కోతలు పెట్టారని, పేరుకు కార్పోరేషనం టూ మొండి చేయి చూపించాడని విమర్శించారు. బీసీలంతా ఐక్యంగా టీడీపీ-జనసేనను బలపరిచి అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

మోసపూరిత ప్రచారం నిలవదు ..

ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వైసీపీ ఆది నుంచీ మోసపూరిత ప్రచారంతో ముందుకు సాగుతోందని, ఆ ప్రచారాన్ని ప్రజలు ఎంతో కాలం విశ్వసించరన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తిపై వైసీపీ ప్రచారాన్ని ఎండగట్టారు. రెండు సొరంగాలు పూర్తయినంత మాత్రాన కృష్ణా జలాలను ఎలా అందిస్తారని ప్రశ్నించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని అవకాశం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏర్వ మల్లికార్జునరెడ్డి, షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, షేక్ సమ్మద్‌బాష, దేసు నాగేంద్రబాబు, చంటి, చల్లా వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాసులు, షేక్ ఇస్మాయల్, బాష, ఎలకపాటి చెంచయ్య, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్‌రెడ్డి, నాగెళ్ల సత్యనారాయణ, ఆర్.సుబ్బరత్నం పాల్గొన్నారు.

ఈసారైనా అక్రమాల నిగ్గుతేలేనా ..?

పల్లెవనం పనుల పై తాజాగా విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు



దర్శిలోని పల్లెవనం పార్క్

దర్శి, జనవరి 27 : దర్శి పల్లెవనం పార్క్ పనుల నిర్వహణలో జరిగిన అవినీతి అక్రమాలు ఈ సారైనా నిగ్గుతేలుస్తారా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిధులు డ్రా చేసి గడువుదాటిన తర్వాత అరకొరగా పనులు పూర్తి చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై గత ఆరు నెలలుగా వివిధ స్థాయి అధికారులు విచారణ చేస్తునే ఉన్నారు. అయినప్పటికీ నిజాలు నిగ్గు తేలలేదు. దర్శి పల్లెవనం పార్క్ అభివృద్ధి పనుల కోసం గత ఏడాది ఫిబ్రవరిలో రూ.40 లక్షల నిధులు విడుదలయ్యాయి. ఆ నిధులతో గత ఏడాది మార్చిలోపు పనులు పూర్తి చేయాల్సి ఉండగా అటవీశాఖ అధికారులు ఎలాంటి పనులు చేయకుండానే నిధులు డ్రా చేశారు. సిబ్బందికి తెలియకుండా నిధులు గోల్‌మాల్ జరిగిన విషయం రెండు నెలల తర్వాత బయటపడింది. స్థానిక ఫారెస్టు బీట్ ఆఫీసర్ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇరువురు డీఎఫ్‌వోలు పల్లెవనం పార్క్‌ను పరిశీలించి నిధులు గోల్‌మాల్ విషయాన్ని పరిశీలన చేశారు. ఆ తర్వాత పట్టించుకోలేదు. మూడు నెలల క్రితం గుంటూరుకు చెందిన స్క్వాడ్ డీఎఫ్‌వో పార్క్‌లో జరిగిన పనులను పరిశీలించి, రికార్డులు తనిఖీ చేసి వెళ్లారు. స్క్వాడ్ అధికారుల పరిశీలనతో అక్రమాలు వెలుగులోకి వస్తామని అందరూ భావించారు. ఆ తర్వాత ఏం జరిగిందో కానీ విచారణ ముందుకు జరగలేదు. ఫిర్యాదు చేసిన స్థానిక అధికారులపై సర్దుబాటు చేసుకోవాలని కొంతమంది ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. బీట్ ఆఫీసర్ నిజాలు నిగ్గు తేల్చాలని పట్టుబట్టి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో గుంటూరు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎఫ్‌వో రవిశంకర్‌శర్మ రెండు రోజుల పల్లెవనం పార్క్‌ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. అధికారుల వద్ద సమాచారం తీసుకెళ్లారు. మరోసారి ఆయన విచారణ చేసి పూర్తి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. దీంతో అక్రమాలకు పాల్పడిన వారిలో అలజడి మొదలైంది. ఎలాగైనా ఈ ఘటన నుంచి బయటపడాలనే ఉద్దేశంతో వారివంతు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ డీఎఫ్‌వో రవిశంకర్‌శర్మ అన్ని విషయాలను నిశితంగా పరిశీలిస్తూ నిజాలను నిగ్గు తేల్చేందుకు ప్రయత్నిస్తున్నారు. విచారణలో అక్రమాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు భావిస్తున్నారు. అటవీశాఖ నిధులు గోల్‌మాల్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి సర్వే పనులు ప్రారంభం

● ఎంపీ మాగుంట చొరవ

గిద్దలూరు టౌన్, జనవరి 27 : గతి శక్తి పథకం కింద నూరుశాతం ఖర్చుతో రాచర్ల రైల్వేగేటు వద్ద ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి సర్వే పనులను రైల్వే అధికారులు చేపట్టారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇటీవల రైల్వే బోర్డు చైర్మన్‌ను కలిసి గిద్దలూరు రైల్వే ఓవర్‌బ్రిడ్జి ఆవశ్యకతను వివరించారు. దీంతో స్పందించిన రైల్వేబోర్డు చైర్మన్ గుంటూరులోని దక్షిణ మధ్య రైల్వే గతిశక్తి డిప్యూటీ చీఫ్ ఇంజనీర్‌ను ఓవర్‌బ్రిడ్జి అంశంపై చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో రైల్వే అధికారులు రాచర్ల రైల్వేగేటు వద్ద ఓవర్‌బ్రిడ్జి, సర్వీస్ రోడ్లు గతిశక్తి పథకం కింద చేపట్టేందుకు నిర్ణయించారు. దీని కోసం డిజైన్‌ను కూడా రూపకల్పన చేయించామని, రైల్వేగేటకు ఇరువైపులా కావలసిన భూసేకరణ, తదితర అంశాలను పరిశీలించాల్సిందిగా, రైల్వే అధికారులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి త్వరితగతిన నిర్మించేందుకు గిద్దలూరు మున్సిపాలిటీ, రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారులను కోరినట్లు ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

వైసీపీకి వార్డు సభ్యుడి రాజీనామా

పెద్ద దోర్నాల, జనవరి 27: దోర్నాల మేజరు పంచాయతీ 18వ వార్డు సభ్యుడు తాతిరెడ్డి సుబ్బారెడ్డి వైసీపీకి రాజీనామా చేశారు. శనివారం ఆ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. కడపరాజుపల్లె గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి వైసీపీ ప్రచార కమిటీ కన్వీనర్ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నాన్నారు. పార్టీ కోసం కష్టపడినప్పటికీ, తనకు తగిన గుర్తింపు లేదన్నారు. సొంత ఖర్చుతో చెంచు గిరిజనులకు శ్మశానం బాగు చేశానన్నారు. పార్టీ విజయం కోసం, మంత్రి సురేష్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా శ్రమించినట్లు తెలిపారు. అయితే తగిన గుర్తింపు రాకపోవడంతో మనస్తాపంతో తన మిత్రులతో కలిసి పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు.

స్వచ్ఛందంగానే భూములను అప్పగించా

● అవ్వారు ముసలయ్య

చీరాలటౌన్, జనవరి 27 : చీరాల భావనారుషి దేవస్థానానికి సంబంధించిన భూములను స్వచ్ఛందంగానే ఎండోమెంట్ శాఖకు అప్పగించానని వైసీపీ చీరాల నేత, బీసీ కమిషన్ మాజీ సభ్యులు అవ్వారు ముసలయ్య శనివారం తెలిపారు. అయితే కొంతమంది కక్షపూరితంగానే దుష్ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. సుమారు 44 ఏళ్లుగా వాటిని ఆక్రమణలు జరగనీయకుండా రక్షించి నేడు అప్పగించానని తెలిపారు.

30న గన్నవరం రానున్న భువనేశ్వరి

యద్దనపూడి, (మార్టూరు) జనవరి 27: మండలంలోని గన్నవరం గ్రామంలో ఈ నెల 30వతేదీ మంగళవారం రాత్రి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఓ కుటుంబాన్ని పరామర్శించనున్నారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నన్నపనేని రంగయ్య చౌదరి శనివారం ఓ పకటనలోతెలిపారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులను నమోదు చేసి జైలుకు పంపిన సమయంలో గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన టెక్కెం నాగేశ్వరరావు అనే పార్టీ అభిమాని తీవ్ర మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందారు. దాంతో ఆయన కుటుంబసభ్యులను నారా భువనేశ్వరి పరామర్శించనున్నారు.

రవికుమార్‌ను కలిసిన దామా


ఎమ్మెల్యేకు బొకే ఇస్తున్న హనుమంతరావు

అద్దంకి, జనవరి27:అద్దంకికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, వైసీపీ నేత దామా హనుమంతరావు శనివారం చిలకలూరిపేటలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను కలిశారు. టీడీపీ విజయానికి అందరు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన్ను రవికుమార్ కోరారు.

చదలవాడ దేవాలయంలో చోరీ

● 15 కిలోల వెండి ఆభరణాల అపహరణ

నాగులుప్పలపాడు(ఒంగోలురూరల్), జనవరి27: నాగులుప్పలపాడు మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదలవాడలోని శ్రీరఘునాయకస్వామి దేవాలయంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. దుండగులు 15 కిలోల వెండి ఆభరణాలు, వస్తువులు అపహరించారు. దొంగలు ఆలయంలోని సీసీకెమెరాలను తొలగించి అనంతరం చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనలపై ఆలయ ఈవో అనిల్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'వెలిగొండ' వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తాం

● టీడీపీ, జనసేన ఇన్‌చార్జ్‌లు


మాట్లాడుతున్న నారాయణరెడ్డి, కాశీనాథ్

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 27: పశ్చిమ ప్రకాశం వరప్రదాయని వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడంలో ప్రభుత్వ వైఫల్యాలను పాదయాత్ర లో తెలియజేస్తామని, టీడీపీ, జనసేన నియోజక వర్గ నాయకులు కందుల నారాయణరెడ్డి, ఇమ్మడి శెట్టి కాశీనాథ్‌లు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు, మార్కాపురం ప్రత్యేక జిల్లా కోసం జనసేన ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ రేపటి నుంచి నిర్వహించనున్న పాదయాత్రపై జనసేన కార్యాలయంలో ఉమ్మడి కార్యాచరణ, సమీక్ష శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెలిగొండ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేస్తోందన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయాలని, నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజ్ వెంటనే ఇవ్వాలని మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్‌లతో పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. టీడీపీ-జనసేన కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, 41 గ్రామాలు 140 కి.మీ పది రోజులపాటు పాదయాత్ర ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ-జనసేన నాయకులు పాల్గొన్నారు.

గుండ్లమోటు ప్రాజెక్టు పరిశీలన

గిద్దలూరు, జనవరి 27 : గుండ్లమోటు ప్రాజెక్టును కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్‌రెడ్డి, బీజేపీ నాయకులు సందర్శించారు. గుండ్లమోటు ప్రాజెక్టును గాజులపల్లి సమీపంలోని తెలుగుగంగ కెనాల్‌కు కలుపడం ద్వారా 14 గ్రామాలకు సాగు, తాగునీటి ఇబ్బందులు తొలగుతాయన్నారు. గిద్దలూరు ప్రాంతంలో భూగర్భజలాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు తూముల నుంచి నీరు వృథాగా పోతున్నందున పూర్తిస్థాయిలో మరమ్మతు చేయాలన్నారు. అనంతరం ఇరిగేషన్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రూరల్ అధ్యక్షులు కె.తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు అంకిరెడ్డి పాల్గొన్నారు.


అక్రమ మద్యం సీసాలను ధ్వంసం చేస్తున్న పోలీసులు

1,645 మద్యం సీసాలు ధ్వంసం

సంతమాగులూరు, జనవరి 27: మండలంలోని పలు గ్రామాలలో అక్రమ మద్యం విక్రయిస్తూ పట్టుబడిన 1645 మద్యం బాటిళ్లను డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ధ్వంసం చేశారు. సంతమాగులూరు మండలంలో 2017 వ సంవత్సరం నుంచి 13 కేసులలో 1,645 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆయా మద్యం సీసాలను శనివారం డీఎస్పీ వెంకటేశ్వర్లు సమక్షంలో రోడ్డు రోలర్‌తో తొక్కించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

శిల్వన్‌రాజుకు ఘన సన్మానం

టంగుటూరు, జనవరి 27 : ఆదాయపు పన్ను శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి పొందిన కురుగుంట్ల శిల్వన్‌రాజుకు శనివారం టంగుటూరులో పౌరసన్మానం జరిగింది. స్థానిక మసీదు సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు. శిల్వన్‌రాజు సేవా గుణాన్ని కొనియాడారు. సామాజిక సేవా భావంతో ఎందరికో ఆర్థికంగా చేయూతనిస్తూ విద్యారంగంలో మంచి తోడ్పాటునందించారన్నారు. కరోనా కష్టకాలంలో టంగుటూరులోని అన్ని కుటుంబాలకు నిత్యావసరాలు అందించారని ప్రశంసించారు. సమాజం నుంచి తాను పొందిన ఉన్నతిని తిరిగి సమాజానికి అందివ్వాలన్న ఉత్తమ లక్ష్యం శిల్వన్‌ది అన్నారు. కార్యక్రమంలో ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, డాక్టర్ రమేష్, డాక్టర్ బాలకృష్ణ, పేరం ప్రభాకర్, దేవప్రసాద్, మల్లవరపు కోటిరెడ్డి, బొట్లా రామారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


శిల్వన్‌రాజును సత్కరిస్తున్న నిర్వాహకులు, మంత్రి సురేష్



అముదాలపల్లిలో కార్యకర్తలతోమాట్లాడుతున్న నారాయణరెడ్డి

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నారాయణరెడ్డి
- బూత్‌లెవల్ కమిటీలతో సమావేశం
- పలు గ్రామాల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ

మర్రిపూడి, జనవరి 26 :రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అవుతుందని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కంధుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో బూత్ కమిటీ సభ్యులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయకులు ఎవరైనా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి మంచి పనులు చేసి ప్రజలతో మంచివాడు అని పేరుతెచ్చుకుంటారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మాత్రం హింసతో రాజకీయం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడి పరిపాలనలో ఎలాంటి హింసలకు తావు ఇవ్వకుండా పాలన చేశారన్నారు. కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యర్థులపై కేసులుపెట్టి వేధించడం మామూలైందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ కార్యాకర్తలనే లక్ష్యంగా చేసుకొన్నారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అక్రమ కేసులను చంద్రబాబునాయుడు తొలగించేందుకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శాసనసభ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. విభేదాలను విడనాడి సైనికుల్లాగా టీడీపీ విజయానికి కృషి చేయాలన్నారు.

మార్కాపురం నియోజకవర్గంలో కందుల నారాయణరెడ్డి కుటుంబం టీడీపీ కార్యాకర్తలకు, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో పలుప్రాంతాల్లో పర్యటించినప్పుడు వైసీపీ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలపై ప్రజలు విసుగు చెందారన్నారు. ఆ వ్యతిరేకతను టీడీపీ శ్రేణులు పసిగట్టి వారిని టీడీపీకి అనుకూలంగా మార్చాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి విజయ బావుట ఎగురవేయడం ఖాయమన్నారు. గ్రామాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకు లను, కార్యకర్తలను ఆహ్వానించా లన్నారు ఓటర్ల జబితాలను క్షుణ్ణంగా పరిశీలించి బూత్‌ల వారీగా అక్రమ ఓటర్లు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ బూత్‌కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకే కాపుల మద్దతు

కంభం : కాపుల మద్దతు రానున్న ఎన్నికల్లో టీడీపీకే ఉంటుందని పలువురు కాపు సంఘం నేతలు పేర్కొన్నారు. కంభం పట్టణానికి చెందిన కాపు సంఘం నాయకులు కొండా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు కాపునాయకులు గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.



రాయవరంలో నారాయణరెడ్డి తనయుడి ప్రచారం

అన్ని వర్గాలకు అండగా టీడీపీ

మార్కాపురం వన్‌టౌన్ : అన్ని వర్గాలకు టీడీపీ అండగా ఉంటుందని, టీడీపీ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మీలు అన్నారు. స్థానిక 29వ వార్డులో శనివారం రాత్రి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ అమలు చేసే పథకాలు వివరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కందుల నారాయణమ్మ, టీడీపీ నాయకులు షేక్ మౌలాలి, కొప్పుల శ్రీనివాసులు, మర్రి యూన్సీ, కౌన్సిలర్ నాలి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.





కాపుసంఘం నాయకులతో అశోక్‌రెడ్డి, కొనకనమిట్లలో కార్యకర్తలతో మాట్లాడుతున్న నారాయణరెడ్డి

మార్కాపురం రూరల్ : మండలంలోని రాయవరం పరిధిలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న కాలనీలో శనివారం 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ ' కార్యక్రమం శనివారం సాయంత్రం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్, పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి రామానుజులరెడ్డి నాయకులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలను వివరించారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలన్నారు. 2024 సైకిల్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ వైఫల్యాలను ఎండగట్టాలి

కొనకనమిట్ల : వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి కార్యకర్త, నాయకులు ప్రజల్లో ఎండగట్టాలని శనివారం మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని రేగుమానిపల్లి, తువ్వపాడు, ఎదురాళ్లపాడు గ్రామాల్లోని బూత్‌కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, రాష్ట్రభివృద్ధి కుంటుపడిన విషయాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలన్నారు. టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టే మినిమేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. యువకులను చైతన్య పరచాలని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ప్రజల్లో ఉండి ప్రచారం కల్పించాలన్నారు. టీడీపీ విజయం సాధించే వరకు ప్రతి టీడీపీ నాయకులు ఇన్‌చార్జ్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టీడీపీ విజయానికి ఈ రెండు నెలలు అలుపెరుగని కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, యూనిట్ సభ్యులు, బూత్‌కమిటీ ఇంఛార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

డ్రాప్‌అవుట్స్ లేకుండా చేయడమే లక్ష్యం

- గుంటూరు ఆర్‌జేడీ సుబ్బారావు



మాట్లాడుతున్న ఆర్‌జేడీ సుబ్బారావు

కంభం, జనవరి 27 : పాఠశాల స్థాయిలోనే కాకుండా ఇంటర్మీడియట్ దశలో కూడా విద్యార్థుల డ్రాప్‌అవుట్స్ లేకుండా చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఇంటర్మీడియట్ విద్యా మండలి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఆర్‌జెడి) పి.వి.సుబ్బారావు అన్నారు. శనివారం కంభం ప్రభుత్వ కళాశాల 54వ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య కోసం ప్రభుత్వం నిధులను వెచ్చిస్తోంతదన్నారు. ఆంగ్ల మాధ్యమంతోపాటు స్కిల్ హబ్ కేంద్రాల ద్వారా త్వరితగతిన ఉపాధిని పొందగలిగే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం విజయీభవ పేరుతో తప్పనిసరిగా ఉత్తీర్ణులయ్యేందుకు 50 రోజుల కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్య ద్వారా పేద వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్‌బోర్డు ఆర్‌ఐవో, కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎ.సైమన్‌విక్టర్ మాట్లాడుతూ 2023-24 విద్యాసంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య బాగా పెరిగిందన్నారు. ప్రవేశాలను మరింత పెంచేందుకు కార్యాచరణ చేపట్టేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతిభ వంతులైన విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎంఈఆవో మాల్యాద్రి, పీడీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీ ఉద్యోగుల సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య

గిద్దలూరు టౌన్, జనవరి 27 : మార్కాపురం పట్టణంలో నేడు జరుగనున్న బీసీ ఉద్యోగుల సమావేశాన్ని జయప్రదం చేయాలని వేణుగోపాలస్వామి దేవస్థాన అధ్యక్షులు ఒ.వెంకటయ్య కోరారు. పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలో బీసీ ఉద్యోగుల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ మార్కాపురంలో జరిగే సమావేశాన్ని నియోజకవర్గంలోని బీసీ ఉద్యోగులంతా హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగులు డాక్టర్ పిచ్చయ్య, చల్లా రమేష్, అశ్వినికుమార్, బాలరంగయ్య వెంకటేశ్వర్లు, బాలగురువయ్య శివప్రసాద్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి వార్డు సభ్యుడి రాజీనామా



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారెడ్డి

పెద్ద దోర్నాల, జనవరి 27: దోర్నాల మేజరు పంచాయతీ 18వ వార్డు సభ్యుడు వైఎస్‌ఆర్‌సీపీకి చెందిన తాతిరెడ్డి సుబ్బారెడ్డి రాజీనామా చేశారు. శనివారం ఆ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. కడపరాజుపల్లె గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి వైసీపీ ప్రచార కమిటీ కన్వీనర్ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నాన్నారు. పార్టీ కోసం కష్టపడినప్పటికీ, తనకు తగిన గుర్తింపు లేదన్నారు. సొంత ఖర్చుతో చెంచు గిరిజనులకు శ్మశానం బాగు చేశానన్నారు. పార్టీ విజయం కోసం, మంత్రి సురేష్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా శ్రమించినట్లు తెలిపారు. అయితే తగిన గుర్తింపు రాకపోవడంతో మనస్తాపంతో తన మిత్రులతో కలిసి పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు.

రహదారి భద్రత అందరి బాధ్యత

- ఎమ్మెల్యే కుందరు నాగార్జునరెడ్డి



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 27: రహదారి భద్రత అందరి బాధ్యత అని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక గడియారం స్తంభంలోని పాత బస్టాండ్ వద్ద జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి ప్రమాదాలలో ఎన్నో విలువైన ప్రాణాలు పోతున్నాయని జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ అమర్‌నాయక్, డీఎస్పీ వీరరాఘవరెడ్డి, ట్రైనింగ్ డీఎస్పీ షహబాజ్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు, మున్సిపల్ ఛైర్మన్ బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే లక్ష్యం

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 27: మహిళల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక డ్వాక్రా భవన్‌లో పట్టణంలోని పొదుపు సంఘాల మహిళలకు శనివారం నాలుగో విడత ఆసరా నగదు జమ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు అండగా ఆసరా పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు ముందుకు అడుగులు వేస్తున్నారన్నారు. నాలుగో విడత పట్టణంలోని 1065 గ్రూపులకు గాను 9407 మంది పొదుపు సంఘాల సభ్యులకు రూ.8.06కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామని ఛైర్మన్ బాలమురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అభివృద్ధి అధికారి సాయికుమార్, కమిషనర్ రవీంద్ర, వైస్ ఛైర్మన్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం



రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈవో

రాచర్ల, జనవరి 27 : భారత రాజ్యాంగం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ఎంఈవో గిరిధరశర్మ అన్నారు. మండలంలోని జన్మభూమి కార్యాలయంలో శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో గిరిధరశర్మ మాట్లాడుతూ రాజ్యాంగంపై అవగాహన ఉంటే ప్రజలకు ప్రాథమిక హక్కుల గురించి తెలుసుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో జేవీవీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు స్వరూపారెడ్డి, మండ్ల శ్రీనివాసులు, స్పందన ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పేర్ల సుధీర్‌కుమార్‌రెడ్డి, యూటీఎఫ్ కార్యదర్శి రమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మూలనపడ్డ ఆర్‌వో ప్లాంట్

- ఏడు నెలలుగా రోగుల అవస్థలు



అలంకారప్రాయంగా ఉన్న ఆర్‌వో ప్లాంట్

ఎర్రగొండపాలెం, జనవరి 27 : ఎర్రగొండపాలెం ప్రాంతీయ వైద్యశాలకు వచ్చే ప్రజలకు, రోగులకు శుద్ధ జలం అందించి దప్పిక తీర్చాల్సిన ఆర్వోప్లాంట్ ఏడు నెలలుగా మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో నిత్యం వైద్యశాలకు వచ్చే రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వైద్యం కోసం చుట్టు పక్కల గ్రామాల నుంచి 200 నుంచి 300 మంది అవుట్ పేషేంట్లు వస్తున్నారు. వారికి సహాయకులు 50 మందికి పైగా వైద్యశాలకు వచ్చి వెళుతుంటారు. వైద్యశాలలో 30 మంది వరకు కాన్పుల కోసం వచ్చిన మహిళా ఇన్‌పేషెంట్లు ఉంటున్నారు. అయితే ఆర్వో ప్లాంట్ పనిచేయక పోవడంతో వైద్యశాలకు వచ్చే రోగులు సైతం ఫ్లోరిన్ నీటితో గొంతు తడుపుకుంటున్నారు. వైద్యశాలకు వచ్చే ప్రజలకు తాగునీటి అవసరం ఎక్కువగా ఉన్నందున ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

టీడీపీతోనే బీసీలకు న్యాయం : బాలాజీ





ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ నాయకులు, మాట్లాడుతున్న నూకసాని బాలాజీ, పక్కన ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, జనవరి 27: టీడీపీతోనే బీసీలకు న్యాయం జరిగిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ అన్నారు. దోర్నాలలో జరిగిన జయహో బీసీ గర్జన కార్యక్రమం శనివారం అట్టహాసంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి బాలాజీతో పాటు ఎర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, రాష్ట్రకార్యదర్శి కొండేపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు నంది కనుమ బ్రహ్మయ్య, రాష్ట్ర వాల్మీకి సమితి సభ్యులు నల్లబో తుల రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక విద్యుత్ సబ్‌స్టేషను నుంచి టీడీపీ- జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నటరాజ్ కూడలి మీదుగా శివసదన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో నూకసాని బాలాజీ మాట్లాడారు. దివంగత ఎన్‌టీఆర్ టీడీపీని స్థాపించి బీసీలకు పెద్దపీట వేశారన్నారు. అదే ఆశయంతో చంద్రబాబు నాయుడు కూడా బీసీలకు ప్రోత్సాహం అందించారన్నారు. ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్ని రద్దు చేయడంతో పాటు రిజర్వేషన్లలో కోతలు పెట్టారని, పేరుకు కార్పోరేషనంటూ మొండి చేయి చూపించాడని విమర్శించారు. బీసీలంతా ఐక్యంగా టీడీపీ-జనసేనను బలపరిచి అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

మోసపూరిత ప్రచారం నిలవదు

ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వైసీపీ ఆది నుంచీ మోసపూరిత ప్రచారంతో ముందుకు సాగుతోందని, ఆ ప్రచారాన్ని ప్రజలు ఎంతో కాలం విశ్వసించరన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తిపై వైసీపీ ప్రచారాన్ని ఎండగట్టారు. రెండు సొరంగాలు పూర్తయినంత మాత్రాన కృష్ణా జలాలను ఎలా అందిస్తారని ప్రశ్నించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని అవకాశం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏర్వ మల్లికార్జున రెడ్డి, షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, షేక్ సమ్మద్ భాష, దేసు నాగేంద్రబాబు, చంటి, చల్లా వెంకటేశ్వర్లు, కే శ్రీనివాసులు, షేక్ ఇస్మాయల్, భాష, ఎలకపాటి చెంచయ్య, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, నాగెళ్ల సత్యనారాయణ, ఆర్ సుబ్బరత్నం పాల్గొన్నారు.

రాచర్ల : బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. రాచర్ల మండలంలోని చోళ్లవీడు పంచాయతీ పరిధిలోని అక్కపల్లె గ్రామంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి హాజరయ్యారు. టీడీపీ నాయకులు చక్రియాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. బీసీలకు టీడీపీ అమలుజేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. వైసీపీ హాయాంలో పేదలు మరింత పేదలుగా మారుతున్నారన్నారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందని, చీప్ లిక్కర్‌తో పేదలు మరణిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పదవాడి రక్తంతోనే ప్రభుత్వం నడుపుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేసి టీడీపీకి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె.యోగానంద్, గిద్దలూరు జడ్పీటీసీ సభ్యుడు బి.మధుసూదన్‌యాదవ్, పుల్లలచెరువు ఎంపీటీసీ సభ్యుడు జెట్టి వెంకటేశ్వర్లు, నల్లబోతుల శ్రీనివాసులు, యామా సంజీవయ్య, అంబవరపు శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ఎంపీపీ షేక్ నాయబ్‌రసూల్, గుడిమెట్ట, యడవల్లి సర్పంచులు రెడ్డి కాశిరెడ్డి, భవనం పుల్లారెడ్డి, నల్లబోతుల రమాదేవి, షేక్ ఖాదర్‌భాషా, సనావుల్లాఖాన్, బత్తిని రాజశేఖర్, రామక్రిష్ణ, అల్లావలి, దప్పిలి కాశిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి, ఆకవీడు వైస్‌సర్పంచ్ నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టు వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తాం

టీడీపీ, జనసేన ఇన్‌చార్జ్‌లు నారాయణరెడ్డి, ఇమ్మడి కాశీనాథ్‌లు



మాట్లాడుతున్న నారాయణరెడ్డి, కాశీనాథ్‌లు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 27: పశ్చిమ ప్రకాశం వరప్రదాయని వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడంలో ప్రభుత్వ వైఫల్యాలను పాదయాత్రలో తెలియజేస్తామని, టీడీపీ, జనసేన నియోజకవర్గ నాయకులు కందుల నారాయణరెడ్డి, ఇమ్మడి శెట్టి కాశీనాథ్‌లు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు, మార్కాపురం ప్రత్యేక జిల్లా కోసం జనసేన ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ రేపటి నుంచి నిర్వహించనున్న పాదయాత్రపై జనసేన కార్యాలయంలో ఉమ్మడి కార్యాచరణ, సమీక్ష శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెలిగొండ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేస్తోందన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయాలని, నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజ్ వెంటనే ఇవ్వాలని మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్‌లతో పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. టీడీపీ-జనసేన కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, 41 గ్రామాలు 140 కి.మీ పది రోజులపాటు పాదయాత్ర ఉంటుంద న్నారు. కార్యక్రమంలో టీడీపీ-జనసేన నాయకులు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి సర్వే పనులు మొదలు

- ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి చొరవ

గిద్దలూరు టౌన్, జనవరి 27 : గతి శక్తి పథకం కింద నూరుశాతం ఖర్చుతో రాచర్ల రైల్వేగేటు వద్ద ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి సర్వే పనులను రైల్వే అధికారులు చేపట్టారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి ఇటీవల రైల్వే బోర్డు ఛైర్మన్‌ను కలిసి గిద్దలూరు రైల్వే ఓవర్‌బ్రిడ్జి ఆవశ్యకతను వివరించారు. దీంతో స్పందించిన రైల్వేబోర్డు ఛైర్మన్ గుంటూరులోని దక్షిణ మధ్య రైల్వే గతిశక్తి డిప్యూటి చీఫ్ ఇంజనీర్‌ను ఓవర్‌బ్రిడ్జి అంశంపై చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో రైల్వే అధికారులు రాచర్ల రైల్వేగేటు వద్ద ఓవర్‌బ్రిడ్జి, సర్వీస్ రోడ్లు గతిశక్తి పథకం కింద చేపట్టేందుకు నిర్ణయించారు. దీని కోసం డిజైన్‌ను కూడా రూపకల్పన చేయించామని, రైల్వేగేటుకు ఇరువైపులా కావలసిన భూసేకరణ, తదితర అంశాలను పరిశీలించాల్సిందిగా, రైల్వే అధికారులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి త్వరితగతిన నిర్మించేందుకు గిద్దలూరు మున్సిపాలిటీ, రెవెన్యూ, రోడ్డు భవనాల శాఖ అధికారులను కోరినట్లు ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

గుండ్లమోటు ప్రాజెక్టు పరిశీలన



ప్రాజెక్టును పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

గిద్దలూరు, జనవరి 27 : మండలంలోని గుండ్లమోటు ప్రాజెక్టును కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్‌రెడ్డి, బీజేపీ నాయకులు సందర్శించారు. గుండ్లమోటు ప్రాజెక్టును గాజులపల్లి సమీపంలోని తెలుగుగంగ కెనాల్‌కు కలుపడం ద్వారా 14 గ్రామాలకు సాగు, తాగునీటి ఇబ్బందులు తొలగుతాయన్నారు. గిద్దలూరు ప్రాంతంలో భూగర్భజలాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు తూముల నుంచి నీరు వృథాగా పోతున్నందున పూర్తిస్థాయిలో మరమ్మతు చేయాలన్నారు. అనంతరం ఇరిగేషన్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రూరల్ అధ్యక్షులు కె.తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ కిసాన్‌మోర్చ అధ్యక్షులు శీలం అంకిరెడ్డి, ఎస్సీ మోర్చ కార్యదర్శి పుల్లయ్య, ఓబీసీ మోర్చ కార్యదర్శి బాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధన కోసం వైకేపీ వీవోఏల ఆందోళన



ఆందోళన చేస్తున్న వీవోఏలు

మార్కాపురం రూరల్ జనవరి 27: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద శనివారం డీఆర్‌డీఏ పరిధిలోని వైకేపీ వీవోఏలు ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తోట చందనను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీవోఏలు మాట్లాడుతూ ఈ నెల 30, 31 తేదీలలో విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి వీవోఏల ధర్నా, వంట-వార్పు కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. వీవోఏలు మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యూలర్ రద్దు చేయాలని కోరారు. హెచ్‌ఆర్ పాలసీని అమలు చేసి గ్రూప్ ఇన్సూరెన్స్‌ను వర్తింపజేయాలని కోరారు. వీటితో పాటు వివోఏల సంఘం చేసిన పది డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ నాయకులు డీకేఎం రఫీ, రూబెన్, వీవోఏలు రంజాన్ బి.కాశింబి, జ్యోతి, సరళ, దివ్యలతో పాటు మండలంలోని వివిధ గ్రామ సంఘాల వీవోఏలు పాల్గొన్నారు.

తృతీయ బహుమతి

గిద్దలూరు, జనవరి 27 : సాహిత్య డాట్ కామ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల్లో గిద్దలూరు ఎల్‌ఐసీ కార్యాలయంలో ఏవోగా పని చేస్తున్న నామని సుజనదేవి రాసిన 'రెప్పచాటు ఉప్పెన' కథకు తృతీయ బహుమతి లభించింది. భద్రాచలంలో భద్రాది ఈవో రమాదేవి, సాహిత్య డాట్ కామ్ వ్యవస్థాపక అధ్యక్షులు రుషి తదితరులు సుజనదేవికి నగదు బహుమతి అందచేసి సత్కరించారు. ఉపాధ్యాయ మాసపత్రిక ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి కథల పోటీల్లో సైతం సుజనదేవి రచించిన 'గుండె గుడి' కథకు ద్వితీయ బహుమతి, తెలుగుజ్యోతి, తెలుగు తల్లి కెనడా నుంచి నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కథల పోటీల్లో 'శిశిరంలో వసంతం' అనే కథకు తృతీయ బహుమతి లభించినట్లు సుజనదేవి పేర్కొన్నారు.

నేడు బహుజన ఆత్మీయ సమ్మేళనం

గిద్దలూరు, జనవరి 27 : పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే పార్కులో ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు బహుజన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు సమావేశానికి హాజరుకావాలని కోరారు. ఆ సంఘం నేతలు కంచర్ల కోటయ్యగౌడ్, గోన హెరాల్డ్, మహబూబ్‌భాషా, రామ్‌నాయక్ తదితరులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఒంగోలుకు తరలిన కాంగ్రెస్ నాయకులు



షర్మిల సభకు బయలుదేరుతున్న కాంగ్రెస్ నాయకులు

గిద్దలూరు, జనవరి 27 : పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించి తొలిసారి ఒంగోలు వస్తున్న వై.ఎస్.షర్మిల సభకు హాజరయ్యేందుకు గిద్దలూరు నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లాయి. పీసీసీ ప్రధాన కార్యదర్శి పగడాల రంగస్వామి, కాంగ్రెస్ నాయకులు పోతంశెట్టి తిరుపాలయ్య, జానకి రంగనాయకులు, షేక్ జమాల్, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు తమ అనుచరులతో ఒంగోలు వెళ్లారు. సభలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పగడాల రంగస్వామి నాగలిని షర్మిలకు అందచేశారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం సుధాకర్‌బాబు

తర్లుపాడు, జనవరి 27: తర్లుపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు' బిగ్ హెల్ప్ ఫర్ సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో 16మంది పేద విద్యార్థులకు హెచ్‌ఎం ఎం.సుధాకర్‌బాబు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. కార్యక్రమంలో బిగ్ హెల్ప్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గోను శ్రీనివాసులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఆనంద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరాలి

- వికసిత్ సంకల్పయాత్రలో బీజేపీ నాయకులు



కేంద్ర ప్రభుత్వ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 27: ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరేందుకు అధికారులు చొరవ చూపాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.శ్రీనివాస్ అన్నారు. స్థానిక నాయుడు వీధిలో శనివారం వికసిత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఉజ్వల పథకం కింద మంజూరైన గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాహుల్, ఎంఈవో నాయక్, హౌసింగ్ ఏఈ చంద్ పాల్గొన్నారు.

హామీలను మరిచిన పాలకులు

దర్శి, జనవరి 27 : దర్శి నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పాలకులు మరచిపోయారని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు గరికపాటి వెంకట్ శనివారం ప్రకటనలో విమర్శించారు. ప్రజలకు తాగునీరు సక్రమంగా అందక ఎంతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో గత ప్రభుత్వంలో చేపట్టిన డ్రైవింగ్ శిక్షణ పరిశోధన కేంద్రం వైసీపీ పాలకుల అసమర్థత వలన మధ్యలో నిలచిపోయిందన్నారు. రైతుల ప్రయోజనాల కోసం ఆరంభించిన కోల్డ్‌స్టోరేజీ నిర్మాణం పనాదుల్లోనే ఆగిపోయిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా మారాయని వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీసం మరమ్మతులకు సైతం నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్శిలో ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని ఎన్నో ఏళ్లుగా పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధికి జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కృషి చేస్తుందని వివరించారు.

250 మందికి వైద్య పరీక్షలు

ముండ్లమూరు, జనవరి 27 : మండలంలోని పోలవరం ఎస్సీ కాలనీలో శనివారం మారెళ్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మధు శంకర్ 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పది మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీ శంకరరావు, పంచాయతీ కార్యదర్శి మౌలాలి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఈసారైనా అక్రమాల నిగ్గుతేలేనా ..?

» పల్లెవనం పనుల పై తాజాగా విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు

దర్శి, జనవరి 27 : దర్శి పల్లెవనం పార్క్ పనుల నిర్వహణలో జరిగిన అవినీతి అక్రమాలు ఈ సారైనా నిగ్గుతేలుస్తారా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిధులు డ్రా చేసి గడువుదాటిన తర్వాత అరకొరగా పనులు పూర్తి చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై గత ఆరు నెలలుగా వివిధ స్థాయి అధికారులు విచారణ చేస్తునే ఉన్నారు. అయినప్పటికీ నిజాలు నిగ్గు తేలలేదు. దర్శి పల్లెవనం పార్క్ అభివృద్ధి పనుల కోసం గత ఏడాది ఫిబ్రవరిలో రూ.40 లక్షల నిధులు విడుదల అయ్యాయి. ఆ నిధులను గత ఏడాది మార్చిలోపు పనులు పూర్తి చేయాల్సి ఉండగా అటవీశాఖ అధికారులు ఎలాంటి పనులు చేయకుండానే గత మార్చి ఆఖరులో నిధులు డ్రా చేశారు. సిబ్బందికి తెలియకుండా నిధులు గోల్‌మాల్ జరిగిన విషయం రెండు నెలల తర్వాత బయటపడింది. స్థానిక ఫారెస్టు బీట్ ఆఫీసర్ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇరువురు డీఎఫ్‌వోలు పల్లెవనం పార్క్‌ను పరిశీలించి నిధులు గోల్‌మాల్ విషయాన్ని పరిశీలన చేశారు. ఆ తర్వాత వారు పట్టించుకోలేదు. మూడు నెలల క్రితం గుంటూరుకు చెందిన స్క్వాడ్ డీఎఫ్‌వో పార్క్‌లో జరిగిన పనులను పరిశీలించి, రికార్డులు తనిఖీ చేసి వెళ్లారు. స్క్వాడ్ అధికారుల పరిశీలనతో అక్రమాలు వెలుగులోకి వస్తామని అందరూ భావించారు. ఆ తర్వాత ఏం జరిగిందో కానీ విచారణ ముందుకు జరగలేదు. ఫిర్యాదు చేసిన స్థానిక అధికారులపై సర్దుబాటు చేసుకోవాలని కొంత మంది ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. బీట్ ఆఫీసర్ నిజాలు నిగ్గు తేల్చాలని పట్టుబట్టి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో గుంటూరు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎఫ్‌వో రవిశంకర్‌శర్మ రెండు రోజుల పల్లెవనం పార్క్‌ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. అధికారుల వద్ద సమాచారం తీసుకెళ్లారు. మరో సారి ఆయన విచారణ చేసి పూర్తి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. దీంతో అక్రమాలకు పాల్పడిన వారిలో అలజడి మొదలైంది. ఎలాగైనా ఈ ఘటన నుంచి బయటపడాలనే ఉద్దేశంతో వారివంతు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎఫ్‌వో రవిశంకర్‌శర్మ అన్ని విషయాలను నిశితంగా పరిశీలిస్తూ నిజాలను నిగ్గు తేల్చేందుకు ప్రయత్నిస్తున్నారు. విచారణలో అక్రమాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు భావిస్తున్నారు. అటవీశాఖ నిధులు గోల్‌మాల్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



దర్శి పల్లెవనం పార్క్

నేడు శ్యామల ఫౌండేషన్ టాలెంట్ టెస్ట్



కనిగిరి, జనవరి 27: శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ మెగా టాలెంట్ టెస్ట్ ఆదివారం కేటీఆర్ టెక్నో స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ నాయకులు శ్యామల కాశిరెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. కనిగిరి ప్రాంతానికి చెందిన విద్యార్థినీవిద్యార్థులు విద్యారంగంలో రాణించేలా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు ఏటా మెగా టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టెస్టులో దాదాపు 600 మంది పాల్గొంటున్నారని, అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 5గురికి ఆకర్షణీయమైన బహుమతులను అందచేస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు. మొదటి ర్యాంక్ సాధించిన వారికి రూ.15 వేలు, రెండవ ర్యాంక్‌కు రూ.12వేలు, మూడవ రూ.10వేలు, నాల్గవ రూ.7వేలు, ఐదవ రూ.5వేలు అందచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా టాలెంట్ టెస్టులో పాల్గొన్నవారికి పెన్ను, ప్యాడ్, బ్యాగును అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. భోజనవసతి కల్పించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ముండ్లమూరు, జనవరి 27 : మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన జక్కుల వెంకటేశ్వర్లు(60) అనే వృద్ధుడు శనివారం గుంటూరు సమీపంలో ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. వివరాల్లోకి వెళితే జక్కుల వెంకటేశ్వర్లు ఈనెల 16న శంకరాపురం నుంచి నూజెండ్లపల్లి వైపు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా గ్రామం దాటిన కొంత సేపటికే ఎన్ఎపీ పైపు లైన్ లీకు కావడంతో గుంట తీసి అలాగే వదిలేశారు. అది గమనించని వెంకటేశ్వర్లు గుంటలో పడి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించగా శనివారం మృతి చెందారు. ముండ్లమూరు పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిర్వహించి మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

చిత్రలేఖనంలో ప్రథమ స్థానంలో అశ్విని

కురిచేడు, జనవరి 27 : మండలంలోని బోధనంపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వేమా అశ్విని చిత్రలేఖనంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే పాపారావు తెలిపారు. పాఠశాలలో ఎస్ఎస్ ఉపాధ్యాయులు ఎన్ఆర్‌వీ ప్రసాదరావు మార్గదర్శకంలో విద్యార్థిని అశ్విని ఇన్నోవేటివ్ ఇండియా వీరగాథ విభాగంలో చిత్రలేఖనంలో ప్రథమ స్థానం సాధించినట్లు చెప్పారు. రిపబ్లిక్ డే రోజున కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రశంశాపత్రాన్ని అశ్వనికి అందజేశారు. విద్యార్థినిని హెచ్ఎం పాపారావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యా కమిటీ సభ్యులు అభినందించారు.

జాతీయస్థాయికి దిరిశవంచ విద్యార్థిని

కనిగిరి, జనవరి 27: జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మండలంలోని దిరిశవంచ ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని ఎంపికైనట్లు హైస్కూల్ పీడీ ఎన్ జ్యోతిబాబు శనివారం తెలిపారు. గత ఏడాది నవంబర్ 18, 19, 20 తేదీల్లో గుంటూరు జిల్లా కాకానిలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 బాలికల సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఆ పోటీల్లో ప్రతిభ కనబరచిన దిరిశవంచ హైస్కూల్ విద్యార్థిని కే ప్రసన్న ఎంపికైంది. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రసన్న పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఎన్నికల్లో బూత్ ఇన్‌చార్జిలే కీలకం


మాట్లాడుతున్న పువ్వాడి

పామూరు, జనవరి 27 : వచ్చే ఎన్నికల్లో బూత్ కమిటీ ఇన్‌చార్జిలే కీలకమని టీ డీపీ మండల కమిటీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. శేష మహల్ ప్రాంగణంలో టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమ శిక్షకులుగా లక్ష్మీరామయ్య, సుబ్బు, హరికృష్ణ వ్యవహరించారు. సోషల్ మీడియా యాప్‌ల వినియోగంపై తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బూ త్ కమిటీ ఇన్‌చార్జిలు ప్రతి 60 ఓట్లకు ఒక కుటుంబ సాధికారక రథసారథులను నియమించుకోవాలని సూచించారు. ఓటర్ జాబితాను క్షుణ్ణంగా అధ్యయనం చే యాలన్నారు. ప్రతి ఓటును జాగ్రత్తగా పోల్ చేయించి ఉగ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షు డు ఏలూరి వెంకటేశ్వర్లు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు హుసేన్‌రావుయాదవ్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ఆర్ రఫీ, షేక్ ఖాజారహంతుల్లా, ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, పువ్వాడి రామారావు, తడికమళ్ల సుబ్బారావు, పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు, ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్‌బాష, పందిటి హరీష్, ఇర్రికోటిరెడ్డి, తెలుగు మహిళలు సుబ్బమ్మ, రమణమ్మ, నాగమణి పాల్గొన్నారు.

వెలిగండ్ల : టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముత్తిరెడి వెంకటరెడ్డి ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. పొలిటికల్ కో ఆర్డినేటర్ బుర్ర రాఘవేంద్ర మాట్లాడారు. అరాచకవాది జగన్ రెడ్డి పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించేలా శ్రేణులు శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

శ్రేణులంతా అప్రమత్తంగా ఉండాలి

పీసీపల్లి : సార్వత్రిక ఎన్నికలు ముగిసేంతవరకు టీడీపీ శ్రేణులందరూ అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ ఇంటిగ్రేటెడ్ శిక్షకులు రామారావు, శ్రీహరి, నాగరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండలపా ర్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య అధ్యక్షతన బూత్‌లెవల్, యూనిట్‌లెవల్ ఇన్‌చార్జిలకు శనివారం ఇంటిగ్రేటెడ్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులకు శిక్షకులు ఓటర్ల చేర్పులు, ఓట్లు పరిశీలన, బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ ఇచ్చేందుకు వ చ్చిన టీడీపీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో ఇన్‌చార్జిలు ఓటర్లజాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఆ జాబితాలో స్థానికంగా లేనివారి ఓట్లు చేర్చి ఉన్నా టీడీపీ మద్దతుదార్ల ఓట్లు తొలగించి ఉన్నా గుర్తించిన వెంటనే పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌కు తెలియజేయడంతో పాటు సంబంధిత ఏఈఆర్వోల కు ఫిర్యాదు చేయాలన్నారు. టీడీపీ ప్రకటించి న మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్‌సిక్స్ పథకాలను ప్రతిఇంటిలోనూ ఓటర్లకు తెలియజేసేలా గృహసారథులు పనిచేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు దరఖాస్తు చే యించేలా బూత్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు పనిచేయాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణచట్టం, ప్రతి కుటుంబానికి ఏడాదికి 3గ్యాస్‌సిలిండర్లు, మహిళకు ఉచిత బస్సుప్రయాణం, ప్రతి ఆడబిడ్డకు నెల కు రూ.1500, తల్లికి వందనం పేరుతో రూ. 15000 అందజేస్తారని వారు వివరించారు. పథకాలన్నీ ఓటర్లకు తెలిసేలా టీడీపీ శ్రేణులు ప్రతిగృహాన్ని సందర్శించి ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సర్పంచ్‌లు, బూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, టీ డీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ పెండింగ్ బిల్లుల వసూళ్లకు డ్రైవ్

ముండ్లమూరు, జనవరి 27 : మండలంలో పేరుకు పోయిన విద్యుత్ బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని దర్శి డివిజన్ విద్యుత్ ఏడీఈ కే పిచ్చయ్య అన్నారు. ఆయన శనివారం స్థానిక సబ్ స్టేషన్‌లో సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1.30 కోట్ల మేర బకాయిలు పేరుకు పోయాయన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ కల్లా 50 శాతం వసూలు చేయాలన్నారు. సిబ్బంది ప్రతి రోజు రెండు గ్రామాలకు వెళ్లి వసూలు చేయాలన్నారు. ఎక్కువ భాగం ప్రభుత్వ కార్యాలయాలు, తహసీల్దార్, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, మారెళ్ల ఆరోగ్య కేంద్రంలలో పెండింగ్ బకాయిలు ఉన్నాయన్నారు. వ్యవసాయ కనెక్షన్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు నెల రోజుల్లోపే ట్రాన్స్‌ఫార్మర్‌లను మంజూరు చేస్తామన్నారు. ప్రధానంగా విధిలావస్థకు చేరిన స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. లోవోల్టేటీ సమస్య ఉన్న గ్రామాల్లో అదనంగా ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో లైన్ ఇన్‌స్పెక్టర్ సాంబయ్య, లైన్‌మన్ ఆంజనేయులు, నాయక్, మస్తాన్ ఉన్నారు.

ఉత్తమ ఏవోకు సన్మానం

తాళ్లూరు, జనవరి 27 : గణతంత్రదినోత్స వం సందర్భంగా ఉ త్తమ వ్యవసాయాధికారి అవార్డును అందుకున్న బీ ప్రసాదరావు ను ఎరువుల దుకాణా ల డీలర్లు, సచివాలయ వీ ఏఏలు శనివారం ఘనంగా సత్కరించా రు. ఆర్‌బీకేలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఏవో నిరంతం రైతుల కు అందుబాటులో ఉం టూ వారి అభ్యున్నతికి కృషి చేశారని, ఏవో చేసిన సేవలకు గుర్తింపుగా సేవా పథకం ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంత రం సన్మానించారు. అనంతరం ప్రసాదరావును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల ఎరువుల డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు జాష్టి వెంకట్రావు, నాగార్జునరెడ్డి, హనుమారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుబ్బారావు, గురునాథం, సీతారామయ్య ఏఈవో నాగరాజు, వీఏఏలు పాల్గొన్నారు.



మద్యం పట్టివేత

దొనకొండ, జనవరి 27 : మండలంలోని మల్లంపేట గ్రామంలో మద్యంను అక్రమంగా కల్గిఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ఎం సైదుబాబు తెలిపారు. సమాచారం మేరకు మల్లంపేట గ్రామంలో అక్రమ మద్యం విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేయగా ఒక వ్యక్తి వద్ద 48 మద్యం బాటిల్స్ గుర్తించి ఆ వ్యక్తిని, మద్యం బాటిల్స్‌ను అదుపులోకి తీసుకోకున్నట్లు చెప్పారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామని ఎస్ఐ తెలిపారు.

టీడీపీ విజయానికి సైనికుల్లా పాటుపడాలి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర


మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను సన్మానిస్తున్న బెంగళూరు టీడీపీ బృందం

కనిగిరి, జనవరి 27: టీడీపీ విజయానికి సైనికుల్లా పాటుపడాలని మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లోని డాక్టర్ ఉగ్ర క్యాంపు కార్యాలయంలో బెంగళూరు ప్రాంతానికి చెందిన టీడీపీ ఫోరం బృందం డాక్టర్ ఉగ్రని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో కనిగిరి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. తిరిగి ప్రజలు ఆశీర్వదిస్తే కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ముఖ్యంగా కనిగిరి ప్రాంతం నుంచి వలసన నివారణ కోసం నిమ్జ్ ప్రాజెక్టును తీసుకు వచ్చిన వి ష యం గుర్తు చేశారు. తిరిగి టీడీపీ అధికారంలోకి వస్తే నిమ్జ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. తాను సంకల్పంగా భావిస్తున్న 5 అభివృద్ధి ప్రణాళిక గ్యారెంటీలను సాధిస్తానన్నారు. వలస వెళ్లిన కనిగిరి ప్రాంతానికి చెందిన వారిని కలుస్తూ పార్టీ కార్యక్రమాలను, మేనిఫెస్టో గురించి అవగాహన కల్గించాలన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో బెంగళూరు టీడీపీ ఫోరం చేపట్టిన కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడంతోపాటు కార్యక్రమం విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం బెంగళూరు టీడీపీ ఫోరం బృందం ఉగ్రని సన్మానించి టీడీపీ జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా బృందం సభ్యులు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా ప్రణాళికలు

పామూరు : రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, గ్రామ టీడీపీ నాయకులు, శ్రేణులు అందుకు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర నరశింహారెడ్డి సూచించారు. మాలకొండలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శనివారం పూజలు చేసిన అనంతరం ఉగ్ర కనిగిరికి తిరుగు ప్రయాణంలో మండలంలోని బొట్లగూడూరులోని టీడీపీ నాయకులు కోటపాటి జనార్దన్‌రావు నివాసంలో శ్రేణులతో కాసేపు ముచ్చటించారు. జగన్‌రెడ్డి పాలనతో విసుకు చెం దిన పలువురు వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరేందుకు ముందుకొస్తున్నారన్నారు. వారందరినీ కలుపుకొని ప్రజల కోసం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట చిన వెంకటేశ్వర్లు, అడుసుమల్లి నరసింహారావు, దేవరపు మాల్యాద్రిచౌదరి, కోటపాటి వెంకటేశ్వర్లు, పొన్నగంటి రోశయ్య, నరసింహారావు, రాజు పాల్గొన్నారు.


స్వచ్ఛందంగా వీధిలైట్లను ఏర్పాటు చేసుకుంటున్న ప్రజలు

పాలకులు పట్టించుకోలేదు... ప్రజలే కదిలారు

దొనకొండలో వీధిలైట్లను ఏర్పాటు చేసుకున్న స్థానికులు

దొనకొండ, జనవరి 27 : వీధిలైట్లు ఏర్పాటు చేయండి సారూ అంటూ పంచాయతీ పాలకులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసి, వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోవడం లేదు. దీంతో విసుగెత్తిన దొనకొండ పంచాయతీలోని బ్రహ్మారావుపేటకు చెందిన ప్రజలు శనివారం స్వచ్ఛందంగా వీధిలైట్లను ఏర్పాటు చేసుకున్నారు. బ్రహ్మారావుపేటలో కొద్దినెలలుగా వీధిలైట్లు వెలగడం లేదు. రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకుల చుట్టూ తిరిగి విసుగెత్తిన నేపథ్యంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు పులిమి రమణాయాదవ్, మండల కోప్షన్‌సభ్యుడు షేక్ గఫార్, ఎంపీటీసీ సభ్యుడు గుంటూ అమ్మాజీ, అజయ్, పంచాయతీ మాజీ సభ్యుడు పులిమి శ్రీరాములు, అమీర్, జాకబ్, వాహిద్, ప్రసాద్ తదితరుల ఆర్థిక సహాయంతో వీధిలైట్లను ఏర్పాటు చేసుకున్నారు. దాతలకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ కార్యదర్శి కృష్ణమూర్తిని వివరణ కోరగా స్తంభాలకు వీధిలైట్ల ఏర్పాటుకు క్లాంపులు, పైపులు స్టాకు లేదు. రాగానే వీధిలైట్లను ఏర్పాటు చేస్తామన్నారు.

వికసిత్ భారత్‌తో పేదలకు పథకాలు

కనిగిరి, జనవరి 27: కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన బలహీన వర్గాల ప్రజలకు చేరువ చేయటమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. స్థానిక గార్లపేట బస్టాండు సెంటర్‌లో శనివారం గ్యాస్ సిలిండర్, స్టవ్‌లను లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం కమిషనర్, చైర్మన్ గఫార్‌తో కలసి ప్రధాని ఆయుష్మాన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్లు దేవరాజ్, లింకన్, నాయకులు పులి శ్రీను, బీజేపి నాయకులు శ్రీనివాసులురెడ్డి, మెప్మా సీఎంవో కే రఘు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

కనిగిరి, జనవరి 27: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం మూడవరోజు వివిధ ఆటల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో పురుషుల విభాగంలో 5అంశాల్లో ఐదు మ్యాచ్‌లు, మహిళలు విభాగంలో 5 మ్యాచ్‌లు జరిగినట్లు నియోజకవర్గ కోఆర్డినేటర్ బీ కాశీ విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ క్రీడలను మున్సిపల్ చైర్మన్ గఫార్, కమిషనర్ నారాయణరావు, ఎంపీడీవో మల్లికార్జునరావు ప్రారంభించారు.


తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు

సానుభూతిపరుల ఓట్ల నమోదుపై అలసత్వం

తహసీల్దార్‌కు టీడీపీ నాయకుల వినతి

వెలిగండ్ల, జనవరి 27 : టీడీపీ సానుభూతిపరుల ఓట్లు నమోదుపై తాసత్వం తగదని మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి అన్నారు మండలంలోని ఇమ్మడి చెరువు, మోటుపల్లి,పంచాయతీల్లో అర్హులైన టీడీపీ ఓట్లు అన్లైన్లో అప్లై చేసిన అన్ని అర్హత ఉన్నా సుమారు 40 ఓట్లు లిస్ట్‌లో నమోదు కాకపోవడంతో టీడీపీ నాయకులు శనివారం తాహసీల్దార్ వాసు ను కలిసి ఫిర్యాదు చేశారు వెంటనే వెరిఫై చేసి అర్హులైన వారిని ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయాలని కోరారు మండలంలో ఇదేవిధంగా కొన్ని పంచాయతీల్లో సమస్యలు ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యస్సీ సెల్ అధికార ప్రతినిధి సలోమన్ రాజు, ఆవుల మాలకోండారెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, గుంటక జయరామిరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉదయగిరి నియోజకవర్గంలో దొడ్డా ప్రచారం

కనిగిరి, జనవరి 27 : టీడీపీ అధినేత నారా చంద్రబాబు రా కదిలి రా కార్యక్రమం ఉదయగిరి నియోజకవర్గంలో ఆదివారం జరుగనుంది. కనిగిరి నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డిని ఆ కార్యక్రమ పరిశీలన, శ్రేణులను సమాయత్తం చేసే బాధ్యను అధిష్టానం అప్పగించింది. దీంతో దొడ్డా వెంకటసుబ్బారెడ్డి ఆ నియోజకవర్గంలోని సీతారాంపురం మండలంలో ఇంటింటి ప్రచారంతో కార్యక్రమ విజయవంతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు అక్కడి ఇన్‌చార్జి బొల్లినేని రామారావు, జడ్పీటీసీ సభ్యులు జ్యోతి, సర్పంచ్‌లు, కన్వీనర్‌లు ఉన్నారు.

కేన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

ముండ్లమూరు, జనవరి 27 : మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన ముతుకూరి సత్యనారాయణ ప్రసాదు అనే యువకుడు కేన్సర్‌బారినపడి హైద రాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పేద కుటుంబం కావడంతో శంకరాపురం గ్రామానికి చెందిన అద్దంకి శ్రీ చైతన్య కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న మేడికొండ శ్రీనివాసరావు, సిబ్బంది రూ.22వేల ఆర్థిక సాయాన్ని సత్యనారాయణ ప్రసాద్ తండ్రికి శనివారం అందజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్వరగా కోలుకొని సాధారణ జీవితం గడపాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్


కరపత్రాలను పంపిణీ చేస్తున్న అడుసుమల్లి

పామూరు, జనవరి 27 : వైసీపీ పాలనలో సర్వనాశనం అయిన ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా వస్తేనే సాధ్యమని టీడీపీ ఏరియా కోఆర్డినేటర్, అచ్చమాంబ దేవస్థానం చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు. మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ అప్పమాంబపురం గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించా రు. జగన్ సైకో పాలనలో విసిగిన ప్రజలు ఎన్నికల్లో ఇంటికి పంపించే తరుణం ఆశన్నమైందన్నారు. అభివృద్ధి, సంక్షేమం పేరుతో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్ర వనరులను దోపిడీ చేశారని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిని పోలీసులతో దాడులు చేయిస్తూ భయోత్పాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. విధ్వంస పాలనతో రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ ుఖ్య వ ం త్రిగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా ఉగ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందచేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మన్నే పాపయ్య, చుంచు మాల్యాద్రి, బొమ్మినేని వెంకటేశ్వర్లు, అడుసుమల్లి సురేష్, అల్లూరి మాల్యాద్రి, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.





టోకెన్ ఉంటే.. నో స్టాప్!

ఈ మధ్య కాలంలో వచ్చిన మాంచి మాస్ సినిమాలో ఓ సీన్ గుర్తుందా... సరుకు రవాణా చేసే కంటెయినర్‌ను ఆపడానికి అంతా భయపడి పోతుంటారు... దానిపై ఉన్న సీల్‌ను చూసి వణికిపోతారు. గుర్తొచ్చింది కదూ.. అదే తరహా ఉమ్మడి జిల్లాలో దందా సాగుతోంది. అధికార పార్టీ నేతలకు కప్పం కడితే చాలన్నట్లుగా గ్రానైట్ అక్రమ రవాణా సాగుతోంది. ఆ సినిమాలో సీల్ మాదిరిగానే ఇక్కడ టోకెన్ సిస్టం నడుస్తోంది. టోకెన్ ఉన్న లారీని ఎక్కడా ఎవరూ ఆపరు. ఎవ రైనా ఆపితే తామే చూసుకుంటామని గ్రానైట్ అక్రమ రవాణా ముఠా భరోసా ఇస్తుందని చెబుతున్నారు. ఎక్కడైనా ఏ అధికా రైనా టోకెన్ ఉన్న లారీని ఆపితే సదరు ముఠా రంగంలోకి దిగి సురక్షితం గా గ్రానైట్ లారీని రాష్ట్ర సరిహద్దు దాటిస్తోంది. ఇలా నాగార్జునసాగర్, నార్కెట్‌పల్లి రెండు రహదారుల్లో రాత్రివేళ పెద్దఎత్తున గ్రానైట్ లారీలను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తు న్నారు. ఇందుకు లారీకి రూ.35 వేలు వసూలు చేస్తున్నారు. అడిగే వారు ఉండరు.. అడ్డుకునే వారు ఉండరు.. వే బిల్లు అక్కరలేదు. అధికారం మాటున కొందరు వైసీసీ ముఖ్య నేతలు ఇలా బరితెగిస్తు న్నారు. ప్రభుత్వ ఆదాయానికి కోట్లల్లో గండి కొడుతున్నారు.

- గుట్టుగా గ్రానైట్ అక్రమ రవాణా
- లారీకి రూ.35 వేలు అక్రమ వసూళ్లు
- అధికారం అండతో రెచ్చిపోతున్న అక్రమార్కులు
- సహకరిస్తున్న అధికార పార్టీ నేతలు
- ఓ నేతకు లారీకి రూ.10 వేలు, మరో నేతకు రూ.5 వేలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- చీకటి వ్యాపారంపై కన్నెత్తి చూడని పన్నుల శాఖ
- సాగర్, నార్కెట్‌పల్లి రెండు రహదారుల్లో అక్రమ రవాణా

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎటువంటి పన్ను చెల్లించకుండానే గ్రానైట్ లారీలను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. దీనికి ఒక పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోంది. పన్నుల శాఖ అధికారులు గ్రానైట్ అక్రమ రవాణా వైపు కన్నెత్తి చూసే సాహసం చేయరు. చిలకలూరిపేట, నరసరావుపేట, ప్రకాశం జిల్లా సంతమాగులూరు, చీమకుర్తి, బల్లికురవ మండలాల పరిధిలో గ్రానైట్ పరిశ్రమలు, క్వారీలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల నుంచి రోజు పెద్దఎత్తున గ్రానైట్ ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాలకు గ్రానైట్ ఎగుమతి చేస్తున్నారు. పల్నాడు జిల్లా గుండా రాష్ట్ర సరిహద్దులు దాటే గ్రానైట్‌కు మాత్రం వేబిల్లులు ఉండవు. వీరు పన్ను కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ అక్రమ గ్రానైట్ దందా రాత్రి వేళల్లో యథేచ్ఛగానే సాగుతోంది. నరసరావుపేట, సంతమాగులూరు, చిలకలూరిపేట ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల నుంచి గ్రానైట్ లారీలు పిడుగురాళ్ళ, దాచేపల్లి మీదుగా, చీమకుర్తి, బల్లికురవ ప్రాంతాల నుంచి వచ్చే లారీలు నాగార్జున సాగర్ రహదారి గుండా తెలంగాణాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లను అక్రమార్కులు చేస్తున్నారు.

టోకెన్ ఉంటే ఓకే...

కోటప్పకొండ మీదుగా నరసరావుపేట బైపాస్ రోడ్డుకు రాత్రివేళ గ్రానైట్ లారీలు చేరుకుంటాయి. అక్కడ నుంచి లారీలను రాష్ట్ర సరిహద్దులు దాటించే ముఠా రంగంలోకి దిగి డ్రైవర్లకు టోకెన్లు జారీ చేస్తారు. టోకెన్ ఉన్న లారీని ఎక్కడా ఎవరూ ఆపరని ఎవరైనా ఆపితే తామే చూసుకుంటామని సదరు ముఠా భరోసా ఇస్తుందని చెబుతున్నారు. ఎక్కడైనా ఏ అధికారైనా టోకెన్ ఉన్న లారీని ఆపితే సదరు ముఠా రంగంలోకి దిగి సురక్షితంగా గ్రానైట్ లారీని రాష్ట్ర సరిహద్దు దాటిస్తోంది. అధికార పార్టీ నేతలతో పాటు కొందరు అధికారులు అక్రమ రవాణాలో సూత్రధారులుగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. గ్రానైట్ లారీల నుంచి పన్ను వసూలు చేసే సాహసం పన్నుల అధికారులు చేసే పరిస్థితులు లేవు. అక్రమ రవాణాపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోకుండా సదరు అధికారులు మిన్నకుంటున్నారన్న విమర్శలున్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి..

ప్రభుత్వం ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ మార్కులు వారి జేబులు నింపుకొంటున్నారు. అధికార ముఖ్య నేతలు కొందరికి గ్రానైట్ అక్రమ రవాణా కాసుల వర్షం కురిపిస్తున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.5 లక్షల విలువ కలిగిన గ్రానైట్ లోడు రవాణా చేయాలంటే వే బిల్లు తీసుకోవాలి. 28 శాతం పన్ను చెల్లించాలి. రూ.5లక్షలకు 28 శాతం చొప్పున రూ.1.40 లక్షలు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అక్రమార్కులు కోరిన విధంగా రూ.35 వేలు చెల్లిస్తే ఈ పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. నెలకు వందల సంఖ్యలో గ్రానైట్ లారీలు రాష్ట్ర సరిహద్దులు దాటిపోతున్నాయి. నెలకు సూమారు ఐదు కోట్ల రూపాయలు చేతులు మారుతున్నట్టు తెలుస్తోంది. అక్రమార్కుల సంపాదన ఈ స్థాయిలో ఉంటే రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు ప్రభుత్వ ఆదాయానికి గండి పడు తున్నట్టు సమాచారం. పన్నుల శాఖ అధికారి ఒకరు మాట్లాడుతూ గ్రానైట్ పన్ను ఆదాయం 90 శాతానికి పైగా తగ్గిందని చెప్పడం గమనార్హం. అధికార పార్టీకి చెందిన నలుగురు నేతలకు నెల నెలా మామూళ్లు అందిస్తున్నారని విస్తృత ప్రచారం జరుగుతోంది. ఒక నేతకు లారీకి రూ.10 వేలు, ఇతర నేతలకు లారీకి రూ.5 వేలు చెల్లిస్తున్నట్టు తెలుస్తోంది.



బల్లికురవ పోలీస్‌స్టేషన్ వద్ద పట్టుబడ్డ గ్రానైట్ రాయి లారీలు

గ్రానైట్ దందాకు రైట్..రైట్





లైన్ మామూళ్లు ముట్టితేనే.. లేదంటే కేసులే..

అద్దంకి, జనవరి 27: అక్రమ గ్రానైట్ రవాణా సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. గ్రానైట్ రవాణా చేసే ముఠా నెలవారీ మామూళ్ళు చెల్లించుకుంటునే సరిహద్దు దాటేది. లేదంటే సంతమాగులూరు అడ్డరోడ్డు వద్ద గ్రానైట్ లారీ ఆగి పోవాల్సిందే. బల్లికువర, సంతమాగులూరు మండలాల పరిధిలోని గ్రానైట్ ఫ్యాక్టరీల నుంచి నిత్యం 30 నుండి 40 వరకు గ్రానైట్ శ్లాబుల లారీలు ఇతర రాష్ట్రాలకు వెళ్తుంటాయి. అత్యధిక శాతం నామ్ రోడ్డు గుండా మహారాష్ట్రకు వెళ్తుంటాయి. శ్లాబుల రవాణాకు బల్లికురవ, సంతమాగులూరు ప్రాంతంలో సుమారు 20 బృందాలు ఉన్నాయి. వారి కనుసన్నల్లోనే గ్రానైట్ శ్లాబుల ఎగుమతి జరుగుతుంది. సీనరేజ్ వసూ లుకు పాత గుంటూరు జిల్లా పరిధిలో ప్రైవేట్ ఏజెన్సీ టెండర్ దక్కించు కుంది. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వసూలు చేస్తున్నారు. అక్కడ ప్రైవేట్ ఏజెన్సీకి చెల్లించే రుసుంతో పాటు అదనంగా ముట్టచెబుతుంటారు. అయితే ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో ఇంకా ఎక్కడా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయలేదు. ఇది సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని పోలీసులకు మరింత కలిసొచ్చింది. గ్రానైట్ రవాణా చేసే ఒక్కో బృందం నెలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల చొప్పున పోలీసుల కు ముట్టచెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో నెలవారీ 5 నుంచి 6 లక్షల రూపాయల వరకు లైన్ మామూళ్ల రూపేణ పోలీస్‌లకు చేరుతుందని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. అక్రమ రవాణా అడ్డుకున్నట్లు చెప్పుకునేందుకు, ఉన్నతాధికారుల మెప్పు కోసం హడావుడి చేస్తుంటారన్న విమర్శలు వస్తున్నాయి. కానీ అన్ని లారీలను అడ్డుకోవాల్సి ఉండగా, ప్రత్యేకించి కొన్నింటిని మాత్రమే అడ్డుకొని కేసులు నమోదు చేయటం చూస్తే పోలీస్ అధికారులపై వస్తున్న విమర్శలకు మరింత బలం చేకూరుతుంది. వసూళ్లకు ఆయా స్టేషన్లలో ప్రత్యేకంగా కొంతమంది సిబ్బందిని కేటాయించి వారి ఆధ్వర్యంలో వసూళ్ల పర్వం సాగుతున్నట్లు తెలుస్తోంది.





అయినోళ్లపై వేటు కానోళ్లకు.. అందలం

- జెండా మోసిన నేతలపై వైసీపీ నిరంకుశత్వం

- అభిప్రాయం చెప్పినా.. విభేదించినా సస్పెన్షనే బహుమానం
- వలస నేతలకు.. అక్రమార్కులకు అధిష్ఠానం అందలం
- జిల్లాలో వైసీపీని వీడేందుకు భారీసంఖ్యలో నేతల సన్నాహాలు

బాపట్ల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి జెండా మోశారు.. పార్టీని అధికారంలోకి తేవడం కోసం శ్రమించారు.. అయితే పార్టీ పవర్‌లోకి వచ్చాక వారి పరిస్థితి కూరలో కరివేపాకులా మారింది. ఆయా నియోజకవర్గాల్లో వలస నాయకులకే ప్రాధా న్యం.. వారికే అందలం. పైగా వారి అక్రమాలను ప్రశ్నించకూడదని.. అడ్డుకోకూడదని నేతల ఆదేశాలు. కాదంటే వారిపై వేటు. ఇదీ జిల్లావ్యాప్తంగా వైసీపీ ద్వితీయశ్రేణి నేతా గణంతో పాటు మద్దతు దారుల ప్రస్తుత పరిస్థితి. సత్తా ఉన్న నాయకులకే సీటు ఇవ్వాలని కొంతమంది నేతలు బహిరంగంగా తమ వాణి వినిపించడాన్ని అధిష్ఠానం సహించలేకపోతోంది. నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై గళం విప్పినా జీర్ణించుకోలేకపోతోంది. ఈ పరిస్థితుల్లో వారు వైసీపీ నుంచి బయటపడే పనిలో పడ్డారు. దీంతో పార్టీలో తొలి నుంచి కష్టపడిన వారికి సస్పెన్షన్లను వైసీపీ అధిష్ఠానం బహు మానంగా ఇస్తున్నది. పార్టీలో వలస నాయకులకు, పైరవీ కారులకు, దోపిడీదారులకు పదవులతో అందలం ఎక్కించడంపై వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టపడిన తమ అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా డబ్బు కట్టలకు, పైరవీలకు లొంగి వలస నేతలను, దోపిడీదారులను తమపై రుద్దడాన్ని జీర్ణించుకోలేక గళం విప్పుతుంటే, తమపై కొరడా ఝుళిపిస్తున్నారని వైసీపీ ద్వితీయ శ్రేణి నేతాగణం వాపోతోంది. ఈ విధంగా చర్యలు తీసుకుంటూ పోతే రాబోయే రోజుల్లో పార్టీలో వందల సంఖ్యలో నాయకులపై ఇదే రీతిలో సస్పెన్షన్లు విధించాల్సి వస్తుందని వారంటున్నారు. పార్టీలో పైరవీకారులు, డబ్బున్నవాళ్లకే అందలం అన్న చందాన పరిస్థితి ఉందని వాపోతున్నారు.

సస్పెన్షన్లతో ఆగని అసమ్మతి..

పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ ఇన్‌చార్జి అక్రమాల పరంపరపై పార్టీ నాయకుడు భవనం శ్రీనివాసరెడ్డి గళం విప్పుతున్నారనే అక్కసుతో గతంలోనే సస్పెన్షన్ వేటు వేసింది. వేటు వేసే నాటికి ఆయన సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ పరిశీలకుడుగా ఉండగా, సతీమణి ఇంకొల్లు వైసీపీ జడ్పీటీసీగా ఉన్నారు. ఆ వేటు ద్వితీయ శ్రేణి నేతలకు హెచ్చరికగా ఉంటుందని భావించిన పాలకపార్టీ అంచనాలు తారుమారయ్యాయి. సస్పెన్షన్ నిర్ణయం తీసుకుని దాదాపు ఐదు నెలలు గడిచింది. ఈ వ్యవధిలో నియోజకవర్గ వ్యాప్తంగా ఇన్‌చార్జి వ్యవహార శైలిపై అసమ్మతి గళాలు పెరిగాయి తప్పితే సద్దుమణగలేదు. ఇన్‌చార్జిని వ్యతిరేకించే వారందరిపై చర్యలు తీసుకుంటే పర్చూరులో పార్టీ ఖాళీనే అన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. సంతమాగులూరు మండల పరిధిలో ఐదుగురు వైసీపీ నేతలపై తాజాగా అధిష్ఠానం వేటు వేసింది. వీరంతా గతంలో ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినవారే. ఇటీవల చేపట్టిన ఇన్‌చార్జిల మార్పు నిర్ణయంలో వారి అభీష్టానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం మరింత కలచివేయడంతో అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్‌ను ఇటీవల కలిశారు. దీంతో ఇదే సాకుగా వారిపై వైసీపీ పెద్దలు కత్తిదూశారు. పర్చూరులో ఇన్‌చార్జి నియామకాన్ని విభేదిస్తున్నామని పార్టీ ఆయనకే వత్తాసు పలికి తమను అవమా నించిందని నేతలు మథనపడుతున్నారు. రాబోయే రోజుల్లో పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీలోకి భారీగా చేరికలు ఉండనున్నాయనే ప్రచారం జరుగు తోంది. ఇక అద్దంకి ఇన్‌చార్జిగా ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన నేతను తీసుకు వచ్చి తమపై రుద్దాలని చూడడం భావ్యం కాదని గతంలోనే చెప్పామని కానీ తమ మాటను పార్టీ పెద్దలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వీరంతా మాజీ మంత్రి వర్గీయులే...

ఐదు నెలల క్రితం పర్చూరు నియోజకవర్గ పరిధిలో వేటుకు గురైన నేత, ప్రస్తుతం సంతమాగులూరు మండలంలో ఆగ్రహానికి గురైనవారంతా ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని మాజీ మంత్రి అనుచరులే కావడం గమనార్హం. పర్చూరులో సదరు ఇన్‌చార్జి నియామకాన్ని గతేడాది ఫిబ్రవరి నుంచి మాజీ మంత్రి వ్యతిరేకిస్తూ వస్తున్నారు. తాజాగా అద్దంకి ఎపిసోడ్‌లో శాప్‌నెట్ చైర్మన్ చైతన్యకే ఆయన మద్దతు పలికారు. అటు పర్చూరు, ఇటు అద్దంకి నియోజకవర్గంలో మాజీ మంత్రి వర్గంగా ముద్ర పడిన వారిపైనే పార్టీ వేటు వేయడం మారు తున్న రాజకీయ సమీకరణాలకు అద్దం పడుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

రెండు వేలిముద్రలతోనే.. రేషన్

- లేదంటే సరుకుల పంపిణీ లేదు
- ఈ నిబంధనతో సర్వర్ మొరాయింపు
- నష్టపోతున్న ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ కార్డుదారులు

గుంటూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఆహార భద్రత చట్టం(ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ) కింద మంజూరైన రేషన్‌కార్డుదారులకు బియ్యం, ఇతర సరుకులు పంపిణీ చేయడా నికి రెండు వేలిముద్రల నిబంధనని ప్రభుత్వం అమలుచేస్తున్నది. దీనివల్ల ఈ-పోస్ సర్వర్‌లో సాంకేతిక సమస్యలు ఉత్పన్నమౌతు న్నాయని మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ ఆపరే టర్లు మొత్తుకొంటున్నారు. ఒక వేలిముద్రని అధీకృతం చేయడానికే సర్వర్ ఎక్కువ సమ యం తీసుకొంటు న్నదని, అలాంటిది రెండుసార్లు వేలిముద్రలు అంటే మరింత జాప్యం అవుతున్నదని వాపోతున్నారు. దీని వల్ల తమపై పనిభారం కూడా పెరిగిందని వారు చెబుతున్నారు. అంతేకాకుండా సకాలంలో కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయలేకపోతున్నా మంటున్నారు. రేషన్‌కార్డుల లో కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ కింద ఇచ్చి నవి, రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా మంజూరు చేసినవి ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కార్డులకు సంబంధించి ఒక వేలిముద్ర వేస్తే బియ్యంతోపాటు చక్కెర, కందిపప్పు, గోధుమ పిండి పంపిణీ చేస్తున్నారు. ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ కార్డులు వచ్చేసరికి బియ్యానికి ఒకసారి వేలి ముద్ర, రెండోసారి వేలిముద్ర ఆమోదం జరిగిన తర్వాతనే ఇతర సరుకులు ఇస్తున్నారు. దీని వల్ల ఎండీయూ ఆపరేటర్లకు సరుకులు పంపిణీ చేయడానికి ఎక్కువ సమయం పడుతున్నది. ఫలితంగా ఒక్కో ఆపరేటర్ తనకు కేటాయించిన రేషన్ దుకాణాల పరిధిలో సరుకులు పంపిణీ పూర్తి చేయడానికి 15 నుంచి 20 రోజుల వ్యవధి అవసరం అవుతున్నది.

ఎందుకీ వ్యత్యాసం?

గతంలో ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ/నాన్ ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ అన్న వ్యత్యాసం లేకుండా అందరికీ ఒకసారి వేలిముద్ర వేయించుకుని సరుకులు పంపిణీ చేసేవారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యం పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇలా ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ కార్డుదారులతో రెండుసార్లు వేలిముద్రలు వేయించాలన్న నిబంధనని వైసీపీ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. రెండోసారి వేలిముద్ర పడకపోతే ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ కార్డుదారులు కందిపప్పు, చక్కెర, గోధుమపిండి వంటి సరుకులు వదులుకోవాల్సి వస్తున్నది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి రెండు వేలిముద్రల నిబంధనని తీసేయించాలని ఎండీయూ ఆపరేటర్లు జిల్లా అధికారులకు మొర పెట్టుకున్నారు. అయితే ఇంతవరకు వారి ఇబ్బందులు తొలగలేదు.



అర్చకులకు.. అన్యాయం

- ఈనాం జీవో సరే.. అమలేది?
- జాబితాలో కనపడని అర్చకుల పేర్లు
- కౌలుదారు గుర్తింపు దరఖాస్తుపై వెనుకంజ
- సమస్యపై గోడు వెళ్లబోసుకున్నా పట్టించుకోని ప్రభుత్వం

వేమూరు, జనవరి 27: రాష్ట్ర ప్రభుత్వం ఈనాం భూములపై తీసుకున్న నిర్ణయం ఆ భూములను అనుభవిస్తున్న అర్చకులకు అన్యాయం జరుగుతోంది. ఈనాం భూముల జీవో ఊరట కలిగిస్తున్నప్పటికీ వాటి అమలు విషయంలో మాత్రం సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అర్చకులు వాపోతున్నారు. జీవో అమలులో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ భూములకు సంబంధించి యజమానిగా దేవుడి పేరుతో ఖాతా నెంబరును కేటాయించారు. సంబంధిత ఖాతా నెంబర్‌లోకి అర్చకుల ఆధీనంలో ఉన్న ఈనాం భూములు కూడా చేరాయి. దీంతో గతంలో అనుభవదారుగా ఉన్న అర్చకుల పేర్లు తొలగి ఆ భూములు కూడా దేవుని ఖాతాలోకి వెళ్లాయి. గతంలో అనుభవదారుగా ఉన్న అర్చకులు తమ పేరున శిస్తు చెల్లించే వారు. అయితే ఇప్పుడు ఆ అవకాశం లేకపోవడంతో వారు శిస్తు చెల్లించడం ఆపేశారు. ఆన్‌లైన్ విధానంలో మార్పు చేసి తమ పేర్లను పాత పద్ధతిలో అనుభవదారుగా గుర్తించాలని అర్చకులు దేవదాయశాఖ సీసీఎల్‌తో పాటుగా ముఖ్యమంత్రి పేషీకి కూడా విన్నవించుకున్నారు. అయితే ఇంతవరకు దీనిపై ఎలాంటి స్పందన లేదు. వంశపారంపర్య హక్కు ఉన్న తమ పేర్లు అనుభవదారు కాలం నుంచి ఎలా తొలగిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈనాం భూ ముల అర్చకులకు రైతు భరోసా ఇతర పథకాలు అందడంలేదు. అనుభవదారుడైన అర్చకుడ్ని సాగుదారు కింద దరఖాస్తు చేసుకుంటే కౌలు కార్డు మంజూరు చేసి పథకాలు వర్తింపజేస్తామని ప్రభుత్వం ఒత్తిడి తెస్తోంది. అను భవదారుడ్ని కౌలుదారుగా గుర్తిస్తే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని అర్చకులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో కౌలుదారు దరఖాస్తులు అందించేందుకు వారు వెనుకాడుతున్నారు. ఈనాం భూములు ప్రభుత్వానివి కావని దాతలు ఇచ్చిన వాటిపై ప్రభుత్వం కొత్త విధానాలతో ఇబ్బందులు పెట్టడం భావ్యం కాదని అర్చకులు వాపోతున్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి అడంగళ్ 14వ కాలంలో అనుభవదారుగా తమ పేరును చేర్చి ప్రభుత్వ రాయితీలు కల్పించేట్లు చూడాలని కోరుతున్నారు.

వైసీపీలో అయోమయం



నియోజకవర్గ ఇన్‌చార్జిల పేరుతో ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను ఖరారుచేస్తున్న అధికార వైసీపీ నాయకత్వం నిలకడ లేని నిర్ణయాలతో శ్రేణులను అయోమయానికి గురిచేస్తోంది. తాజాగా ఒంగోలు ఎంపీ స్థానం నుంచి పోటీకి మంత్రి ఆర్కే రోజా పేరును పరిశీలనలోకి తీసుకుంది. మరోవైపు గిద్దలూరు, మార్కాపురం విషయంలో ఆపార్టీ తాజా ప్రతిపాదనను అక్కడి నేతలు తీవ్రంగా వ్యతిరేకించడం ప్రారంభమైంది. కందుకూరు అభ్యర్థి విషయంలోనూ పునఃపరిశీలన చేస్తున్నారు. పర్చూరు టికెట్ ఆశించే వారిలో చిలకలూరిపేటకు చెందిన వ్యాపారి రంగప్రవేశం చేశారు. దీంతో సగానికిపైగా నియోజకవర్గాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఒంగోలు ఎంపీ టికెట్‌ను స్థానికేతరులకు ఇవ్వాలన్న అధిష్ఠానం ఆలోచనపై జిల్లాలోని ఆ పార్టీ ముఖ్య నేతల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.



- ఒంగోలు ఎంపీ స్థానానికి రోజుకో పేరు
- తాజాగా పరిశీలనలోకి రోజా
- మాగుంటతో స్థానిక నేతల రాయబారానికి చెక్‌పెట్టే లక్ష్యం
- గిద్దలూరులో స్థానిక నేతల తిరుగుబాటు
- కందుకూరులో మళ్లీ బీసీ పేరు పరిశీలన
- పర్చూరుపై కొనసాగుతున్న మల్లగుల్లాలు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డితో జిల్లాలోని ఆపార్టీ ముఖ్యనాయకులు రాయబారాలు ప్రారంభించటంతో ముఖ్యమంత్రి జగన్ అప్రమత్తమయ్యారు. ఆ ప్రయత్నాలకు బ్రేక్ వేసే లక్ష్యంతో ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మంత్రి రోజా పేరును పరిశీలిస్తున్నట్లు సంకేతాన్ని పంపారు. జిల్లాలో ముఖ్యనాయకులైన బాలినేని, మంత్రి సురేష్ తదితరులకు శనివారం విజయసాయిరెడ్డి ఫోన్ చేసి ఆ విషయాన్ని తెలిపారు. ఎంపీ మాగుంటకు తిరిగి టికెట్ ఇవ్వడం లేదని గతంలోనే జగన్ తేల్చి చెప్పారు. అయితే శుక్రవారం ఒంగోలులో మాగుంటను బాలినేనితో పాటు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కలిశారు. మాగుంటనే ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపాలనేది వారి ఆలోచన. ఆ విషయాన్ని గతంలో తాను సీఎంకు చెప్పానని, ఇప్పుడు మిగిలిన అభ్యర్థులు సీఎం వద్దకు వెళ్లి ప్రయత్నిస్తే మంచిదని బాలినేని సూచించారు. ఆతర్వాత ఇప్పటికే ఖరారైన ఒంగోలు లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ ఇన్‌చార్జిల మధ్య దీనిపై చర్చ సాగింది. ధైర్యంగా సీఎం వద్దకు వెళ్లేందుకు వారు జంకుతున్నప్పటికీ మాగుంటతో మంతనాలు చేయటాన్ని జగన్ సీరియస్‌గానే తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆగమేఘాలపై ఒంగోలు లోక్‌సభ నుంచి మంత్రి రోజా పోటీ చేయబోతున్నారన్న సమాచారాన్ని జిల్లా నాయకులకు పంపారు. నిజానికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి పేరును తొలుత పరిశీలనలోకి తీసుకున్నారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని జిల్లావాసులకే ఇవ్వాలని సూచించారు. తండ్రీ కొడుకులకు టికెట్ ఇచ్చే ఆలోచన ఉంటే తన కుమారుడు ప్రణీత్‌రెడ్డి పోటీ చేస్తాడని కూడా ఆయన చెప్పినట్లు సమాచారం. ఈనేపథ్యంలో వెనక్కు తగ్గిన అధిష్ఠానం మాగుంటతో మళ్లీ స్థానిక నాయకులు చర్చలు జరుపుతున్న తరుణంలో రోజా పేరును తెరపైకి తెచ్చింది. నగిరి నుంచి ఆమెను తప్పించే ఆలోచనలో ఉన్న అధిష్ఠానం ఆమెకు గౌరవప్రదమైన అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు తెలిసింది. అయితే తాజా ప్రతిపాదనపై వైసీపీ ముఖ్యనాయకులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. జిల్లాయేతర నాయకులను దిగుమతి చేయటం మంచిది కాదని వాపోతున్నారు. సోమ, మంగళవారాల్లో ఈ విషయంపై జగన్ తుదినిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

కందుకూరులో మళ్లీ బీసీ అభ్యర్థిత్వంపై పరిశీలన

ఎంపీ అభ్యర్థి ఒత్తిడి ఇతరత్రా అంశాలతో ఇటీవల కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి తిరిగి టికెట్ ఇవ్వాలని భావించిన అధిష్ఠానం మళ్లీ వెనకడుగు వేసింది. నెల్లూరు లోక్‌సభ పరిధిలో సిటీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్‌ను నరసరావుపేట లోక్‌సభ నుంచి పోటీ చేయించాలని జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఒకచోటైనా ఎమ్మెల్యే అభ్యర్థిగా యాదవ సామాజికవర్గం వారిని రంగంలోకి దింపాలన్న పునరాలోచనకు వచ్చారు. మహీధరరెడ్డి స్థానే గతంలో జగన్ మాట్లాడిన బొట్ల రామారావుతో పాటు కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పేర్లను పరిశీలనలోకి తీసుకున్నారు. తొలుత కనిగిరే కావాలన్న బుర్రా ప్రస్తుతం కందుకూరు నుంచి పోటీకి సై అన్నట్లు తెలిసింది. కాగా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి పట్టుబడితే మహీధరరెడ్డిని కావలి నుంచి పోటీ చేయించి కావలి ఎమ్మెల్యేను ఉదయగిరికి మార్చే అవకాశం లేకపోలేదని అంటున్నారు. అందుకు మహీధర్‌రెడ్డి సిద్ధపడతారా? లేక 2014లో వలే పోటీకి దూరంగా ఉంటారా? అన్నది అనుమానమే.

గిద్దలూరులో తిరుగుబాటు

గిద్దలూరులో స్థానిక నేతలు అధిష్ఠానం కొత్త ప్రతిపాదనను ససేమిరా అంటున్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే రాంబాబు లేక ఆయన కుమారుడిని మార్కాపురం నుంచి పోటీ చేయించి అక్కడి ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని గిద్దలూరు పంపాలని చర్చలు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇద్దరు ఎమ్మెల్యేలతో ముఖ్యనాయకులు శుక్రవారం చర్చలు కూడా జరిపారు. కాగా ఈ విషయం ఆంధ్రజ్యోతి ద్వారా వెల్లడికావడంతో గిద్దలూరులోని స్థానిక నాయకులు అప్రమత్తమయ్యారు. స్థానికులకే అవకాశం ఇస్తామని చెప్పి అందరితో చర్చలు జరిపి మరోసారి స్థానికేతరులను పంపాలని చూడటంలోని ఉద్దేశం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఆ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన నాయకులు, పార్టీలో ఉన్న ఎంపీపీలు, జడ్పీటీసీలు శనివారం అంతర్గతంగా ఈవిషయంపై చర్చించుకున్నారు. స్థానికుడికే అవకాశం ఇవ్వాలి తప్ప స్థానికేతరుడిని పంపిస్తే సహకరించమని అధిష్ఠానంకు తెలియజేయాలని నిర్ణయించుకున్నారు. ఆమేరకు ఆ నియోజకవర్గంలోని కంభంలో మీడియా సమావేశాన్ని కూడా ఏర్పాటుచేశారు.

పర్చూరుపై మల్లగుల్లాలు

పర్చూరు అభ్యర్థి ఎంపిక కోసం మల్లగుల్లాలు పడుతున్న అధిష్ఠానం కొత్త పేర్లను కూడా పరిశీలనలోకి తీసుకున్నట్లు తెలిసింది. కొత్తగా చిలకలూరిపేటకు చెందిన వ్యాపారవేత్త సురేష్ పేరు కూడా వచ్చినట్లు తెలిసింది. తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయిన గాంధీకి సమీప బంధువైన సురేష్ ఇటీవల విజయసాయిరెడ్డిని కలిసి పర్చూరు నుంచి అవకాశం ఇస్తే పోటీ చేస్తానని చెప్పినట్లు సమాచారం. కమ్మ సామాజికవర్గేతర నాయకుడికే అవకాశం ఇవ్వాలని భావించిన జగన్ పర్చూరు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.



ఆ పనులకు బిల్లులు చెల్లించొద్దు

- ఎంపీడీవోకు వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదేశం
- ఎంపీపీ ప్రశ్నించడంతో విషయం బహిర్గతం
- పార్టీ పెద్దలకు జడ్పీటీసీతో కలిసి ఫిర్యాదు

తాళ్లూరు, జనవరి 26 : తాళ్లూరు మండలంలోని అధికార వైసీపీలో అంతర్యుద్ధం కొనసాగుతోంది. ప్రతిపక్ష నేతలకు బిల్లుల చెల్లింపుల్లో ఇబ్బందులు పెట్టిన వైసీపీ నేతలు తాజాగా తమకు అనుకూలంగా లేని స్వపక్ష ఎంపీపీ చేపట్టిన పనులకూ బిల్లులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారు. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు సొంతూరు మాధవరం గ్రామంలో మండల పరిషత్ ఆమోదంతో రూ.6లక్షలు వెచ్చించి చేపట్టిన అభివృద్ధి పనులకు చెల్లించాల్సిన బిల్లులు ఇవ్వద్దని దర్శి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్థానిక ఎంపీడీవో యుగకీర్తికి మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. దీంతో బిల్లుల చెల్లింపుల్లో తీవ్రజాప్యం జరుగుతున్నట్లు తెలిసింది. పూర్తిచేసిన పనులకు వర్క్ కమిట్‌మెంట్ లెటర్, పని ముగిసిన తరువాత ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేసిన ఎంబుక్‌ను ఎంపీపీ తాటికొండ ఎంపీడీవోకు అందజేశారు. అయినా బిల్లులు చెల్లించలేదు. దీనిపై ఎంపీడీవోను నిలదీయగా ఇన్‌చార్జి చెల్లించవద్దని చెప్పారని, తానకు ఏమి చేయాలో అర్థం కావడం లేదని ఎంపీడీవో సమాధానమిచ్చినట్లు సమాచారం. మండల పరిషత్ గ్రాంట్ నుంచి పనులు చేస్తే ఎవరో బిల్లులు ఆపమనడం సరికాదని తాటికొండ అన్నారు. అనంతరం ఈ విషయమై జడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డితో ఎంపీపీ చర్చించారు. బిల్లుల చెల్లించకుండా ఇన్‌చార్జి అడ్డుకుంటున్నారని వారు వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి బాలినేని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

విద్యుదాఘాతంతో రైతు మృతి



త్రిపురాంతకం, జనవరి 27 : పొలంలో టమాటాలు కోస్తూ విద్యుదాఘాతానికి గురై రైతు మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని మిట్టపాలెంలో శనివారం చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన రైతు నక్కా చిన్నమల్లారెడ్డి (65)కు నాలుగెకరాల పొలం ఉంది. అందులో రెండెకరాల్లో కంది, ఒక ఎకరం మిర్చి, మరో ఎకరం టమాటా సాగు చేశాడు. టమాటా పొలంలో ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. వాటి పక్కనే చిన్నమల్లారెడ్డి టమాటాలను కోస్తూ స్తంభానికి ఉన్న సపోర్ట్ తీగలకు తగిలాడు. వాటికి అప్పటికే కరెంటు సరఫరా అయి ఉండటంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పక్క పొలం రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బంధువుల సహాయంతో మృతదేహాన్ని ఇంటికి తరలించారు. మృతుడు చిన్నమల్లారెడ్డికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

కాంగ్రెస్‌లో నూతనోత్సాహం

- జగన్ బండారం బయటపెట్టిన పీసీసీ అధ్యక్షురాలు
- ఆయన వ్యక్తిత్వం, పాలనపై ఫైర్
- వైవీ సుబ్బారెడ్డిపై విమర్శలు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

సీఎం జగన్ వ్యక్తిత్వంపైన, పాలనా తీరుపైన పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విరుచుకుపడిన తీరు కాంగ్రెస్ శ్రేణులను ఆకట్టుకుంది. ఆమె ప్రసంగంతోపాటు ఉన్న కొద్దిసమయంలో ఆమె నాయకులు, కార్యకర్తలతో కలిసిపోయిన తీరు, గుండ్లకమ్మ ప్రాజెక్టు సందర్శన తదితర అంశాలు అందరినీ ఆకర్షించాయి. ఆమె ప్రసంగం ఎలా ఉంటుంది, అందులో స్థానికంగా వైసీపీ నాయకులపై ఏమైనా దాడి ఉంటుందా అన్న అనుమానాలతో వేచిచూసిన వైసీపీ నాయకులు ఊరట చెందారు. జిల్లాకు సంబంధించి టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మీద విమర్శలకు పరిమితమైన ఆమె మిగిలిన నాయకులను పల్లెత్తు మాట అనలేదు. అయితే ప్రధానంగా ప్రాజెక్టుల నిర్వహణ, నిర్మాణం విషయంలో జగన్ ప్రభుత్వ వైఫల్యాలను సూటిగా ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత షర్మిల తొలిసారిగా శనివారం జిల్లాలో పర్యటించారు. ముందురోజు రాత్రి సీతారాంపురం కొష్టాల వద్ద ప్రైవేటు అతిథి గృహంలో బస చేసిన ఆమె శనివారం ఉదయం ముందుగా ప్రకటించకుండా గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించారు. ఒక్క మాటలోనే ప్రభుత్వ వైఫల్యాన్ని సూటిగా చెప్పేశారు. రాజశేఖర్‌రెడ్డి ప్రాజెక్టు నిర్మిస్తే గేట్లు కూడా పెట్టలేని జగన్ ఆయన వారసుడని చెప్పుకోవటాన్ని ఎద్దేవా చేశారు. ఆ తర్వాత ఒంగోలులో జరిగిన కార్యకర్తల సమావేశంలోనూ వైఎస్సార్‌కి జగన్ వారసుడు కాదు తానే వారసురాలినని చెప్పుకునేందుకు ప్రాధాన్యమిచ్చారు. ఇక ప్రసంగంలో జగన్ కోసం తానుపడిన కష్టాన్ని వివరిస్తూ ఆతర్వాత ఆయన చేసిన మోసాన్ని తెలియజేస్తూ జగన్ వ్యక్తిత్వాన్ని సూటిగా చెప్పడంతో సమావేశంలో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. అదే సమయంలో జగన్ పాలనా వైఫల్యాలను కూడా ఎత్తిచూపగలిగారు. ముఖ్యంగా గుండ్లకమ్మ, వెలిగొండ ప్రాజెక్టు, నిమ్జ్ ఏర్పాటులో జగన్ మాటతప్పిన వైనాన్ని సూటిగా వివరించారు. మూడునాలుగు ముఖ్యమైన అంశాలతోనే జగన్ అభివృద్ధి నిరోధకుడనే విషయం అర్థమయ్యేలా చెప్పారు. ఇంకోవైపు సమావేశానికి ఆ పార్టీలోని యువనాయకత్వం, సాధారణ అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఫంక్షన్‌హాలు కిటకిటలాడింది. సమావేశంలో పార్టీలో కొత్తగా చెప్పుకోదగిన నేతలు చేరకపోయినా భవిష్యత్తులో కాంగ్రెస్‌వైపు కొందరు చూసే అవకాశం ఉందనే విషయం ఇప్పటికే తేటతెల్లమైంది.



పార్టీ నాయకులు ఇచ్చిన నాగలిని భుజానికి ఎత్తుకొన్న పీసీసీ చీఫ్ షర్మిల

మార్ఫింగ్‌తో మాయ

సర్టిఫికెట్లలో పేర్లు మార్చి ఉద్యోగాలు

- కరోనా సమయంలో ఇష్టారాజ్యంగా భర్తీ
- 2020, 2021 నియామకాల్లో భారీ అక్రమాలు
- ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న వైనం
- 25శాతం పోస్టులు అనర్హులకు ఇచ్చినట్లు సమాచారం
- వైద్యశాఖ అక్రమాలపై చర్యలు తీసుకునేది ఎవరు?



ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 27: వైద్యారోగ్యశాఖలో మార్ఫింగ్ సర్టిఫికెట్లతో ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు వెలుగులోకి వచ్చింది. కరోనా విపత్కర పరిస్థితుల్లో భర్తీచేసిన పోస్టుల్లో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయి. 2020లో జరిగిన ఉద్యోగ నియామకాల్లో ఇప్పటికే ల్యాబ్ టెక్నీషియన్, ఇతర పోస్టులపై విచారణ జరగ్గా స్టాఫ్ నర్సుల నియామకాలను పట్టించుకున్న పరిస్థితి లేదు. 2020 కరోనా విపత్కర సమయంలో వైద్యశాఖలో 362 స్టాఫ్‌నర్సు పోస్టులు, 2021 నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌ఎంహెచ్) ద్వారా మరో 212 పోస్టులను భర్తీ చేశారు. ఆ సమయంలో వైద్యారోగ్యశాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది ఆ ఉద్యోగాలను ఆదాయవనరుగా మార్చుకున్నారు. అందినకాడికి దండుకొని ఇష్టారీతిన నియామకాలు చేపట్టారు. అడిగినంత ఇచ్చిన వారికి అర్హత లేకపోయినా సర్టిఫికెట్లను మార్ఫింగ్ చేసి అత్యధిక మార్కులు వచ్చినట్లు చూపి ఉద్యోగాలు ఇచ్చినట్లు సమాచారం. అయితే రాష్ట్రప్రభుత్వ పరిధిలోని నోటిఫికేషన్, నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌ఎంహెచ్) నోటిఫికేషన్లకు అదే అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే మెరిట్ జాబితాలను తయారుచేసే క్రమంలో ఒక నోటిఫికేషన్‌లో తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థికి మరో నోటిఫికేషన్‌లో మొదటి స్థానాల్లో ఉన్నట్లు మార్కులు వేశారు. ఇలా రెండు విభాగాలకు కలిపి 574 స్టాఫ్‌నర్సు పోస్టులను భర్తీచేశారు. అయితే వాటిలో ఇప్పటికే 15 పోస్టులను అనర్హులకు ఇచ్చినట్లు గుర్తించారు. మొత్తమ్మీద 25శాతం మేర అనర్హులకు ఉద్యోగాలు లభించాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెండు నోటిఫికేషన్లు, మెరిట్ జాబితాలను పరిశీలించగా ఈ విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. సాధారణంగా ఉద్యోగ నియామకాలు జరిగే సమయంలో అభ్యర్థుల ఒరిజనల్ సర్టిఫికెట్లను పరిశీలించిన తర్వాత రోస్టర్ ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా ఒకరి సర్టిఫికెట్‌ను మరొకరి పేరుతో మార్ఫింగ్ చేసి ఉద్యోగాలు కట్టబెట్టినట్లు సమాచారం. ఇప్పటికే 2020 నోటిఫికేషన్‌కు సంబంధించి జడ్పీ సీఈవో జాలిరెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులపై విచారణ చేయగా అందులో అనేక అక్రమాలు బయటపడ్డాయి. ఇప్పుడు స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీలో జరిగిన అక్రమాలు కూడా ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో అప్పట్లో పనిచేసిన ఉద్యోగుల్లో అలజడి నెలకొంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్యశాఖలో జరిగిన ఉద్యోగ నియామకాలు అర్హులకు కాకుండా అనర్హులకు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.

చేతకాని దద్దమ్మలు




గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలిస్తున్న పీసీసీ అధ్యక్షురాలు షర్మిల

- వైఎస్సార్ గుండ్లకమ్మ ప్రాజెక్టును నిర్మిస్తే.. జగన్ గేటు కూడా పెట్టలేకపోయారు
- వారికి పాలించే అర్హత లేదు
- పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం

మద్దిపాడు, జనవరి 27 : గుండ్లకమ్మ రిజర్వాయర్‌కు గేటు కూడా పెట్టలేని పాలకులు చేతకాని దద్దమ్మలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. వారికి పాలించే అర్హత లేదన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి డ్యాన్స్‌లు వేయడానికి తప్ప పాలనకు పనికిరారని మండిపడ్డారు. మద్దిపాడు మండలం మల్లవరం వద్ద ఉన్న గుండ్లకమ్మ ప్రాజెక్టును ఆమె శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రూ.750 కోట్లు వెచ్చించి ప్రజలకు తాగు, సాగునీరు అందించాలనే లక్ష్యంతో గుండ్లకమ్మ రిజర్వాయర్‌ను నిర్మిస్తే ఆయన తనయుడు జగన్ మోహన్‌రెడ్డి పాలనలో నిర్వహణ సక్రమంగా లేక రెండు గేట్లు కొట్టుకుపోయాయన్నారు. 18నెలలు గడిచినా కనీసం గేటు నిర్మాణం కూడా చేయలేకపోయారని, అలాంటి వ్యక్తులు వైఎస్సార్ వారసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు గుండ్లకమ్మ ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో అలవిమాలిన నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారి 2019లో కొత్త గేట్లు నిర్మించాలని ప్రతిపాదనలు పంపినా పట్టించుకోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు గుండ్లకమ్మ ప్రాజెక్టు మరమ్మతుల విషయం పట్టించుకోకుండా ఇసుక, గ్రావెల్‌ను తవ్వుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి ఒంగోలు పట్టణానికి తాగునీరు అందించలేని దుస్థితిలో వైసీపీ పాలకులు ఉన్నారని మండిపడ్డారు. మంత్రి అంబటి రాంబాబు పరిపాలన కంటే డ్యాన్సులు చేయడంలో పట్టు సాధించారన్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి ఏమి జరిగిందో ప్రజలకు వివరించాలని నిలదీశారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తామని చెప్పిన వారసులు ప్రజలను మోసం చేశారన్నారు. వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్‌లను విభజించి పైసా నిధులు ఇవ్వలేదన్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా పాలకులకు వినపడటం లేదన్నారు. మిర్చి, పొగాకు పంటలకు సాగునీరు అవసరమని దొడ్డవరం సర్పంచ్ పూనూరు సుబ్బారావు, మాజీ సర్పంచ్ కొత్త భరత్‌రావు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె స్పందిస్తూ గుండ్లకమ్మ నుంచి సాగునీరు అందించే విధంగా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిడుగు రుద్రరాజు, జేడీ శీలం, రఘువీరారెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, కొప్పుల రాజు, ఈదా సుధాకర్‌రెడ్డి, నట్టే సుబ్బారావు, నట్టే వసంతరాయుడు, పులిపాటి రామవులు, నున్న ఆంజనేయులు పాల్గొన్నారు.


బ్రాహ్మణులకు అండగా తెలుగుదేశం పార్టీ

- బ్రాహ్మణ రాష్ట్ర సాధికారిక కమిటీ



మాట్లాడుతున్న సాధికారిక కమిటీ నాయకులు

ఒంగోలు(కల్చరల్), జనవరి 27: తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ బ్రాహ్మణులకు అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తుందని బ్రాహ్మణ రాష్ట్ర సాధికారిక కమిటీ నాయకులు టీవీశ్రీరామ మూర్తి పేర్కొన్నారు. శనివారం ఒంగోలులోని కమిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధికారిక కమిటీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో త్వరలో బ్రాహ్మణ సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కామరాజుగడ్డ కుసుమకుమారి మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు బ్రాహ్మణ కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం దానికి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలలో టీడీపీ, జన సేన ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని, అనంతరం బ్రాహ్మణ కార్పొరేషన్‌కు పునర్వైభవం వస్తుందన్నారు. ఆంధ్రకేసరి సేవా పరివార్ గౌరవ అధ్యక్షులు పొన్నలూరి శ్రీనివాసఫణి మాట్లాడుతూ లాయర్‌పేటలో ప్రకాశం పంతులు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేసింది నాటి తెలుగుదేశం ప్రభుత్వమని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కొంతమంది వైసీపీ నాయకులు ఆ విగ్రహానికి మెరుగులు దిద్ది విగ్రహ ఏర్పాటు తమ ఖ్యాతిగా చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. టీడీపీ అధికారంలోకి రాగానే నగరంలో మాజీ ప్రధాని పీవీ.నరసింహా రావు విగ్రహ ఏర్పాటుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో కె.కాశీబాబు, శ్రీనివాస్, కొణిజేటి వినయ్‌కుమార్, మురళీకృష్ణ పాల్గొన్నారు.


788 1 IJZ2019206
ఓటరు పేరు : రాజావీర కలసూర్య
తండ్రి పేరు: వీరరాజు కలసూర్య
ఇంటి సంఖ్య : 4-82
వయస్సు : 54 లింగము : పు
Photo Available

635 IJZ1993385
పేరు : రాజావీర కలసూర్య
తండ్రి పేరు: వీరరాజు కలసూర్య
ఇంటి సంఖ్య : 4-82
వయస్సు : 55 లింగం : పురుషులు
Photo Available

ఒకే వ్యక్తి పేరుతో కొటికలపూడి, కలవకూరులలో కొత్తగా చేర్పులలో చేరిన ఓటు

ఓటర్ల జాబితాలో చిత్రాలు

ముగ్గురి ఓట్లు తొలగించారు..
ఓ వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు

అద్దంకి, జనవరి27: అద్దంకి మండలంలో ఓటర్ల జాబితాలో చిత్రాలు అధికార పార్టీకి అనుకూలంగా జరిగాయన్న విమర్శలు వస్తున్నాయి. కొటికలపూడికి చెందిన (ఆర్యవైశ్య సామాజిక వర్గం) ముప్వల ప్రసన్నాంజనేయులు కుటుంబసభ్యులు బతుకుదెరువు కోసం అద్దంకిలో ఉంటున్నారు. తల్లి లక్ష్మీకాంతమ్మ పింఛన్, రేషన్ కార్డులు కొటికలపూడిలోనే ఉన్నాయి. ప్రతి నెలా అక్కడే తీసుకుంటున్నారు. ముంపు గ్రామం కావటంతో పునరావాసకాలనీలో ఇల్లు కట్టుకునే స్థోమత లేక అద్దంకిలో దుకాణంలో పని చేస్తున్నాడు. సొంత ఇల్లు లేదని ఆ కుటుంబంలోని ముగ్గురు ఓట్లు తొలగించారు. అయితే అదే గ్రామంలో కలసూర్య రాజా వీర అనే వ్యక్తికి మాత్రం కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోగా కొటికలపూడితోపాటు కలవకూరులలో ఓటు హక్కు కల్పించారు. ఈ విషయమై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ పూనాటి విక్రమ్ తెలిపారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఓట్ల తొలగింపు, చేర్పులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.


పర్చూరులో చిరంజీవి చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న కాపునేతలు

మెగాస్టార్ చిత్రపటానికి పాలభిషేకం

● కాపునేతల ఆధ్వర్యంలో వేడుకలు

పర్చూరు, జనవరి 27: చలన చిత్ర రంగంలో తనదైన శైలిలో నటన ప్రదర్శించి ప్రజల గుండెల్లో మెగాస్టార్‌గా చెరగని ముద్ర వేసుకున్న నటుడు చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించటంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సినీ జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగడానికి ఆయన స్వయం కృషినే కారణమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పర్చూరులో శనివారం కాపునేతల ఆధ్వర్యంలో స్థానిక బొమ్మల సెంటర్‌లో చిరంజీవి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అభిమానం చాటుకున్నారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాపునేతలు కోటా హరిప్రసాద్, కఠారి సురేంద్రబాబు, ఆలా అనిల్ కుమార్, కోటా శ్రీనివాసరావు, ఆకుల మధుబాబు, ఒగ్గిశెట్టి నరసింహారావు, తులసి శ్రీనివాసరావు, కారంపూడి తేజ, దీర్ఘాల రమేష్ నాయుడు, రంగిశెట్టి రవికుమార్, మంగళగిరి కోటేశ్వరరావు, ముత్యాల రాజేష్, కంచేటి శ్రీహరి, మాధవ మాస్టర్, తోట మణి, నటరాజ్ శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, కాసా అశోక్‌కుమార్, తులసి భువనేశ్వరరావు, కాయల అజయ్, కోటయ్య, పాలేటి నాగరాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం


బహుమతులు అందజేస్తున్న గ్రామీణ వైద్యులు సుబ్బారావు

చినగంజాం, జనవరి 27 : క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, గ్రామీణ వైద్యులు కట్టిబోయిన సుబ్బారావు అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా చినగంజాం బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న షటిల్ టోర్నమెంట్ శుక్రవారం రాత్రి ముగిసాయి. చినగంజాం బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు వలివేటి వెంకట రామానుజం అధ్యక్షతన జరిగిన సభలో షటిల్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులను అందజేశారు.మొదటి బహుమతిని చినగంజాంకు చెందిన అనిల్ అండ్ రాజేష్, రెండవ బహుమతిని ఒంగోలుకు చెందిన భరత్ అండ్ సందీప్, మూడవ బహుమతిని చీరాలకు చెందిన రత్న అండ్ జితేంద్ర, నాలుగవ బహుమతిని చినగంజాంకు చెందిన మున్నా అండ్ రాహుల్, ఐదవ బహుమతిని చినగంజాంకు చెందిన మౌలాలి అండ్ రహీం, ఆరవ బహుమతిని వేటపాలెంకు చెందిన భాను అండ్ సూర్యలకు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ పీడీ డాక్టర్ కేవీ.శేషగిరిరావు, నిర్వహణ కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రవికుమార్‌ను కలిసిన దామా


ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైసీపీ నేత దామా హనుమంతరావు

అద్దంకి, జనవరి27:అద్దంకి పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, వైసీపీ నేత దామా హనుమంతరావు శనివారం చిలకలూరిపేటలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్‌ను కలిశారు. టీడీపీ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని ఆయన్ను రవి కుమార్ కోరారు.

ఆహ్లాదం .. ఆరోగ్యం .. ఆనందం .. సేవ

● సేవలో వాకర్స్ అసోసియేషన్ ముందంజ

చీరాల, జనవరి 27 : వారంతా వయస్సులో పెద్దవారు. అందులో ఎక్కువ మంది ఆరు పదులు పైబడినవారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యంగా ఉండేందుకు నడక, వ్యాయామాన్ని చేస్తూ ప్రతి రోజు ఉదయం వేళల్లో ఆనందంగా గడపటం వారి దినచర్యలో ఒకటి. తమతో పాటు ఇతరులను కూడా ఆనందంగా ఉంచాలనే ఆలోచనతో వారు కొన్ని సేవా కార్యక్రమాలు కూడా చేస్తుంటారు. వీరు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారటంలో అతిశయోక్తి లేదు. వారే చీరాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు.

చీరాల ఎస్ఆర్ అండ్ వీఎం హైస్కూల్ ప్రాంగణంలో ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్స్ క్రీడాకారులతో రద్దీగా ఉంటుంది. స్కూలు సమయాల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే వాకర్స్, క్రీడాకారులు ఉంటారు. అందులో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎక్కువగా ఉంటారు. వాకర్స్ అసోసియేషన్‌లో మొత్తం 144 మంది సభ్యులు ఉన్నారు. వారంతా ఏడాదికి రూ.1000 రుసుము చెల్లించి అసోసియేషన్‌లో సభ్యులుగా కొనసాగుతుంటారు. కొత్తగా చేరేవారు కూడా ప్రతి ఏడాది రూ.1000 రుసుము చెల్లించాలి. ఆ డబ్బుతో పలు సేవా కార్యక్రమాలు చేస్తుండటం విశేషం. ప్రతి ఏడాది తాము సమీకరించుకున్న సొమ్ముతో పేదలకు, పేదరికంలో ఉంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులకు చేయూత ను అందిస్తుంటారు. ఈ క్రమంలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టాయిలెట్స్‌ను దత్తతకు తీసుకుని వాటిని రోజూ పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలకు అయ్యే ఖర్చును కూడా ఈ సొమ్ము నుంచే ఖర్చు చేస్తుంటారు. ఇదిలా ఉంటే వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఒక మంచి సంప్రదాయాన్ని ఎంచుకున్నారు. అసోసియేషన్ సభ్యుల పుట్టిన రోజులు, పెళ్లి రోజులు వారి, వారికి సంబంధించి ఇతరత్రా ముఖ్యమైన రోజుల్లో వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్యావసర సరుకులు తదితరాలు పంపిణీ చేస్తుంటారు. ఇక ప్రతి పండుగకు ఆ పండుగ విశిష్టతను తెలిపే విధంగా సనాతన సంప్రదాయం ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు చేస్తుంటారు. ఈ క్రమంలో వారు చేపడుతున్న కార్యక్రమాలతో వారు మానసికంగా సంతృప్తి చెందుతుంటే, వారిని చూచి ఆ క్రీడా ప్రాంగణంకు వాకింగ్‌కు, ఇతర క్రీడలలో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులకు స్ఫూర్తిదాయంగా ఉంటుందని చెప్తున్నారు.


వ్యాయామంలో భాగంగా చప్పట్లు, నవ్వులు

పరస్పర సహకారమే .. మా ఆరోగ్యం, ఆనందానికి మూలం



- పోలుదాసు రామకృష్ణ, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, చీరాల

మా అసోసియేషన్‌లో ఉన్న వారిలో ఎక్కువ మంది వయస్సులో పెద్ద వాళ్లమే. నడక ఆరోగ్యప్రదాయని అని నమ్ముతాం. అది వాస్తవం కూడా. నడకతో పాటు చిన్న,చిన్న వ్యాయామాలు చేస్తుంటాం. అసోసియేషన్ సభ్యులు ప్రతి ఏడాది రూ.1000 రుసుము చెల్లించే విధంగా నిబంధన పెట్టుకున్నాం. ఆ సొమ్ముతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మా మధ్య ఉన్న పరస్పర సహకారం సేవకు మూలం. నడక, చెప్పుకునే మాటలు, పరస్పరం పంచుకునే భావోద్వేగాలు మా ఆనందానికి మూలం. అలానే ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ముఖ్యమైన రోజులలో స్వచ్ఛందంగా దాతృత్వంతో ముందుకు రావటం మా సభ్యుల ఔదార్యంగా చెప్పొచ్చు.


బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసీపీ ఖాళీ

● జగన్‌ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారు.
● ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ. జనవరి 27 : ప్రజలలో రోజు రోజుకు పెరుగుతున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కొత్త ఎత్తుగడతో నేను సిద్ధం అని సభలు పెటడం హాస్యాస్పదంగా ఉందని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్‌ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శనివారం బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెం గ్రామంలో అ గ్రామ టీడీపీ నేతలతో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాలలో నేతలు వార్డుల వారీగా ఇంటింటికీ తిరిగి వైసీపీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. అలానే టీడీపీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలానే ఓటర్ల జాబితాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్నికలలో చిత్తు చిత్తుగా ఓడిపోవటం తథ్యం అన్నారు. అన్ని వర్గాల ప్రజలను అన్యాయం చేసి వైసీపీ నేతలు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను కాజేశారని అయన ఆరోపించారు. అబద్ధపు హామీలను ఇష్టానుసారంగా ఇచ్చి ప్రజలను మోసం చేసిందే కాకుండా ఇప్పుడు మాట తప్పటం జగన్ నైజానికి నిదర్శనం అన్నారు. ప్రజలను మరోమారు మోసగించేందుకు నేను సిద్ధం అనే కొత్త పేరుతో జగన్ వస్తున్నారని, ప్రజలు కూడా జగన్‌ను ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని అయన తెలిపారు. ప్రజలలో రోజు రోజుకు టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ నేతలు సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారని, టీడీపీ నేతలు వీటిని నమ్మ వద్దని, రానున్న ఎన్నికలలో టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నేతలు ఏల్చూరి శ్రీనివాసరావు, కొమ్మినేని అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్‌కోసం కలిసి పోరాడదాం

రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీ, జనసేనలు కలిసి పోరాడదామని అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో బల్లికురవ మండలం జనసేన పార్టీ నేతలు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీల సారథ్యంలో రూపొందించిన 11 అంశాల మేనిఫెస్టోను, ప్రజలలోకి తీసుకెళ్లామన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. అలాగే వైసీపీ అవినీతిని, ప్రజలకు చేసిన మోసాలను ఎండగట్టాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వివాదాస్పద అంశాలపై పూర్తి స్థాయి విచారణ తరువాత పార్టీల అధినాయకత్వం సూచనల మేరకు మాత్రమే స్పందించాలని దిశానిర్దేశం చేశారు. ఎన్ని కుట్రలు పన్నినా కలసికట్టుగా ఎదుర్కోవాలని, ఇరు పార్టీల నేతలు ఓటరు జాబితాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూలి బాలకృష్ణ, మురగొండి పూర్ణ, కొండ, ఏలూరి రాజు, గణప మురళి, వల్లెంశెట్టి శ్రీను, బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే రవికుమార్ పరామర్శ

బల్లికురవ. జనవరి 27 : మండలంలోని పలు గ్రామాలలో టీడీపీ కార్యకర్తల కుటుంబాలను శనివారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. బల్లికురవ గ్రామానికి చెందిన మండల పార్టీ మాజీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య భార్య అనురాధ మూడు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలానే వైదన గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేడా వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందగా అయన మృతదేహానికి నివాళులు అర్పించారు. కొమ్మినేనివారిపాలెం గ్రామంలో వెల్లలచెరువు వెంకటేశ్వర్లు అనారోగ్యం బారిన పడగా అయనను పరామర్శించారు. అదే గ్రామంలో కొమ్మినేని వీరయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, కీర్తిపాటి మస్తాన్ అనే కార్యకర్త ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలానే నక్కబొక్కలపాడులో బొల్లా సుందరరావు అనే టీడీపీ కార్యకర్త ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో రవికుమార్ వెంట పలు గ్రామాల టీడీపీ నేతలు ఉన్నారు.


బల్లికురవలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

చక్కగా చదువుకుని ... ఉన్నతంగా ఎదగాలి

● ఎమ్మెల్యే బలరాం, ఎస్పీ వకుల్ జిందాల్


శాంతి కపోతాలను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బలరాం, ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు

చీరాల, జనవరి 27 : విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతంగా ఎదిగి దేశప్రగతిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక సెయింట్‌ఆన్స్ స్కూల్లో గణతంత్ర వేడుకల్లో భాగంగా శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ కార్నివాల్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ముందుగా అతిథులు, స్కూల్ నిర్వాహకులు శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రామారావు, ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సల్లూరి అనిల్, కౌన్సిలర్లు గొట్టిపాటి ఎబినేజర్, కోలా శివ, స్కూల్ నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

చీరాల, జనవరి 27 : మండల పరిధిలోని గవినివారిపాలెంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, వాటిని క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని అన్నారు. గ్రామంలో యువతకు సంబంధించి అటు విద్యా పరంగా, ఇటు క్రీడల పరంగా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ముందుగా వెంకటేష్ వాకర్ సాయంతో నడుస్తూనే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అంతకు ముందు స్థానిక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, సాంబయ్య, కోటి, ప్రసాద్, రామకృష్ణ, కీర్తి వెంకట్రావు, దబ్బుకూటి సుబ్బయ్య, చీదరబోయిన శ్రీను, గ్రామస్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సీడీ ఆవిష్కరణ

అద్దంకి, జనవరి27: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సీడీని శనివారం ఒంగోలులో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆవిష్కరించారు. పంగులూరు మండలం కశ్యాపురంకు చెందిన సినీ నిర్మాత, రియల్ ఎస్టేట్ వ్యాపారి ధూళిపాళ్ళ కల్యాణచక్రవర్తి ఈ సీడీని రూపొందించారు. ఒంగోలులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి అద్దంకి నుంచి ఆయన తన అనుచరులతో వెళ్ళి షర్మిలను కలిశారు.


పీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సినీ నిర్మాత ధూళిపాళ్ళ కల్యాణచక్రవర్తి

30 వతేదీన గన్నవరం రానున్న భువనేశ్వరి

యద్దనపూడి, (మార్టూరు) జనవరి 27: మండలంలోని గన్నవరం గ్రామంలో ఈ నెల 30వతేదీ మంగళవారం రాత్రి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఓ కుటుంబాన్ని పరామర్శించనున్నారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నన్నపనేని రంగయ్య చౌదరి శనివారం ఓ పకటనలోతెలిపారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులను నమోదు చేసి జైలుకు పంపిన సమయంలో గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన టెక్కెం నాగేశ్వరరావు అనే పార్టీ అభిమాని తీవ్ర మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందారు. దాంతో ఆయన కుటుంబసభ్యులను నారా భువనేశ్వరి పరామర్శించనున్నారు.


ఏపీసీపీఎస్ఏ స్టిక్కర్స్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు మురళీమోహన్

సీపీఎస్‌ను రద్దు చేసి సీఎం మాట నిలబెట్టుకోవాలి

అద్దంకిటౌన్, జనవరి 27: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్‌ను రద్దు చేసి మాట నిలబెట్టుకోవాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీసీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏపీసీపీఎస్ఏ స్టిక్కర్స్‌ను ఆ యన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామా నాగేశ్వరరావు, మల్లికార్జున, ప్రసాద్, నజీర్, కరిమూన్ తదితరులు పాల్గొన్నారు.

1న ఏపీఈఆర్‌సీ ప్రజాభిప్రాయ సేకరణ

అద్దంకిటౌన్, జనవరి 27: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్‌సీ) ఆధ్వర్యంలో విద్యుత్‌పంపిణీ, ధరలపై ఫిబ్రవరి 1వ తేదీన అద్దంకిలోని శింగరకొండ రోడ్డు విద్యుత్ భవనంలో విశాఖపట్నం నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కోసం వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుందని ఈఈ నల్లూరి మస్తాన్‌రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అద్దంకి డివిజన్ పరిధిలోని ప్రజలు, వినియోగదారులు ఈ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను తెలపొచ్చని మస్తాన్‌రావు కోరారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ. 20వేల ఆర్థిక సాయం


రూ.20వేలు అందిస్తున్న మోహనరావు

ఇంకొల్లు, జనవరి 27: దుద్దుకూరు గ్రామానికి చెం దిన ప్రవాసాంధ్ర వైద్యు లు డాక్టర్ చిగురుపాటి రవీంద్రబాబు, డాక్టర్ శిరీష అదే గ్రామంలోని ఈసీఐ చర్చి ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు రూ.20 వేలు ఆర్థిక సహా యం అందజేశారు. విదేశాలలో ఉన్న వీరు అందజేసిన సహాయాన్ని వారి కుటుంబసభ్యులు చిగురుపాటి మోహనరావు శనివారం కొమ్మూరి అంజియ్య, ఉసురుపాటి హనుమయ్యలకు అందించారు. ఆర్థిక సహాయం అందించిన దాతలను గ్రామస్థులు అభినందించారు.

విద్యార్థినికి విశ్రాంత ఎంఈవో నగదు బహూకరణ

మార్టూరు, జనవరి 27: మండలంలోని ఇసుకదర్శి జడ్పీ హైస్కూల్లో గత ఏడాది 10 వతరగతి పరీక్షలలో ఆయేషా అనే విద్యార్థిని ప్రథమ స్థానం సాధించింది. దీంతో విశ్రాంత ఎంఈవో ఎం. పిచ్చయ్య శర్మ ఆ విద్యార్థినికి రూ.5 వేలు బహుమతిని అంద జేశారు. ఆయన ఈ మొత్తాన్ని శనివారం స్కూల్లో విద్యార్థిని తండ్రి కి అందించారు.

స్వచ్ఛందంగానే భూములను అప్పగించా

● అవ్వారు ముసలయ్య

చీరాలటౌన్, జనవరి 27 : చీరాల భావనారుషి దేవస్థానానికి సంబంధించిన భూములను స్వచ్ఛందంగానే ఎండోమెంట్ శాఖకు అప్పగించానని వైసీపీ చీరాల నేత, బీసీ కమిషన్ మాజీ సభ్యులు అవ్వారు ముసలయ్య శనివారం తెలిపారు. అయితే కొంతమంది కక్షపూరితంగానే దుష్ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. సుమారు 44 ఏళ్లగా వాటిని ఎటువంటి ఆక్రమణలు జరగనీయకుండా రక్షించి నేడు అప్పగించానని తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థిక సాయం



విద్యార్థి కుటుంబసభ్యులకు సాయం అందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

అద్దంకిటౌన్, జనవరి 27: అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థికి అద్దంకిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల తరపున ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ క్యాన్సర్ వ్యాధితో వైద్యశాలలో చికిత్స పొందుతున్న ముత్తకూరి సత్యనారాయణ ప్రసాద్‌కి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం, ఇంటర్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు కలిసి రూ.22 వేల ఆర్థికసాయాన్ని విద్యార్థి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. అలాగే గతంలో ఈ కళాశాలలో చదివి ప్రస్తుతం మెడిసన్ చదువుతున్న జాగర్లమూడివారిపాలెంకు చెందిన తెలగతోటి గోపీనాథ్ ఫీజుల కోసం రూ.23వేలు అందించామని శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయం అన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో సేవా పురస్కారాలు


డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడును సన్మానిస్తున్న దృశ్యం

పర్చూరు, జనవరి 27: వివిధ వృత్తుల్లో నిబద్ధతతో ప్రజలకు విశేష సేవలందించే పలువురికి రోటరీ సేవా పురస్కార్‌లో భాగంగా రోటరీ క్లబ్‌ఆఫ్ పర్చూరు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సేవా పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తల్లి అమ్మవారి దేవస్థాన ఈవో, హాదీరాంజీ మఠం తిరుమల ఈవోగా విధులు నిర్వహిస్తున్న పర్చూరు గ్రామానికి చెందిన డిప్యూటీ కలెక్టర్ కఠారి రమేష్ నాయుడుతోపాటు వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురిని దుశ్శాలువాతో సత్కరించి అవార్డులను అందజేశారు. ముఖ్య అతిథులుగా రోటరీ మాజీ గవర్నర్ అన్నె రత్నప్రభాకర్, లంకా రఘురామిరెడ్డి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు నాగబైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, రావి సత్యనారాయణ, కొల్లా నరేంద్రకుమార్, కోటా శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, పోలిశెట్టి చంద్రశేఖర్‌రావు, దండా శ్రీనివాసరావు, ఎం.రామ్మోహన్‌రావు, తోకట కృష్ణమోహన్, రాజగోపాల్‌రెడ్డి, కాసా అశోక్ తదితరులు పాల్గొన్నారు.


అక్రమ మద్యం సీసాలను రోడ్డు రోలర్‌తో తొక్కిస్తున్న పోలీసులు

1,645 మద్యం సీసాలు ధ్వంసం


సంతమాగులూరు, జనవరి 27: మండలంలోని పలు గ్రామాలలో అక్రమ మద్యం విక్రయిస్తూ పట్టుబడిన 1,645 మద్యం బాటిళ్ళను డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ధ్వంసం చేశారు. సంతమాగులూరు మండలంలో 2017 వ సంవత్సరం నుంచి 13 కేసులలో 1,645 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆయా మద్యం సీసాలను శనివారం డీఎస్పీ వెంకటేశ్వర్లు సమక్షంలో రోడ్డు రోలర్‌తో తొక్కించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ విద్యాసాగర్

గ్రామ సంఘాలతో జలజీవన్ పనులు

● ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ విద్యాసాగర్

పర్చూరు, జనవరి 27: గ్రామ సంఘాల ద్వారా జలజీవన్ పనులకు కార్యాచరణకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సీహెచ్ విద్యాసాగర్ అన్నారు. పర్చూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో పర్చూరు, అద్దంకి, చీరాల నియోజకవర్గ పరిధిలోని 13 మండలాల అధికారులతో జలజీవన్ పనులపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈఈ మాట్లాడుతూ సంఘాల ద్వారా 970 పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2లక్షల కుళాయిలు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తమశాఖ పరిధిలోని ఉన్న 27 నీటి నిర్వహణ పథకాలకు సంబంధించి చేపట్టిన పనులకు రూ.4కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. త్వరలో బిల్లులను చెల్లించే విధంగా నివేదిక అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీఈలు రమేష్, వేణుగోపాల్, జేఈలు, సిబ్బంది పాల్గొన్నారు.



బీజేపీ క్లస్టర్-4 ఇన్‌చార్జిగా సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జనవరి 27: రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలను ఐదు క్లస్టర్‌లుగా విభజించి క్లస్టర్లకు ఇన్‌చార్జి, కో ఇన్‌చార్జిలను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి శనివారం రాత్రి జాబితా విడుదల చేశారు. అందులో భాగంగా ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలను క్లస్టర్-4గా విభజించి ఆ క్లస్టర్‌కు ఇన్‌చార్జిగా తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిని నియమించారు. అలాగే తిరుపతి ప్రాంతానికి చెందిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్‌ను క్లస్టర్-4 కోఇన్‌చార్జిగా నియమించారు.



షర్మిలకు స్వాగతం పలికేందుకు తరలివచ్చిన కాంగ్రెస్ కేడర్



శ్రేణులకు అభివాదం చేస్తున్న పీసీసీ చీఫ్ షర్మిల

‘కృష్ణపట్నం’పై సమాధానం చెప్పండి!

- ప్రభుత్వం, మంత్రి జవాబు ఇవ్వాలి
- ఫ్లెక్సీలు తొలగిస్తే భయపడతామా!?
- వైసీపీ నాయకుల వెన్నులో వణుకు మొదలైంది!
- ప్రభుత్వంపై విరుచుకుపడ్డ షర్మిల
- ఒక్కో కార్యకర్త సైనికుడిగా మారాలని పిలుపు
- నెల్లూరుకు తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

పోర్టులో కంటైనర్ కార్గో తరలిస్తే రాష్ట్రంపై తీవ్ర ప్రభావం

నెల్లూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : ‘గంగవరం పోర్టును వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంచి ఉద్దేశంతో నిర్మిం చారు. 30 సంవత్సరాల్లో ఆ పోర్టు పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోకి వస్తుందని ఆశించారు. కానీ 15 ఏళ్ల గడిచాక వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రూ.70 వేల కోట్ల విలువ చేసే పోర్టును కేవలం రూ.600 కోట్లకు అదానీకి అప్పజె ప్పారు. ఇప్పుడు కృష్ణపట్నం పోర్టును కూడా అదే తరహాలో అదానీకి కట్టబెట్టారు. ఈ పోర్టు నుంచి కంటైనర్ కార్గోను అదానీ యాజమాన్యం తరలిస్తోంది. ఇది జరిగితే 10 వేల కుటుంబాలు ప్రత్యక్ష ఉపాధి కోల్పోయి రోడ్డున పడడంతోపాటు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇదెక్కడి న్యాయం? దీనిపై మాట్లాడేం దుకు బాధితులు వెళితే మంత్రి కనీసం పలకడం లేదట. అదానీ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది? దీనిపై ప్రజలకు సమాధా నం చెప్పాలి’ అంటూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టాక జిల్లాల పర్యటనలు చేస్తున్న ఆమె శనివారం నెల్లూరుకు చేరుకున్నారు. ఒంగోలు నుంచి రోడ్డు మార్గాన సాయంత్రం 4 గంటల సమయంలో కోవూరుకు చేరుకున్న షర్మిలకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగ తం పలికాయి. అక్కడి నుంచి బైకులు, కార్లతో భారీ ర్యాలీగా ఇందిరా భవన్‌కు చేరుకున్నారు. అనంతర షర్మిల కార్యకర్త లతో సమావేశమయ్యారు. ఈ సందర్భం గా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడి రాష్ట్ర ప్రభుత్వ పనితీరును షర్మిల ఎండగట్టారు.



● ఇందిరా భవన్‌కు కళ

దశాబ్ద కాలం క్రితం వరకు పెద్ద నాయకులు, కార్యకర్తలతో సందడిగా కనిపించిన ఇందిరా భవన్ (కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం) రాష్ట్ర విభజన తర్వాత బోసిపోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దయనీయంగా మారడంతో ఒక్కొక్కరుగా ఇతర పార్టీల్లోకి వలస వెళ్లిపోయారు. దీంతో ఇందిరాభవన్ వార్తల్లో లేకుండా పోయింది. అయితే శనివారం ఒక్కసారిగా కళకళలాడిపోయింది. నాయకులు, కార్యర్తలతో కిక్కిరిసిపోయింది. వైఎస్ షర్మిల పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి జిల్లాకు వస్తున్న నేపథ్యంలో జిల్లా నలుమూలల నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇందిరా భవన్‌కు చేరుకున్నారు. షర్మిల మాట్లాడు తున్నప్పుడు శ్రేణులు ఉత్సాహంగా కనిపిం చాయి. చివరగా షర్మిలను సన్మానించేందుకు నాయకులు, కార్యకర్తలు పోటీపడ్డారు.

● నేను సిద్ధం.. మీరు సిద్ధమా!?

‘నేను నెల్లూరుకు వస్తున్నానని మా ఫ్లెక్సీలను తొలగించారు. కలెక్టర్ సహా మమ్మల్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. వైసీపీకి భయం పట్టుకుంది. సోషల్ మీడియాలో నన్ను తిట్టిపోస్తున్నారు. అంటే వైసీపీ నాయకుల వెన్నులో వణుకు మొదలైంది. ఎవరికీ భయపడేది లేదు. పేదలకు న్యాయం చేసేందుకు ఎంత వరకైనా పోరాడుతాం. నేను సిద్ధం.. మీరు సిద్ధమా..’ అంటూ కార్యకర్తల్లో షర్మిల జోష్ నింపే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్‌తోనే ప్రజలకు, రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని చెప్పారు. ఒక్కో కార్యకర్త ఒక్కో సైన్యంగా మారి రానున్న 70 రోజులు కష్టపడాలని పిలుపునిచ్చారు. నేడు రాష్ట్రంలో వ్యవసాయం దండగగా మారిందని వ్యాఖ్యానించారు. చాలా చోట్ల పంటలు వేయడం లేదని, కనీసం ప్రాజెక్టుల నిర్వహణ కూడా చేయడం లేదని షర్మిల దుయ్యబట్టారు. మరి రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎవరిని ఉద్ధరించారని ప్రశ్నించారు. అంతకముందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్ కే రాజు మాట్లాడుతూ ఉద్యమాలకు పురిటిగడ్డ నెల్లూరు అని పేర్కొన్నారు. తాను నాలుగేళ్లపాటు నెల్లూరుకు కలెక్టర్‌గా పని చేశానని, ఆనాడు అక్షర చైతన్యం, సారా ఉద్యమాలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని గుర్తు చేశారు. ఆ వీర మహిళల ఉద్యమ స్ఫూర్తితో జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా తాము పార్టీ మారలేదని గుర్తు చేశారు. రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరం పని చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో షర్మిలతోపాటు సీడబ్ల్యూసీ సభ్యుడు ఎన్ రఘువీరారెడ్డి, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు జేడీ శీలం, పల్లంరాజు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలీ, మాజీ ఎమ్మెల్యే సీవీ శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




నెల్లూరు నగర శివార్లలో షర్మిలకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

అక్రమ అరెస్టుల తరువాత తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడానికి, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ప్రజలను చైతన్యపరచడానికి ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదివారం సింహపురి గడ్డ నుంచి ఎన్నికల సమరశంఖం పూరించనున్నారు. నగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి ప్రభుత్వ కళాశాల మైదానంలో ఉదయం 10 గంటలకు ‘రా.. కదలి రా!’ పేరిట జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయడానికి జిల్లా నాయకత్వం సర్వశక్తులూ ఒడ్డుతోంది. చంద్రబాబు సభతో కార్యకర్తలను ఎన్నికల సమరోన్ముఖులను చేసే దిశగా సాగనుంది.

రా.. కదలిరా!

సమరశంఖం పూరిద్దాం!

- టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా చంద్రబాబు పర్యటన
- విపత్కర పరిస్థితుల అనంతరం ఎన్నికలకు సన్నద్ధం
- నెల్లూరులో నేడు బహిరంగ సభ
- భారీ ఏర్పాట్లు చేసిన జిల్లా నాయకత్వం



నెల్లూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తొలి నుంచి టీడీపీ పోరాడుతూనే ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ వేధింపులు, అక్రమ కేసులను ఎదుర్కొని ధీటుగా నిలబడింది. నిరంతర పోరాటాల క్రమంలో నాలుగేళ్ల తరువాత టీడీపీ బలం పుంజుకోవడం ప్రారంభించింది. సీఎం, వైసీపీ అధినేత జగన్ వైఖరితో పొగసలేని ఆ పార్టీకి చెందిన ముగ్గురు బలమైన ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తిరుగుబాటు ప్రకటించారు. అప్పటి నుంచి జిల్లాలో వైసీపీ బలహీనపడటం, టీడీపీ బలపడటం మొదలయ్యింది. ఈ ముగ్గురి తిరుగుబాటుతో వైసీపీ నాయకుల్లో ఆ పార్టీ అధినాయకత్వం పట్ల ఉన్న వ్యతిరేకత వ్యక్తం కాగా, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో ప్రజల్లో, ముఖ్యంగా యువతలో వైసీపీ పట్ల ఉన్న వ్యతిరేకత స్పష్టమయ్యింది. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడగలిగే శక్తి టీడీపీకి మాత్రమే ఉందనే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా ప్రజలు స్పష్టం చేశారు. అప్పటి నుంచి శరవేగంగా ఊపం దుకున్న తెలుగు దేశం పార్టీ నారా లోకేష్ యువగళం పాదయాత్రతో మరింత ఊపు పెంచుకుంది. ఉమ్మడి జిల్లా పరిధిలో లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహపడ్డాయి. ఒక్కమాటలో చెప్పాలంటే యువగళం పాదయాత్రతోనే జిల్లాలో ఎన్నికల వాతావరణం వచ్చేసింది. అయితే ఊహించని విధంగా జరిగిన చంద్రబాబు అక్రమ అరెస్టు జిల్లా టీడీపీ శ్రేణుల ఉత్సాహంపై నీళ్లు చల్లింది. అప్పటి వరకు ఎన్నికల మూడ్‌లో ఉన్న టీడీపీ శ్రేణులు ఆత్మరక్షణ స్థితికి చేరుకున్నారు. చంద్రబాబు విడుదల కోసం దీక్షలు కొనసాగిస్తూనే, మరోవైపు పార్టీ భవిష్యత్తు పట్ల ఆందోళన చెందుతూ వచ్చారు. చంద్రబాబు విడుదలతో ఊపిరి పీల్చుకున్నారు కానీ యువగళం నాటి ఉత్సాహాన్ని తిరిగి తెచ్చుకోలేక పోయారు. పార్టీ శ్రేణులు కోల్పోయిన ధైర్యాన్ని తిరిగి నింపడానికి, రాష్ట్ర భవిష్యత్తు పట్ల ప్రజల్లో భరోసా నింపడానికి అటు కార్యకర్త లను, ఇటు ప్రజలను ఎన్నికల వైపు సమ రోన్ముఖులను చేయడానికి రా...కదలిరా..! అనే నినాదంతో చంద్రబాబు పర్యటనలు మొదలు పెట్టారు. అందులో భాగంగా ఆదివారం సింహపురి గడ్డపై నుంచి చంద్రబాబు ఎన్నికల సమర శంఖం పూరించ నున్నారు. అక్రమ అరెస్టు తరువాత తొలిసారిగా జిల్లాకు వస్తున్న అధినేతకు భారీ స్థాయిలో స్వాగతం పలకడానికి, కనీవినీ ఎరుగని రీతిలో సభను విజయవంతం చేయడానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేశారు.



ఎస్వీజీఎస్ మైదానంలో రూపుదిద్దుకున్న సభా వేదిక

● సభకు విస్తృత ఏర్పాట్లు

ఎస్వీజీఎస్ మైదానంలో చంద్రబాబు సభ కోసం టీడీపీ జిల్లా నాయకత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి హెలికాప్టర్‌లో కనుపర్తి పాడు జడ్పీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు ఉదయం 11.30 గంటలకు చంద్ర బాబు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన సభా వేదికకు వస్తారు. మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగిస్తారు. భోజన విరామం అనంతరం జిల్లా నాయకులతో మాట్లాడి కర్నూలు జిల్లా పత్తికొండకు హెలికాప్టర్‌లో వెళతారు. కాగా, సభా వేదికను సిద్ధం చేయడంతో పాటు తరలివచ్చే నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, ఇతర ముఖ్య నేతలు శనివారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో శ్రేణులు, అభిమానులు, ప్రజలు బహిరంగ సభకు హాజరయ్యేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

- చేజర్లలో యథేచ్ఛగా తెల్లరాయి అక్రమ రవాణా
- ప్రభుత్వ, ప్రైవేటుతోపాటు ఆలయ, అటవీ భూములనూ వదలని వైనం
- తెర వెనుక అధికార పార్టీ నేతల అండ
- నెల మామూళ్లతో పట్టించుకోని యంత్రాంగం

అడిగేది ఎవరు..

అడ్డుకునేది ఎవరు!?

‘మమ్మల్ని అడిగేదెవరు.. అడ్డుకునే దెవరు!?’ అన్నరీతిలో చేజర్ల మండలంలో అధికార పార్టీ నాయకులు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములతో పాటు ఆలయం, అటవీ భూముల్లో ఇష్టారాజ్యంగా తవ్వి అక్రమ మైనింగ్ చేస్తూ ప్రకృతి సంపదను దోచేస్తు న్నారు. అక్రమార్కులకు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారుల అండదండలు ఉండ టంతో వారి ఆగడాలు శ్రుతి మించుతున్నాయి.



కోటితీర్థం గ్రామంలోని కోటీశ్వరాలయ భూముల్లో తెల్లరాయిని వెలికి తీస్తున్న ఎక్స్‌కవేటర్

చేజర్ల, జనవరి 27 : మండలంలోని కోటితీర్థం, టీకేపాడు, కొలప నాయుడుపల్లి, చిత్తలూ రు వావిలేరు, మడపల్లి, కాకివాయి, పాడేరు, చేజర్ల ఆదురుపల్లి, పాతపాడు, ఓబు లాయపల్లి తదితర గ్రామాలలో తెల్లరాయి నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. పట్టా భూముల్లో ఉన్న క్వార్ట్జ్‌ను అమాయక రైతులకు ఎంతోకొంత నగదు ఇచ్చి తవ్వకాలు జరుపుతు న్నారు. ఇక ప్రభుత్వ భూ ముల్లో మైనింగ్ మాఫియా ఇష్టారాజ్య మైంది. ప్రజా ప్రతినిధుల అండతో అధికారులకు మామూళ్లు అందజేసి తవ్వకాలు జరు పుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ప్రభుత్వ ప్రైవేటు భూములలో మాత్రమే జరిగే మాఫియా కార్యకలాపాలు ప్రస్తుతం ఆలయ, అటవీ భూములను కూడా వదిలి పెట్టడంలేదు. జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటితీర్థం గ్రామంలోని కోటీశ్వరా లయానికి చెందిన 125 ఎకరాల భూమితో పాటు అటవీ భూము లు చేజర్ల, కలువాయి సరిహద్దు లోని కోటితీర్థం గ్రామ సమీ పంలో ఉన్నాయి. గ్రామానికి దూరంగా ఉండటంతో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కొన్నిరోజులుగా ఆలయ భూములతోపాటు అటవీ భూములలో అక్రమంగా మైనింగ్ సాగిస్తున్నారు. ఈ క్రమంలో గత నెల 16 తేదీ పొలాలను కౌలుకు తీసుకున్న రైతులు అటుగా వెళ్ళడంతో విషయం వెలుగులోకి వచ్చి ఆలయ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు భూముల వద్దకు వెళ్లేసరికి అక్కడ ఉన్న యంత్రాలను మరో ప్రాంతాలకు తరలించేశారు. ఇక అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న తవ్వకాలపై ఆ శాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. వారం రోజుల నుంచి రాత్రింబవళ్లు భారీ యంత్రాలను వినియోగించి తెల్లరాయిని వెలికి తీస్తున్నారు. అక్కడి నుంచి పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా సరిహద్దు దాటించేస్తున్నారు. ఇక్కడ తవ్విన క్వార్ట్జ్‌ను టన్ను రూ.3,300 లకు విక్ర యిస్తున్నట్లు సమాచారం. ఇక నెల మామూళ్ల కింద సుమారు రూ.1.8 లక్షలు అధికారులకు అందుతున్నట్లు తెలుస్తోంది. ఇకనైనా దేవదాయ, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు స్పందించి అక్రమ మైనింగ్ చేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అటవీ భూమిలో తవ్వకాలకు వినియోగిస్తున్న భారీయంత్రం



శుక్రవారం రాత్రి టిప్పర్లలో తరలిపోతున్న తెల్లరాయి

‘పొగాకు’ కోసం భగీరథ యత్నం



ఆయిల్ ఇంజన్‌తో పొలాలకు నీటి తరలింపు

కందుకూరు : పొగతోటలను కాపాడుకునేందుకు రైతులు భగీరథయత్నం చేస్తున్నారు. వాతావరణం అనుకూలించక గిడసబారుతున్న పొగతోటల పెరుగుదల కోసం రూ.లక్షలు వ్యయం చేస్తుండటమే గాక రేయింబవళ్లు పొలాల్లోనే జాగారం చేస్తున్నారు. ఓ వైపు దట్టంగా కురుస్తున్న మంచు, మరోవైపు చిమ్మచీకట్లో విషపురుగుల భయాన్ని కూడా పక్కనపెట్టి పొగతోటలకు తడి అందించేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. కుంటల్లో చెరువుల్లో, వాగుల్లో వంకల్లో ఎక్కడ నీటిజాడ కనిపించినా ఈ నీటిని తమ పొగతోటలకు తరలించి తడి ఇవ్వటానికి సిద్ధపడుతున్నారు. రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నీటిని తాత్కాలిక పైపులైన్ల ద్వారా తరలించటానికి సిద్ధపడుతున్నారు. దీంతో ఒకేదఫా అంతదూరం ఇంజన్ల ద్వారా నీటి తరలింపు సాధ్యం కాదు కనుక మధ్యమధ్యలో చిన్నచిన్న గుంతలు తీసి ఆ గుంతలకు ఒక ఇంజనుతో అక్కడి నుంచి తమ చేను వరకు మరో ఇంజనుతో నీటిని తరలించి తడులు ఇస్తున్నారు. దీనికితోడు అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటికోసం పోటీలు పడుతున్న పరిస్థితి కావటంతో రేయింబవళ్లు నీరు కడుతున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు ఆశించిన ధరలు లభించకపోతే తీవ్రంగా నష్టపోక తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

శిథిలావస్థలో ప్రభుత్వ కార్యాలయాలు

బిక్కుబిక్కుమంటూ సిబ్బంది విధులు



శిథిలావస్థలో ఉన్న తహసీల్దారు కార్యాలయం

ఉదయగిరి, జనవరి 27: ఉదయగిరిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరడంతో బిక్కుబిక్కుమంటూ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో, తహసీల్దారు, సబ్‌ట్రెజరీ, హౌసింగ్, గ్రంథాలయం, విద్యుత్ కార్యాలయ భవనాలు శిథిలావస్థకు చేరాయి. కాగా, వృథాగా ఉన్న భవనాలను వినియోగంలోకి తీసురాకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగా, అగ్రిల్యాబ్ భవనాన్ని 2023లో రూ.48 లక్షలతో నిర్మించారు. ప్రారంభించినప్పటికీ భవనంలో సేవలు అందుబాటులోకి రాక నిరుపయోగంగా మారింది. అలాగే గతేడాది రూ.1.08 కోట్లతో నిర్మించిన సబ్ ట్రెజరీ కార్యాలయం వాడుకలోకి రాక నిరుపయోగంగా మారింది. అ సంపూర్తిగా నిర్మించిన కార్యాలయంలో నేటికీ సేవలు అందుబాటులోకి రాలేదు. రూ.38 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం ఏడాదిగా ప్రారంభోత్సవానికి నోచుకోక నిరుపయోగంగా ఉంది. ఈ భవనంలో రంగులు వెలసి చుట్టూ ముళ్లపొదలతో కార్యాలయ ఆవరణ చిట్టడవిలా తయారైంది. లక్షలతో నిర్మించిన ఈ భవనాలు వృథాగా విడిచిపెట్టడంపై విమర్శలకు తావిస్తోంది. తహసీల్దారు, ఎంపీడీవో, సబ్ ట్రెజరీ, బీఎస్ఎన్ఎల్, గ్రంథాలయం, హౌసింగ్ కార్యాలయ భవనాలు స్లాబ్ పెచ్చులూడి పడుతుండడంతో ఎప్పుడు కూలుతాయోనని భయాందోళన నడుమ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. భవనాలను వాడుకలోకి తీసుకురావాలని సిబ్బంది కోరుతున్నారు.

వెంగమాంబకు ప్రత్యేక పూజలు



ప్రచార రథానికి స్వాగతం పలుకుతున్న మహిళలు

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జనవరి 27: ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా శనివారం దుత్తలూరు వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీవెంగమాంబ పేరంటాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఉషశ్రీ, ఆలయ ఉప ప్రధాన అర్చకులు బెల్లంకొండ పెద్దభద్రయ్య, గ్రామస్థులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి టెండర్ల పూర్తి

ఉదయగిరి, జనవరి 27: నియోజకవర్గంలోని పలు రోడ్ల నిర్మాణానికి టెండర్లు పూర్తయినట్లు ఆర్‌అండ్‌బీ డీఈ చక్రధర్‌రావు శనివారం తెలిపారు. నందవరం కూడలి నుంచి 16వ కిలోమీటర్ వరకు రూ.6 కోట్లు, ఆదిమూర్తిపురం నుంచి గోళ్లవారిపల్లి రోడ్డు వరకు రూ.3 కోట్లకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు.

సిమెంట్‌రోడ్డు పనుల ప్రారంభం

ఉదయగిరి రూరల్, జనవరి 27: మండలంలోని కృష్ణంపల్లి గ్రామంలో సిమెంట్‌రోడ్డు పనులను ఎంపీడీవో ఈశ్వరమ్మ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కి ప్రమీల, సొసైటీ మాజీ అధ్యక్షుడు మూలె వినయ్‌రెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, నాయకులు కొండ్రెడ్డి వీరారెడ్డి, కల్లూరి కృష్ణారెడ్డి, గొల్లపల్లి తిరుపతి, వీరశేఖర్‌రెడ్డి, వెంగళరెడ్డి, వినయ్‌రెడ్డి, ఈవోపీఆర్డీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం

సంగం, జనవరి 27: మండలంలోని వెంగారెడ్డిపాళెంలో పంచాయతీ నిధులతో డ్రైనేజి నిర్మాణానికి శనివారం శ్రీకారం చుట్టారు. గడప గడప నిధులతో నిర్మించాలని సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి భావించారు. అయితే సిద్దీపురం సచివాలయం పరిధిలో ఉన్న ఈ గ్రామానికి నిధులు కేటాయించలేదు. దీంతో పంచాయతీ నిధులతోనే డ్రైనేజి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

విద్యార్థులకు విజయ దీపికల పంపిణీ

ఉదయగిరి, జనవరి 27: మండలంలోని గడ్డంవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విజయ దీపికలను ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య శనివారం అందజేశారు. స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకొని పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

చేతిరాత పోటీల్లో కావలియడవల్లి విద్యార్థినుల ప్రతిభ

ఏఎస్ పేట, జనవరి 27: ఇటీవల నెల్లూరులో చేతిరాత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో కావలిఎడవల్లి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు ప్రతిభ చూపారని హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వరరావు శనివారం ప్రకటనలో తెలిపారు. పోటీలలో హైస్కూల్ విద్యార్థినులు వర్షిత, హర్షిణి ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందుకున్నారని తెలిపారు. వారిని శనివారం ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్ దినోత్సవం

ఉదయగిరి రూరల్, జనవరి 27: పట్టణంలో శనివారం ఎలక్ట్రీషియన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్స్ యూనియన్ సభ్యులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్స్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెండు గొర్రెల మృతి

మర్రిపాడు, జనవరి 27: గొర్రెల మందపై 12 కేవీ విద్యుత్ వైరు తెగిపడటంతో విద్యుదాఘాతంతో రెండు గొర్రెలు మృతిచెందాయి. సబ్‌స్టేషన్‌లో త్రీఫేస్ విద్యుత్ సరఫరా వదలటంతో ట్రిప్ అయ్యి లైన్ తెగి పడినందున ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. 30వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు రైతు గంగినేని తిరుపతయ్య వాపోయారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ఆత్మకూరు, జనవరి 27: ఇటీవల పట్టణంలో మృతి చెందిన నలుగురి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 10వేల వంతున కంచి పరమేశ్వరరెడ్డి ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కౌన్సిలర్లు దగుమాటి శివకోటారెడ్డి, రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయుడు కేవీ శేషారెడ్డి, రాంపల్లి ప్రసాద్‌రెడి పా ల్గొన్నారు.

11న టాలెంట్ టెస్ట్



మాట్లాడుతున్న అపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీల్‌కుమార్ తదితరులు

ఆత్మకూరు, జనవరి 27 : అపస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని 10వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 11వ తేదీన టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు అపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అనీల్‌కుమార్ తెలిపారు. స్థానిక మేధా హైస్కూల్‌లో శనివారం టాలెంట్ టెస్ట్‌కు సంబంధించి డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని, గణితం, సైన్స్, సోషల్, ఇంగ్లీషు సబ్జెక్టులకు సంబంధించి పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.

రెవెన్యూ సదస్సులో అర్జీల వెల్లువ



అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్

కలువాయి, జనవరి 27: కలువాయి తహసీల్దారు కార్యాలయ ఆవరణలో శనివారం కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలకు సంబంధించి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ దరఖాస్తులు స్వీకరించారు. రైతులు పెద్దఎత్తున భూ సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, జడ్పీటీసీ బి అనిల్‌కుమార్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్, వైసీపీ మండల కన్వీనర్ ఎం కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ వీ సంజనాసిన్హా, ఆత్మకూరు ఆర్డీవో మధులత, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

వింజమూరు, జనవరి 27 : మండల పరిషత్ అధ్యక్షుడు ఐ మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావశంలో అన్ని శాఖల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధిని సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ చాంద్‌బాషా, ఎంపీటీసీ సభ్యులు సుమలత, హైమావతి, ప్రసన్న, వంశీ, రత్నమ్మ, పల్లాల కొండారెడ్డి, ఆనంగి రమణయ్య, సాదం మౌనిక, బుక్కాపురం సర్పంచ్ రసూల్, కాటేపల్లి సర్పంచ్ విజయలక్ష్మీ, మండల స్థాయి అధికారులు కాటం రమణారెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మూలె పద్మజా వినయ్‌రెడ్డి

ఉదయగిరి, జనవరి 27: రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు తాగునీటి సమస్యపై దృష్టి సారించాలని ఎంపీపీ మూలె పద్మజావినయ్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో మంచినీటి పథకాల నిర్వహణ, చేతిపంపుల ఏర్పాటు, మురికి కాలువలు, సిమెంట్‌రోడ్డు నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. సమావేశానికి హాజరుకాని వివిధ శాఖల అధికారులపై చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకుముందు వివిధ శాఖల అధికారులు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఓబులరెడ్డి, సాహిత్యా అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్‌రెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ మూలె వినయ్‌రెడ్డి, ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఎంఈవో టీ శ్రీనివాసులు, డీటీ ఫజియా తదితరులు పాల్గొన్నారు.

'కేశమనేనిపల్లి రైతులపై ఆరోపణలు తగదు'

కలువాయి, జనవరి 27: కేశమనేనిపల్లిలో వివాదాస్పద భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు ఆ గ్రామానికి చెందిన రైతులు, వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణపై చేసిన ఆరోపణలను శనివారం కలువాయి మండల టీడీపీ నాయకులు, రైతులు తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ భూముల వ్యవహారం కోర్టులో ఉందని, అలాంటప్పుడు ఈ భూములు ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు జీ వెంకటేశ్వర్లు నాయుడు, నియోజకవర్గ కార్యదర్శి గడ్డం కిషోర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ అందజేత

ఆత్మకూరు, జనవరి 27: ఆడుదాం అంధ్రా టోర్నమెంట్‌లో ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన వారికా శనివారం అధికారులు ట్రోఫీలు, మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. షటిల్ బ్యాడ్మింటన్‌లో ఆత్మకూరు జట్టు, క్రికెట్‌లో మర్రిపాడు, కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్‌లో సంగం మండలం జట్టు, ఖోఖోలో ఏఎస్‌పేట జట్టు విజేతలుగా నిలిచారు. విన్నర్స్‌గా నిలిచిన జట్లన్నీ జిల్లాస్థాయిలో జరుగు పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించినట్లు వారు తెలిపారు.

వింజమూరు : ఆడుదాం అంధ్ర పోటీల్లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో ఉదయగిరి జట్టు విజేతగా నిలిచింది. రెండో స్థానాన్ని సీతారామపురం జట్టు బహుమతులను అందుకున్నారు. వింజమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ

ఏఎస్ పేట, జనవరి 27: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మహిళలకు ఆసరా చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, ఎంపీపీ పద్మజారెడ్డి, రాజవోలు సొసైటీ చెర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ చెర్మన్ నరసింహరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సందాని, నాయకులు షేక్ జిలానీబాషా, కోటిరెడ్డి, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరం : స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పొదుపు మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పొదుపు రుణాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సువర్ణమ్మ, జడ్పీటీసీ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఎంపీడీవో మధుసుధన్‌రావు, ఏపీఎం రమణరావు తదితరులు పాల్గొన్నారు.

రా.. కదలిరా సభను జయప్రదం చేయండి : బొల్లినేని



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు

దుత్తలూరు (ఉదయగిరి రూరల్), జనవరి 27: నెల్లూరులో ఆదివారం నిర్వహించే రా.. కదలిరా సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పిలుపనిచ్చారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాల యంలో మండల నాయకులతో సమీక్షించారు. అనంతరం ఆయన విలేఖరులలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పాల్గొనే ఈ సభకు మండలం నుంచి అత్యధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి పదివేల మంది సభకు తరలి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వికాస్‌హరికృష్ణ, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు శ్రీకుర్తి రవీంద్రబాబు, చీదర్ల మల్లికార్జున, నాయకులు కండ్లగుంట వెంటరెడ్డి, కాకర్ల మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఉదయగిరి రూరల్: ఉదయగిరి పట్టణానికి చెందిన కిశోర్ ట్రేడర్స్ అధినేత, టీడీపీ నాయకుడు వాయుగుండ్ల ఖాజారావు అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో నియోజకవర్గ పరిశీలకుడు వికాస్‌హరికృష్ణ, టీడీపీ మండల కన్వీనర్లు బయ్యన్న, మధు, నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఓబులరెడ్డి, గూడూరు వెంకటేశ్వరరావు, సయ్యద్ జాఫర్‌మొహిద్దీన్ తదితరులున్నారు.

చంద్రబాబు సభకు భారీగా తరలిరావాలి

సీతారామపురం : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదివారం నెల్లూరులో నిర్వహిస్తున్న రా...కదలిరా కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు ఆదేశాల మేరకు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలి రావాలని మండల టీడీపీ సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. నెల్లూరు వెళ్ళుటకు మండలంలోని బసినేనిపల్లి సెంటర్‌కు ఉదయం 7గంటల కల్లా రావాలని ఈ సందర్భంగా శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

ఆలయ అభివృద్ధే ధ్యేయం



ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న అర్చకుడు



స్వామివారి దర్శనానికి వెళ్తున్న ఇంటూరి నాగేశ్వరావు దంపతులు

వలేటివారిపాలెం, జనవరి 27: మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అబివృద్ధే తమ ప్రధాన ద్యేయమని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు. మాలకొండ స్వామిని శనివారం ఎమ్మెల్యే దర్శించుకుని, నారసింహ, సుదర్శనయాగం చేయించుకున్నారు. ఆలయ సిబ్బంది ఆయన్ను శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. కాగా లక్ష్మీనరసింహస్వామిని శనివారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరావు తన సతీమణి సౌజన్యతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ గర్భగుడిలో ప్రధాన ఉపఅర్చకులు గౌరీశంకర్ అష్టోత్తర ప్రత్యేక పూజలు చేశారు. శాలువా, పూలమాలతో సత్కరించారు. ఆయన వెంట టీడీపీ నాయకుడు కామినేని అశోక్ తదితరులు ఉన్నారు.

● మాలకొండ ఆదాయం రూ. 8,27,303

లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ. 8,27,303 ఆదాయం లభించినట్లు ఆలయ ఏసీ కే.బీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు.. అష్టోత్తరం టికెట్‌ల ద్వారా రూ. 6,400, కుంకుమార్చన ద్వారా రూ. 25,760, తలనీలాల ద్వారా రూ. 30,950, వాహనపూజల ద్వారా రూ. 3,360, ప్రత్యేకదర్శనం ద్వారా రూ. 2,10,300, స్థల పురాణం పుస్తకాల విక్రయం ద్వారా రూ. 1,400, రూముఅద్దెల ద్వారా రూ. 33,670, కవర్ల ద్వారా రూ. 5,400, లడ్డూప్రసాదం ద్వారా రూ. 1,97,185, అన్నదానం ద్వారా రూ. 2,52,646, విరాళాల ద్వారా రూ. 60,232 ఆదాయం లభించిందని ఆయన వివరించారు.

రేపటి నుంచి ప్రజాభిప్రాయ సేకరణ



మాట్లాడుతున్న బెనర్జీ

కావలి, జనవరి27: ఏపీ విద్యుత్ మండలి, రాష్ట్ర విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికపై సోమవారం నుంచి ఫిబ్రవరి 1 వరకు ప్రజాభిప్రాయసేకరణ చేపడుతున్నట్లు కావలి ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ కేఎస్ బెనర్జీ తెలిపారు. కావలి విద్యుత్ శాఖ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణకు స్థానిక డివిజనల్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆ నాలుగు రోజుల్లో ప్రతి రోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మళ్లీ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందన్నారు.

కందుకూరు : విద్యుత్ చార్జీలపై సోమవారం నుంచి ఫిబ్రవరి 1 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు కందుకూరు డివిజనల్ ఈఈ ఎ. వీరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం నుంచి ఈ ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. వినియోగదారులు పట్టణంలోని విప్పగుంట రోడ్డులో ఉన్న డివిజన్ కార్యాలయానికి వచ్చి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులకు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చునని ఆయన తెలిపారు.

చెరువుల పరిశీలన



రైతులతో మాట్లాడుతున్న ఇరిగేషన్, సోమశిల, వ్యవసాయశాఖ అధికారులు

కావలి రూరల్, జనవరి27: పంటలు చివరిదశలో ఎండిపోకుండా, నీటిఎద్దడి నివారణకు కావలి మండలం లోని చెరువులు పరిశీలించినట్లు నీటిపారుదల శాఖ ఎస్సీ కృష్ణమోహన్ పేర్కొన్నారు. మండలంలోని తుమ్మలపెంట, మునునూరు, మన్నంగిదిన్నె, కొత్తసత్రం చెరువులల్లోని నీటిని శనివారం నీటిపారుదలశాఖ, సోమశిల రిజర్వాయర్, వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. కొన్ని చెరువు ల్లో తూములకు నీరు అందని పరిస్థితి ఉన్నట్లు రైతులు తెలపటంతో వాటిని గుర్తించి వారితో మాట్లాడామన్నారు. చెరువులకు అవసరమైన నీటిని సోమశిల రిజర్వాయర్ నుంచి తీసుకునేలా రిపోర్టు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. కార్యక్రమంలో సోమశిల డీఈ పీ మహేష్, ఇరిగేషన్ డీఈ పీఎం. ఖాన్, ఏఈలు ఆర్. హరీష్‌కుమార్, జంపాని కిరణ్‌కుమార్, మండల వ్యవసాయశాఖ అధికారిణి లలిత తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న విక్రమ్ సిన్హా

కావలి, జనవరి27: మండల లోక్ అదాలత్ ఆధ్వర్యంలో శనివారం కావలి సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జీ. విక్రమసిన్హా పాల్గొని, ఖైదీలకు చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ సభ్యుడు ఐ.సాయి ప్రసాద్, లోక్ అదాలత్ సభ్యుడు ఎం. మాలకొండారెడ్డి, సబ్‌జైలు సూపరింటెండెంట్ చిన సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

కొండాపురం, జనవరి27: పొదుపు మహిళలకు రుణమాఫీలో భాగంగా వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ శనివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరయిన ఉదయగిరి వైసీపీ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం పొదుపు మహిళలకు రుణమాఫీ చేస్తున్నాడన్నారు. రానున్న ఎన్నికలలో తిరిగి వైసీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డు అనూరాధ, కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏపీఎమ్ మనోహర్, వైసీపీ నాయకులు చిమ్మిలి రాజేంద్రప్రసాద్, వీ మాల్యాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట : బోగోలు ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో పొదుకు మహిళలకు శనివారం ఆసరా చెక్కును కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అందచేశారు. ఆఫ్కాబ్ ఛైర్మన్ అనిల్‌బాబు, ఎంపీపీ సుజాత, సర్పంచు అనిత, జడ్పీటీసీ కీర్తన జ్యోతి తదితరులు ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దారు హేమంత్‌కుమార్, ఎంపీడీవో వెంకటసుబ్బారావు, ఏపీఎం నాగమణి, వైసీపీ మండల కన్వీనర్ వీరరఘు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలను నిషేధించాలని పోస్టర్ల ఆవిష్కరణ

లింగసముద్రం : ఈవీఎంలను నిషేధించాలని భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం వెంకట్రావు డిమాండ్ చేశారు.శనివారం సాయంత్రం లింగసముద్రంలోని తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్ద అయన గ్రామస్థులతో కలిసి ఈవీఎంలను నిషేధించాలని పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈవీఎంలను మేనేజ్ చేసుకొని అధికారం చేపడుతున్న పార్టీల కుట్రపూరిత మోసాలను వ్యతిరేకిస్తూ ఈనె 31న ఢిల్లీలోని ఎలక్షన్ కమిషన్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పి బాలకోటయ్య, మాజీ సర్పంచి యూ నాగేశ్వరరావు, కో-ఆప్షన్ షేక్ షఫీ పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా పోటీల విజేతలు వీరే..!

కందుకూరు : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన ఆడుదాం అంధ్రా పోటీల విజేతల వివరాలను అధికారులు శనివారం సాయంత్రం ప్రకటించారు. నియోజకవర్గ స్థాయిలో పురుషుల వాలీబాల్‌లో విజేతగా ఉలవపాడు జట్టు నిలవగా, ద్వితీయ బహుమతిని కందుకూరు, తృతీయ బహుమతిని గుడ్లూరు దక్కించుకున్నాయి. బ్యాడ్మింటన్‌లో కందుకూరు, లింగసముద్రం, ఉలవపాడు జట్లు, కబడ్డీలో గుడ్లూరు, ఉలవపాడు, కందుకూరు, జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. అలాగే మహిళల వాలీబాల్‌లో కందుకూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం, బ్యాడ్మింటన్‌లో లింగసముద్రం, కందుకూరు, వలేటివారిపాలెం, కబడ్డీలో ఉలవపాడు, కందుకూరు, లింగసముద్రం, క్రికెట్‌లో కందుకూరు (బృందావనం జట్టు), లింగసముద్రం, గుడ్లూరు మండలాల జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నాయని మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ తెలిపారు. మహిళల ఖోఖోలో గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించాయి.

తాగి వాహనాలు నడిపితే కేసులు

లింగసముద్రం : మద్యం తాగి వాహనాలను నడిపితే కేసులు నమోదు చేస్తామని గుడ్లూరు సీఐ బీవీవీ సుబ్బారావు చెప్పారు.శనివారం సాయంత్రం లింగసముద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆయన డ్రంకెన్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు. మద్యం తాగి వాహనాలను నడిపిన కొందరిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఎం బాజీబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వెంగళరావునగర్‌లో వికసిత్ భారత్



ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ తదితరులు

కావలిటౌన్, జనవరి27: స్థానిక వెంగళరావునగర్ సచివాలయ పరిధిలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో కేంద్ర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో బీజేపీ నాయకులు బ్రహ్మానందం, కందుకూరి సత్యనారాయణ, గుడ్లపల్లి భరత్‌కుమార్, సీసీసీ సత్యం, మందా కిరణ్‌కుమార్, సవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

తూమును పూడ్చేశారు.. మురుగు నీరు నిలిచింది !



తూమును పూడ్చడంతో నిలిచిన మురుగు

కందుకూరు, జనవరి 27: పట్టణంలోని చుట్టుగుంట రోడ్డులో మురుగునీరు వెళ్లే తూమును పూడ్చివేశారు. దీంతో మురుగంతా కాలనీలో నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. హైవే నిర్మాణ పనుల కోసం ఈ రహదారిలో భారీ టిప్పర్లు తిరగటంతో కల్వర్టు పగిలిపోయింది. ఇంకా కొత్తది ఏర్పాటు చేయలేదు. దీంతో మురుగునీరు నాలుగు అడుగుల లోతున నిలిచిపోవడంతో శ్రీనగర్‌కాలనీ, బండపాలెంలోని అంతర్గత కాలువల్లోనూ దుర్గంధం వెదజల్లుతోంది. మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఈ సమస్యపై ఫిర్యాదు చేసినా స్పందన లేదని స్థానికులు వాపోయారు. ఇప్పటికైనా కల్వర్టు నిర్మించాలని వారు కోరుతున్నారు.

బహుజనుల రాజ్య సాధన లక్ష్యం

● బీసీవై పార్టీ అధ్యక్షుడు



కార్యకర్తలతో ముచ్చటిస్తున్న రామచంద్ర యాదవ్

ఉలవపాడు, జనవరి 27 : బహుజనుల రాజ్యం సాధన కోసమే పుట్టిందే భారత చైతన్య యువజన(బీసీవై) పార్టీ అని ఆ పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. రాజమండ్రి వెళుతూ శనివారం సాయంత్రం ఆయన మన్నేటికోట అడ్డరోడ్డు ఆగి, అభిమానులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించడం అసాధ్యమని, ఆపై వచ్చే ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుత ఎన్నికలపై నాలుగు,ఐదు రోజుల్లో స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. స్థానిక పరిస్థితులపై కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.

వీణాధరికి ప్రథమ బహుమతి

కలిగిరి : జన భాగీదారి పోటీల్లో తమ పాఠశాలకు చెందిన పేరాబత్తిన వీణాదరి ప్రతిభ చూపి ప్రథమ బహుమతి సాధించనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 11న అంబేద్కర్ సామాజికన్యాయం అనే అంశంపై జిల్లాస్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలో ప్రతిభ చాటి రూ.50 వేల నగదు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థినికి తర్ఫీదునిచ్చిన తెలుగు ఉపాధ్యాయుడు కే.వెంకటేశ్వర్లు, విద్యార్థినిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

షర్మిల రాకతో కొత్త ఉత్సాహం

బిట్రగుంట : పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల రాకతో కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం వచ్చిందని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్.సురేష్‌బాబు అన్నారు. బోగో లు మండలం కప్పరాళ్లతిప్ప హైవేపై శనివారం రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ఎస్‌కే.జహీర్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆమెను కలుసుకున్నారు. రెండు నిమిషాలు మాట్లాడారు.

ముగిసిన ఆటల పోటీలు

బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట రామస్వామి క్రీడామైదానంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఆటల పోటీలు శనివారం ముగిశాయి. క్రికెట్‌లో ఉమామహేశ్వరపురం జట్టు విజేతగా నిలిచి రూ. 20 వేలు సొంతం చేసుకుంది. చెడుగుడు పోటీల్లో ఫ్రెండ్స్ క్లబ్ మొదటి నగదు బహుమతి రూ.10,116ని పొందింది. విజేతలకు త్రిపుర కన్‌స్ట్రక్షన్ అధినేత పసుపులేటి సుధాకర్ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ క్లబ్ కమిటీ సభ్యులు పాయసం సాయిమనోజ్, సాతుపాటి రాహుల్, చిన్నరమేష్, రాజశేఖర్ ఆయన అభినందించారు.

మౌలిక వసతులు కల్పించండి

లింగసముద్రం : గిరిజన కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యుడు ఎం మాలకొండారెడ్డి శనివారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.